REGISTERED No. 1118

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA

Founder K. NAGESWARA RAO

Editor S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 8-7-40 సోమవారము MADRAS, MONDAY JULY 8, 1940 { No. 93

ఆఖరు ఆరవ వారము

శ్రీ దుర్గా కళామందిరము,

బెజవాడ.

5-7-40 శుక్రవారం మొ॥

వాహినీ వారి

బ్రహ్మాండమైన తెలుగు టాకీ

సుమంగళి

ఇందు తో నిటీవ మూవిటోన్ వారి న్యూసురీలుకూడా చూపబడును.

ముఖ్యపాత్రధారులు:

మిస్ కుమారి, మాలతి, గిరి, మిస్టర్ నాగయ్య, దొరసామి, లింగమూర్తి, గౌరీపతిశాస్త్రి, పార్వతీబాయి వగైరా.

కుష్టు, బొల్లి వగైరా

మేహమొచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స గ్యారంటీలాగు ఉచితము.

డి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

—:జాతక ఫలములు:—

జనన లేది జననకాల ఘడియలు గాని 2 అర వేళలయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-8-0 లకు వి. పి. గా పంపెదను. 5 ప్రశ్నలకుగాని 1 సంవత్సరంవరకు మాసవారీ ఫలములకు గాని రు 5-8-0 లు అగును.

ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరి జిల్లా

ఆర్షరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములను ఒకసారి వాడిచూడుడు:

1. ఆభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి
3. మహాసుదర్శనాభరణము (బాలింతలకు పరమౌషధము
4. సువర్ణ సుందరవసము (సవామేహములకు సంతీ
5. క్షీరబలాతైలము (బాలికోగములకు వజ్రాయుధము
6. మహా సూర్యావర్తి (వైద్యరోగాలను పారదోలును)

ఇంకా సకలస్వదేశీయౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—

ఆయుర్వేదభూషణ సం. 6

వేటూరి శంకరశాస్త్రి ఎ.ఎం.ఎ.సి.

చెవుడు



అద్భుతమైన క్రొత్త శాస్త్రపరిశోధన చెవులో చీముకారుట, బాటు, మంట, గ్వని, దురద, పురుపిటికాయలు, చెవులో సంయిమను ధ్వనివినబడుట, చెవిలోనిధ్వనిపారలు సక్రమముగా లేక మాట సరిగావినబడకుండుట జ్వరములవలనగాని, క్వినైను సరిగా వాడకపోవుటచేత గాని, కలిగిన కొంచెముగాని లేనిపూర్తిగాని చెవుడు మున్నగునవి మా బధిర్తహరక్ నూనెవలన పూర్తిగ నివారణ కాగలవు. ఈ అమోఘమైన చికిత్సవలన వందలకొలది ప్రజలకు చెవుడు పూర్తిగ నెమ్మళించి, శబ్దము బాగుగ విన వచ్చుచున్నది. గుణము కన్పించనిచో, డబ్బు వాపసు చేయబడును. ఖరీదు రు 2.

AROGYA SADAN, Durgadevi St., BOMBAY 4

హార్లిక్స్‌కు పూర్వము ఏ ఆహారము పుచ్చుకొను చుండలేదు

104 డిగ్రీల జ్వరమున్న ప్రమాదము. పక్షవాతచేత దేహము మంచాన్నున్నప్పుడు ఏ ఆహారము తీసుకొనక పోవుటచే అలసిన స్నాయువులకు తనశక్తి నివ్వకపోవడము మరింత ప్రమాదకరము.

డాక్టర్లు ఆహారపు సంశయమును తీర్చినారు. హార్లిక్స్ తగుమైన ఆహారమని రుజువు చేయబడినది. ఇతరాహారములన్న అవహ్యము. హార్లిక్స్ పాలమైన కడుపు ఏలాటి పాని కలుగజేయక సులభముగా జీర్ణమై, శరీరావయవములకు తనశక్తి ఇచ్చును. స్నాయువును వృద్ధిపరచి వెర వులకు పటుత్వము కలుగజేయును. శీర్ణ కాలమందు ఇది రోగములు రాకుండ రక్షించును. పెద్ద ఆస్పత్రులలో జ్వర పీడితులకు హార్లిక్స్ ఇచ్చు ఏర్పాటుచేసినారు

475 C

పవిత్రమైన శాస్త్రములలోని రోగుల పాలిటి వరప్రసాదము

సర్వోత్కృష్టమైన — లాభము

చమత్కారి నవగ్రహ యంత్రము

దేవతల ఆశీర్వాదము

గొప్ప జ్యోతిష్కులు, సుప్రసిద్ధ పండితులు, పూర్వకాలపు ఋషులు 88,000 మందికి పైగా నవగ్రహ యంత్రమును కొనియాడియుండిరి. వివిధ కార్యములు సఫలమగుటకు ఇది ఉపయోగపడినటులు పురాణములు, శాస్త్రములందు నివర్ణనములు గలవు. వెంటనే అద్భుతమైన ఫలితము కలుగుటకు చేలకొలది యోగ్యతాపత్రములు గలవు. ఈ బహుమతి శాస్త్రములకు చెందినది. అందుచే నమ్మక పోవుటకు అవకాశములేదు. శాస్త్రములందు నమ్మకము లేనివారు జీవితమున సుఖపడజాలరని కృష్ణ భగవానుడు భగవద్గీతలో చెప్పియుండిరి (భగవద్గీతలో 16-23 చూడుడు) తపస్సు, ఆధ్యాత్మిక శక్తి, దివ్యదృష్టి సాధన, ఈశ్వరోపాసన మున్నగు వాటికి భారతదేశము ప్రఖ్యాతి వహించినది. నవగ్రహ యంత్రము వీటిలో కెల్ల సర్వోత్కృష్టమైనది.

నవగ్రహ యంత్రమును శాస్త్రోక్తముగా, మత నియమములననుసరించి తగినజపతపములచేసి తయారు చేయుదురు దీనికి దుర్గకను తొలగించు అద్భుత శక్తి ఉండును.

వ్యాపారమున లాటరీలో లాభము, దావాలో, పరీక్షలో జయము, ఆరోగ్యము, సౌభాగ్యము మున్నగునవి ఈ నవగ్రహ యంత్రము ద్వారా లభించును.

ప్రణయములందు వశీకరణము, దుష్టగ్రహములను, శత్రువులనురూపుమాపుట, గొప్ప ఇంటిగౌరవము, పేరుప్రతిష్ఠలు సంపాదించుట భార్య అనుకూలముగా నుండుట మొ॥ ఫలితములు కల్గును.

ఖరీదు: 1) స్త్రీలకు అనుకూలించు రెండు ఎర్ర పగడములు లేక (2) పురుషులకు అనుకూలించు నీలమణులతో సహా నవగ్రహ యంత్రము ఒక్కొక్కటి రు 2/-లు 3 నవగ్రహ యంత్రములు రూ 5-8-0 వెండి నవగ్రహ యంత్రము రూ 3/- బంగారు నవగ్రహ యంత్రము రూ 9-9-3 లు. 4 కోర్కెలు సఫలమగుటకు స్పెషల్ యంత్రము నెం॥ 2 కోరుదు. దీని ఖరీదు రూ 5-11-3 లు 5 కోర్కెలకు పైగా సఫలమగుటకు స్పెషల్ యంత్రము నెం. 1 కోరుడు దీని ఖరీదు రూ 9-11-3 పోస్టేజి 3 అణాలు అదనము.

రిధిసిద్ధికవచ

ధనాపేక్ష గలవారు "రిధి సిద్ధి కవచము" తెప్పించుకొనవలెను. ఇంటిలోను, కొట్టులోను పెట్టెలోను లేక ఆఫీసులోను దీని నుంచుకొనిన కావలసినంత ధనము లభించును. దీని ద్వారా ఆర్థిక స్థితి రెట్లు అధికమగును. ఫలితము లేదని బుజువుచేసిన డబ్బు వాపసు చేయబడును. వ్రాతమూలమున గ్యారంటీ కోరువారు అడ్డరుతో పాటు అణా స్టాంపు పంపవలెను. ఖరీదు రూ 2/-, వెండిది రూ 3/-, బంగారపుది రూ 9-9-3 పోస్టేజి 3 అణాలు

రూ. 500 రొక్కము బహుమతి.

శాస్త్రములను అధారము చేసుకొని ఈ యంత్రము నిర్మింపబడినది. నిష్ఠతోడిన మనియు బుజువుచేసిన ఖరీదు వాపసు చేయబడును. అదనపై పంచిన యంత్రములతో పాటు ప్రాణ మూలమున గ్యారంటీ గూడ పంపబడును.

PT. B.R. BHAVISHAVAKTA, (A. P.) BOMBAY 4

ది మైసూరు పేపర్ మిల్సు లిమిటెడ్, బెంగుళూరు

బిసక్ బ్రాండు పేపర్సు

మైసూరు పేపర్సు



రకములు

అజూర్ లైడ్సు

క్రీం లైడ్సు

ప్రింటింగ్సు వగైరా

ప్రత్యేకరకములు:—

ఆంటీక్సు

వోవ్ అండ్ లైడ్

పైన ఉదహరించిన బ్రాండు భారత మూలధనము, కార్మికులు, మేనేజమెంటువల్ల మైసూరు పేపరు తో మైసూరులో తయారగుచున్న భారత దేశ కాగితమును సూచించుచున్నది.

దక్షిణ ఇండియాలోని ముఖ్యపట్టణము లన్నిటిలోను మా కాగితములు దొరుకును.

హోల్ డిస్ట్రిబ్యూటర్లు:—

జార్జ్ డికిన్‌సన్ అండ్ కంపెనీ, లిమిటెడ్.,

మదరాసు, బొంబాయి, కలకత్తా, మరియు రంగూన్.

ఇండియా గవర్నమెంటు

డిఫెన్స్ లోన్సు కొనండి

కొద్దిపాటి లేక సాధారణ ఆదాయములు కలవారికి ఉత్తమమైన పెట్టుబడి

10 సం॥ సేవింగ్సు సర్టిఫికేట్లు

6 సం॥ 3% డిఫెన్సు బాండ్లు

ప్రభుత్వమునకు వడ్డీ అపేక్ష లేకుండా అప్పు నివ్వదలచువారికి

3 సం॥ వడ్డీలేని బాండ్లు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఏ ఆఫీసునందైనను, ప్రభుత్వ ట్రెజరీ లేక పోస్టాఫీసునందైనను వివరములు తెలుపబడును.

సర్వరోగములకు మా 250 రకముల సర్వౌషధములను, మా సెలెంటు ఔషధములను, మా గ్రంథములను, "సర్వ" యనెడి మా సర్వరోగ త్రిఫలగ్రామములందరి, మా సర్వరోగ త్రిఫలములను, ప్రతిగ్రామమునందరి, మా కిరాణాషాపులందు దొరకును.

శ్రీ కృష్ణదేవ కృష్ణమూర్తి శాస్త్రి, ఔషధాలయం, రాజమండ్రి.

కాంగ్రెసు చరిత్ర

పట్టాభి సీతారామయ్యగారి యింగ్లీషు గ్రంథమునకు తెలుగు అనువాదము

ప్రతి 1 కి ధర రు. 2-8-0.

ఈ ప్రతులు ఆంధ్రపత్రిక ఏజెంట్లు అందరిదగ్గర దొరకును.

మేనేజరు:—ఆంధ్ర గ్రంథమాల, 7, తంబుచెట్టివీధి, మద్రాసు.

చెలియలికట్ట

గ్రంథకర్త: విశ్వనాథ సత్యనారాయణ

ఇది యొక సాంఘిక నవల. స్త్రీవిద్య, స్త్రీ స్వాతంత్ర్యము మొదలైన మహిళా సమస్యలు దీనిలో చర్చింపబడి యున్నవి. మనోహరమైన కథ రచనకుపయోగించును, పాత్ర పోషణయందు కొత్త పోకడలు గలిగి ఈ నవల చదువుటకు చాలా ఇంపుగా నుండును. వెల 0-8-0

ఆంధ్రగ్రంథమాల : : తపాలాపెట్టె 212 : : మద్రాసు.

టెండరులు

ఆంధ్ర యూనివర్సిటీ వాల్తేరు

ఫాకల్టీ క్లబ్ (Faculty Club) ను నిర్మించేందుకు గాను సేలుచేసిన టెండరు వాల్తేరు, ఆంధ్రా యూనివర్సిటీ, రెజిస్ట్రారుగారివద్ద 1940 సం॥ జూలై 28 వ తేది శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలవరకు అందు కొనబడును. రూ 2/- రెజిస్ట్రారుగారికి పంపినచో ప్లానులు, స్పెసిఫికేషను పొందవచ్చును.

1940-వ సంవత్సరము ట్రేడ్ మార్కుల ఆక్టు

1940 సం॥ ట్రేడ్ మార్కుల ఆక్టు అమలులోనికి వచ్చుటవల్ల ట్రేడ్ మార్కులు గల వారందరును తమ ట్రేడ్ మార్కులు డిపాజిట్టు చేయవలసి యున్నది. ఇదివరలో ఏ చట్టము క్రింద రిజిస్టరు చేయించినప్పటికి అన్నియూ రద్దయిపోవును. త్వరగా రిజిస్టరు చేయించుకొనుటవల్ల ముందుగా పొందు (Priority) హక్కు మీకు లభించును. పూర్తి వివరములకు: ది గ్లోబ్ ట్రేడింగ్ కంపెనీ, పేటెంటు, ట్రేడ్ మార్కుల ఏజంట్లు, బెజవాడ, వారికి వ్రాయవచ్చును, లేదా స్వయంగా కలిసి మాట్లాడవచ్చును.

కాసాబ్లిన్

అన్ని వయసులలో వచ్చు దగ్గులకు గొప్ప ఔషధము

బ్రాంకైటిస్, ఉబ్బసము, కోరింత, రొమ్ము పడిసెము, గొంతు రాసికొనుట మున్నగువానికి శీఘ్రమైన ఫలితమిచ్చును.

Bengal Chemical

CALCUTTA :: BOMBAY

మదరాసు ఏజెంట్లు:

యన్. దేశాయి గౌండర్, & కో.

41, బందర్ వీధి, మదరాసు.

ముద్దువచ్చు క్షౌరములకు కేరళ షేవింగ్ స్టిక్

మనసారదందిని

ఇది అరోగ్యమును వృద్ధి యగుధరము. ఎముక, తెలుపు, పసిమి, మెదడు అంటు పుంజంధమును జ్ఞాధారణ, మూత్రము తిరిగి ఉంట, స్త్రీల పసుపుస్రావము మొదలగు వాటికి ఇదివరకటి వాటిలో నిర్వహించబడినది. కీ॥ 1.8 కు 1.4.0

అనుపానమువకు చందిని అత్తరు కీ॥ కు 0.8.0 పోస్టేజి ప్రత్యేకము.

(శ్రీ) పి. సి. సి. అండ్ కంపెనీ,

ఆయుర్వేదమూలం - పెరిదేపి - నెల్లూరుజిల్లా

ప్రమేహహారి

జరిమిసనెగసనామిష్టాధులను మధులను అతిమూత్రము మధుమేహ ఎంతరల వ్యాధిగాట్టును శ్రీకృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు

ఆంధ్ర దేశ వార్తలు

కాకినాడ

జూలై 3:—మద్రాసు అసెంబ్లీ స్పీకరు శ్రీ బులుసు సాంబమూర్తిగారు విద్యార్థినీ సమాజమున చరఖా పాఠాల తెలిపిరి. సమాజముకు కార్యదర్శినియైన శ్రీమతి వేమగంటి పాపాయమ్మగారీ పాఠాలు నడుపుచున్నారు.

రామారావు పేట ఈశ్వర పుష్పవిలాస్ భాండాగారమునందు శ్రీ సాంబమూర్తిగారు హిందీపాఠశాల ప్రారంభోత్సవము జరిపిరి. హిందీభాషయొక్క ప్రాముఖ్యము వివరించుచు ఉపన్యసించిరి.

(స్వ. వి.)

వినుకొండ

శ్రీయుత దేవకీ సత్యనారాయణ శ్రేష్ఠిగారి ఆధిపత్యము క్రింద ది 1-7-40 తేదిన సాయంకాలము 6 గంటలకు శ్రీ కన్యకా పరమేశ్వరి గ్రంథాలయమున మహాసభ జరుపబడినది. సభకు పెక్కుమంది వైశ్య ప్రముఖులు, యితరులు విచ్చేసిరి. శ్రీయుత తుంపూడి భగవంతం సుప్తగారి సతీమణి శ్రీమతి సత్యవతి భగవతమ్మగారి అకాల మరణము వైశ్యసమాజమునకు తీరని లోటు కలిగించినదని సభవారు విచారమును వెలిబుచ్చిరి. శ్రీ తుంపూడి భగవంతం సుప్తగారికి యీ ఆపత్సమయమందు యీ సభవారు మిక్కిలి సానుభూతిని తెలుపుచూ యేకగ్రీవముగా తీర్మానము చేసిరి. (ఒ. వి.)

బరంపురం

జూలై 4:—ఇక్కడి రైల్వేస్టేషను యికిను ఆఫీసులో సుమారు 500 రూ.లు అపహరింపబడెను దర్యాప్తు చేయుచున్నారు. కాని యింతవరకును ఆదొంగ పట్టబడలేదు. ఆనాడు ఆస్టేషుకు యికిను ఆఫీసరు గాయపడ్డవారు పాపము ఆడబిడ్డ చెల్లించవలసి వచ్చినది. ఆరోజునే స్టేషను మాష్టరుగారుకూడా తాము రిటైర్ అయిపోయి చార్జీవప్పగించిరి.

గత 22-6-40 వారాంతమునకు బరంపురం, సురడా తాలూకాలలో 18స్థానికి మనూచికములు తగిలి ఒకరు చనిపోయి 8, కలరా నామ మాత్రానికి కూడా లేనట్లు తెలియుచున్నది. మరుబుడి, పనోకస్తోళ్ళి, జొంటియాపల్లి యీగ్రామాలు మాత్రమే మనూచికములతో నిండియున్నవి. (స్వ. వి.)

బెజవాడ

జూలై 4:—నిన్నసాయంత్రం 6 గంటలకు గాంధీపార్కునందు కొప్పరపు కవుల సత్యనారాయణగారి అధ్యక్షతను బహిరంగసభజరిగెను. అందు పేట బాపయ్యగారు ములుకుట్ల వెంకటప్పయ్యగారు సుభాషుబోసుగారిని అరెస్టు చేయుటనుగురించి నిరసింయచూ వుపన్యసించిరి. ఆఖరున సుభాషుచంద్రబోసుగారిని అరెస్టుచేసినందులకు గవర్నమెంటు చర్యను నిరసించుచూ తీర్మానించిరి.

బెజవాడలోని వీధులకు పేర్లు పెట్టుటలో పూర్వదినంనుంచి వాడుకలోవున్నటువంటివన్నిటిని మునిసిపల్ లెక్కలలో వున్నటువంటివన్నిటి పేర్లుఅన్నీ తీసివేయుచూ ఎక్కడా సంబంధంలేనివి ఎవరికి తెలియనివి ఎవరో కొందరు వ్యక్తులపేర్లు పెట్టినందులకుగాను ప్రజలలో ఆలజడిబయలుదేరినానిమీద మహజర్లు తయారుచేసి పదరుపేర్లు మార్చవలసినదిగా పంపుచున్నారు. దానిమీద మునిసిపాల్టీవారికి రాయబారములుకూడా పంపిరని తెలియుచున్నది. (స్వ. వి.)

మదనపల్లి

జూలై 4:—మదనపల్లి తాలూకాకాంగ్రెసు కమిటీ ఎలెక్షన్లు జరిగి యీ క్రిందివారిని కార్యనిర్వాహకవర్గము తరపున యెన్నుకొనిరి.

అధ్యక్షుడు:—ఒ. శేషగిరి వెంకటకృష్ణయ్య పెట్టిగారు.

కార్యదర్శి:—యస్. ముహమ్మద్ షాగారు.

సహాయ కార్యదర్శి:- బొమ్మనగుమంతుగారు (టి. చదువు)

కార్యవర్గసభ్యులు:—టి. (చదువువారు2.) సుబ్రహ్మణ్యాచార్యులు, వెంకట నరసు, ఇరిజేటి. సీతారామరావు, యం. వి. పాపన్న గుప్త, యస్. రాధాకృష్ణ, అకుల. అప్పల, రేనాటి వెంకటనారాయణ, ఆర్. నరసింహారెడ్డిగార్లు.

పైసంఘము సత్యాగ్రహ కమిటీగ మార్చబడెను. (స్వ. వి.)

పెనుకొండ

జూలై 4:—ఈ తాలూకాకు చేరిన కొత్తకోట గ్రామమున 8-6-40 తేదీన హుచు వెంకటరామన్న, వెంకటశెట్టి, శివయ్యశెట్టిలాలు భూ ఆస్తిని సంబంధించిన యోగక్షేమ అడ్డుగారాగా ఆమెను వెంకటరామన్న వెంకటశెట్టి కత్తిలాలు బాకుతో పొడిచి చంపిరను నేరముపై పామురుర్తి పోలీసువారు వారిపై సెక్షను 149, 302 ఐ. పి. సి. క్రింద మొన్నటివరం ఛార్జి షీటు సబ్ జైలు నందుంచిరి.

పై కేసులో మద్దయిల పక్షమున స్థానిక న్యాయవాదులకు శ్రీ బి. జానకీరామశర్మగారు, మదనపల్లి బార్ కు చెరి శ్రీ ఆర్ కృష్ణశాస్త్రిగారును వాదించెదరని తెలియుచున్నది.

ఈ సర్కిలు ఎస్సైజు యిన్స్పెక్టరుగా నైన శ్రీ పి కృష్ణమూర్తిగారిని పొల్లాచీ సర్కిలుకు మార్చివందున వారి స్థానమున శ్రీ కె. వీ. రాఘవరావునాయుడుగారు తమ సెలవు కాగానే వచ్చెదరని తెలియుచున్నది. (స్వ. వి.)

చోడవరం

జూలై 4:—నీరవల్లి తాలూకా కాంగ్రెసు సంఘ ఎన్నికలు తాలూకాకాంగ్రెసు కార్యాలయములో 30-6-40 తేదిని సాయంకాలము 3 గంటలకు యిలపకుర్తి సత్యనారాయణపంతులుగారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీ మంచిపోట నరసింహమూర్తిగారు (వడ్డాది) అధ్యక్షులుగ ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి. తరువాత శ్రీభూపతిరాజు సర్వనారాయణరాజుగారు (లకవరం) ప్రధానకార్యదర్శిగను శ్రీ ఆడారి అప్పలనాయుడు సహాయకార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. పిదప ఈక్రింది కార్యవర్గసభ్యులు ఎన్నుకొనబడిరి. శ్రీ యుతులు ధన్యరాజు సత్యనారాయణమూర్తి, యిలపకుర్తి సత్యనారాయణపంతులు, కోన సత్యంపాత్రుడు, దొండా త్రిరంగదొర, నడుపూరి సింహాచలం, పుత్రేవు సర్వారావు, సయ్యపురెడ్డి వెంకన్నదొరగారు తరువాత తాలూకా కాంగ్రెసుసంఘసభ సత్యాగ్రహసంఘముగా మార్చివేయబడెను. అని పైసంఘపు కార్యదర్శి వ్రాయుచున్నారు.

హుకుంపేట

జూలై 3:—మొన్నటి ఉదయమున ఇచ్చటి పోలీసు ఇన్స్పెక్టరుగారు పురప్రముఖుల సమావేశమొకటిగావించి నగర రక్షణకుగాను వీధికి పదిమంది యువకులవంతున చేరవలసిన ఆవశ్యకతనుగురించి తెలిపిరి. ఇటు చేరినవారికి వారమునకు ఒకతూరి డ్రిల్లు మొదలగు ట్రైనింగు యివ్వబడుననియును, వీరికి ప్రత్యేకమైన దుస్తులేవియును వుండవనియును ఒక చిహ్నమువుమాత్రముండునని యును వీరు పోలీసువారి ధర్మములను జీవితత్తెములు లేక నిర్వర్తించుచూ దేశసేవను మీరు మిక్కిలి నగర రక్షణను గావించుచుండవలయుననియును తెలిపిరి.

* * *

ఇచ్చటి చక్కెర ఫ్యాక్టరీకి బహుకాలముగా జనరల్ మ్యానేజరుగా వుండిన శ్రీ ఏ. ఆర్. ఎతిరాజులు మొదలియారుగారు తమ మ్యానేజరు పదవికి రాజీనామాను యొసగినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

భట్టిప్రోలు

జూలై 4:—పలవరం గ్రీవిశేకవర్ధనీ గ్రంథాలయ బోర్డు ఎన్నికలు జరిగినవి. శ్రీ పడవల కోదండరామయ్యగారు ప్రెసిడెంటుగాను, ఆకురాతి వెంకటరత్నంగారు, కార్యదర్శిగాను, చందలూరి వెంకటసుబ్బారావుగారు, ఉపాధ్యక్షులుగాను, ఎన్నుకొనబడిరి.

పలవరంలో షుమారు 20 పూరియిండ్లు తగులబడెను. నడింపల్లి గ్రామములో 5 గడ్డివాములు తగులబెట్టిరి. తాలూకాలో అచ్చటచ్చట అగ్నిప్రమాదములు గలుగుచున్నట్లు వార్తలు వచ్చుచున్నవి.

కనగాలలో రెండెద్దులబండిక్రింద షుమారు 3 సంవత్సరముల వయసుగల పిల్లపడి చాలా ప్రమాదస్థితిలో నున్నది.

భట్టిప్రోలు స్టేషనుమాస్టరు శ్రీ కె. నాగభూషణంగారు, రిటైర్డు అయి నిన్న యిచ్చటనుంచి వెళ్లువప్పుడు గ్రామస్థులు రయిల్వేఉద్యోగస్థులు వారికి గౌరవార్థం అల్పాహార విందు చేసిరి. (స్వ. వి.)

తెనాలి

జూలై 2:—తెనాలి తిలక్ జాతీయపాఠశాల (గాంధీశిబిరం) నాజరుపేటలో శ్రీ అడ్డాకోట యజ్ఞనారాయణగారి అధ్యక్షతను తెలగసంఘ సాధారణ సమావేశము జరిగినది. సమావేశమునకు అన్నివార్డులలోని తెలగసంఘీయులు విచ్చేసిరి. సంఘాభివృద్ధి గురించి పి. రామమూర్తి నాయకుడు బి. ఎ. చదువుసుబ్బారావునాయుడు, నీలం రాఘవయ్యనాయుడుగార్లు మాట్లాడిరి. 10 మందిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొనిరి.

పల్నాటి సోదరకవులు, కవిభూషణ, కన్నెగంటి వీరభద్రాచార్యులుగారు లోగడ తెనాలిలో జరిపిన అష్టావధాన సందర్భములో వారిని సన్మానించుటకై తెనాలి విశ్వబ్రాహ్మణ సంఘంవారు నూతనాశ్రమంలో కవిరాజు త్రిపురనేని రామస్వామిచౌదరిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిపిరి. కవిగారినిగురించి సుడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రి, కవిరత్న అష్టావధాని వంగవోలు ఆదిశేషయ్యగార్లు ప్రశంసించుచు మాట్లాడిరి. కవిగారికి బంగారు పతకమును పండితశాల్వయును యిచ్చి సన్మానించిరి. కవిగారు ఆశువుగా కొన్ని పద్యములు జదివిరి.

ఆంధ్రరాష్ట్ర దేశీయ విశ్వబ్రాహ్మణ సమాఖ్య సంఘ సబ్ కమిటి సమావేశము శ్రీ పెండోలు వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగి కళాజ్యోతి యను తెలుగు మాసపత్రికను శ్రీ కవిరత్న అష్టావధాని వంగవోలు ఆదిశేషయ్య, కోనపత్తి లక్ష్మీకాంత శర్మగార్లు సంపాదకత్వమున త్రావణ మాసమునుండి ప్రారంభించుటకు తీర్మానించిరి.

తెనాలి తాలూకా పెదపూడి గ్రామ కాంగ్రెసు సంఘ నూతన ఎన్నికలు జరిగినవి. అధ్యక్షులు జాష్టి చెల్లయ్య కార్యదర్శి దీవి రాధాకృష్ణమూర్తి, పర్యటన. శరణు రామకోటయ్య, జాష్టి సూర్యనారాయణ, జాష్టి రాఘవయ్యగార్లు. పైసంఘము సత్యాగ్రహ సంఘముగా మార్చుచు తీర్మానించిరి (స్వ. వి.)

విశాఖపట్టణం

జూలై 3:—విశాఖపట్నంజిల్లా వార్కమిటీ సమావేశం మొన్నటిదినం సాయంకాలం, జిల్లా కలెక్టరు సి. హెచ్. మాస్టరుమన్ ఐ. సి. యస్. సి. ఐ. ఇ. గారి అధ్యక్షతను సమావేశమయి యీ క్రింది ముఖ్యతీర్మానములు గావించెను.

ఈ క్రిందివారిని సంఘసభ్యులుగ నియమించిన అధ్యక్షుని చర్యను ఆమోదించడమైనది.

ట్రెజరీ డెప్యూటీకలక్టరు, మేజరు డబ్ల్యు. బి. స్మిత్తు, సబ్ దారు మేజరు హానరరీ లెఫ్టినెంటు జి. మునిస్వామిరెడ్డి బి. జి. ఐ. గార్లు.

జిల్లాయందలి అందరు ఆర్. డి. అలను సంఘ సభ్యులుగ కోఆప్టు చేయబడిరి.

శ్రీ. విశాఖపట్నం ఆర్. డి. ఓ. గారిదివరకే సభ్యులుగ చేర్చుకోబడిరి మరియు, శ్రీ ఏ. కే. భాస్కరరావుగారు, రసూల్ ఖాన్ గజ్నవీ సాహేబ్ బహదూర్, మేజర్ డబ్ల్యు. జి. స్మిత్తు, రావుసాహెబ్ ఎం. నాగభూషణరావు గార్లను సభ్యులుగను, కడపటి యిరువురిని లెక్రూటింగు సబ్ కమిటీ సభ్యులుగనుకూడ ఆమోదించడమైనది

ట్రెజరీ డెప్యూటీకలెక్టరును, కోశాధికారిగను, కలక్టరు పెర్సనలు అసిస్టెంటును సంఘ కార్యదర్శిగను నియమించడమైనది.

కార్యనిర్వాహకవర్గము యీతీసవారిని నియమించడమైనది.

(1) అధ్యక్షుడు, (2) కార్యదర్శి, (3) మూడు ఉపసంఘముల అధ్యక్షులు, జిల్లాజడ్జి, జిల్లా పోలీసు సూపరింటెండెంటుగార్లు.

జిల్లాలో ప్రోగుచేయబడిన విరాళములు ప్రత్యేకముగ ఒకే లక్ష్యమునకు వినియోగింపబడవలెను. అనగా ఒక బాంబరు విమానము సుమారు 2, లక్షల రూపాయల మూల్యముగలదని కొనబడి, విశాఖపట్టణం జిల్లా అను పేరుతోనుండును.

క్రింద కనుపరచిన విధముగ గవర్నరు యుద్ధనిధికి, జిల్లాలోని ఆయాశాఖల అధికారులు, తమ ఆధీనములో పనిచేయుచు 50/-రూ. ల వేతనము పైబడినవారిని, విరాళములకోర కమిటీవారు కలెక్టరుకు సిఫార్సుచేసిరి.

50 రూ. మొదలు 100/ రూ. లు వేతనము పొందుచున్నవారు అనుపక్షము ఒక నెలజీతములో 5%

101 రూ. మొదలు 500/-లు జీతముగలవారు కనీసము ఒక మాసము వేతనములో 10%.

501 నుంచి పైబడిన వేతనము గలవారు ,, ,, 15%.

సరాసరి నెల రాబడిమీద ఇతర నాన్-ఆఫీసియల్సును కూడ పై విధముగనే విరాళముల చయ చేయవలసినదిగ కోర నిశ్చయింపబడెను.

(స్వ. వి.)

అగ్నిప్రమాదము

జూలై 4:—"బాపట్లతాలూకా చింతలపూడి, గ్రామములోని హరిజన వాడయందు నేటి ఉదయము 11 గంటల ప్రాంతములో అగ్నిప్రమాదము జరిగి విపరీతనష్టము కలిగెనని సుమారు రూపాయల నష్టమని అంచనావేయబడినది. సుమారు 10 నిమిషములలో ఎనుబదియిండ్లు, పశువులు కోళ్లు, పైగుడ్డలతో సహా భస్మీపటలము అయినవి. ఉదాసీనత ఈ హరిజనవాడకు చేయూతనొసంగ ప్రార్థిస్తులు" అని శ్రీ కోగంటి వెంకటకృష్ణయ్య చౌదరిగారు వ్రాస్తున్నారు.

ఆంధ్రులకు రాష్ట్రావశ్యకత

మదనపల్లి, జూలై 4:—"35 లక్షల జనాభాగల సింధుదేశానికి ప్రత్యేకరాష్ట్రము లభించి యుండగ రెండుకోట్లకుపైగా గలిగిన ఆంధ్రదేశానికి యింకను రాష్ట్రము సిద్ధించకుండుట చాల శోచనీయమైన సమయము సింధు రాష్ట్రము కూడా భాషాప్రయుక్త విభజన సూత్రముపైనే సిద్ధించినది ఆంధ్రులకు కూడా పైసూత్రము మీదనే వెంటనే రాష్ట్రము రావాలి ఇదుకు ప్రతి ఆంధ్రుడును కంకణం కట్టవలెను" అని యీ వారి సాయింత్రము మదనపల్లి పత్రికా రచయితలూ, విశేఖర్లసంఘపు యాజమాన్యము యేర్పాటు చేయబడిన పౌరసభలో "సింధు అబ్జర్వర్" పత్రికయొక్క చీఫ్ సబ్ ఎడిటర్ గారైన శ్రీ పి. యస్. వాసుదేవరావు ఎం. ఎ. గారు తమ ఉపన్యాసంలో నొక్కి చెప్పిరి. పైసంఘపు ప్రెసిడెంటుగారైన శ్రీ యం. వి. పాపన్నగుప్తగారధ్యక్షత వహించిరి.

పాపన్నగుప్తగారు వాసుదేవరావుగారిని సభ్యులకు ఎఱుకపరచుచూ, వాసుదేవరావుగారు మదనపల్లి కళాశాల పట్టభద్రుడనియు, ఒకప్పుడు ఆంధ్రపత్రికా విశేఖరిగా నుండెనియు, పిమ్మట "హైదరాబాద్ బులెటిన్" పత్రికలో పని చేసి, కరాచీలోని "సింధ్ అబ్జర్వర్" పత్రికా సంపాదకీయంలో చేరినవనియు చెప్పిరి.

శ్రీ వాసుదేవరావుగారు గుప్తగారించుచూ, సింధుదేశీయులకు రాష్ట్రమెట్లు వచ్చినదియు, అచ్చటి మంత్రివర్గము లెట్లు పనిచేయునదియు, ముస్లిమ్‌లీగు, అల్లాబక్సు మంత్రివర్గములకు గల సంబంధములగూర్చియు, ఇటీవల జరిగిన సుక్కూర్ హిందూ ముస్లిముల సంఘర్షణను గూర్చియు విపులముగ చెప్పిరి.

ఇప్పుడు సింధురాష్ట్రమువారు ప్రత్యేక విశ్వవిద్యాలయమును బెట్టగలచినారనియు, యోగాభ్యాసములను ప్రవేశపెట్టదలచినారనియు, ప్రత్యేక రేడియోస్టేషన్ నిర్మించదలచినారనియు కూడ చెప్పిరి ఇవన్నిటికి వారి ప్రత్యేక రాష్ట్రసిద్ధియే కారణమనిరి

శ్రీ కె. వీ పాలనూన్ (జిల్లాబోర్డు మెంబరు పత్రికా రచయిత) గారు అభినందనములను సమర్పించిరి. (స్వ. వి.)

ప॥ గో॥ జిల్లాబోర్డు

ఉపాధ్యాయుల యుపవాసదినము

నర్సాపురం, జూలై 4:—పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు వైసుప్రెసిడెంటుగారగు శ్రీ తేట పర్తి కృష్ణమూర్తిగారి ఆధిపత్యమున ది 5-40 తేదీని ఆచంటగ్రామములో సమావేశమైన నర్సాపురం తాలూకాబోర్డు ప్రాథమిక పాఠశాలోపాధ్యాయుల యూనియన్ మహాసభయందు ది 1-7 40 సోమవారంనాడంతయు స్కూలుపనికి ఆటంకము లేకుండ ఉపాధ్యాయులందరు ఉపవాసముండి జీతములందలికట్టును తొలగించవలసినదిగ ప్రార్థింపవలయునని తీర్మానింపబడినది ఆ తీర్మానము ప్రకారము బోర్డు ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులందరు రోజంతయు ఉపవాసవ్రత మాచరించి ఆయాగ్రామములయందు బడిపనిని నిర్వర్తించి తీర్మానము లూరార్చిరి.

ఆ దినం సాయంత్రం 5-15 గంటలకు నర్సాపురం పట్టణమందలియు, దగ్గరలోని పాలెములయొక్కయు ఉపాధ్యాయులందరును నర్సాపురం టౌనరుపేట స్కూలునందు జిల్లా ఉపాధ్యాయసంఘ కార్యదర్శిగారైన భాస్కర్ల ఈశ్వరుడుగారి ఆధిపత్యమున సమావేశమైరి. తాలూకాలోని బోర్డు వుపాధ్యాయులందరు దినమంతయు ఉపవాసముండి ప్రార్థనలు జరుపవలసిన ఆవశ్యకతను గూర్చి ముచ్చటించుచు సంఘటితీర్మానము ప్రకారము మీరందరు సంఘీభావముతో యీ ఉపవాసవ్రతము నవలంబించినందుల కెంతయు ఆనందమనియు యీ దీక్ష కృతకృత్యతనుపొందనియు హృదయము గల ప్రతివానికి కనికరము గలుగగల నియు తప్పక మనసంకల్ప మీడేరుననియు నడుపుచు మన మొక సంస్థక్రింద జేరగార్లము. మనకే ముప్పు కలిగినను మన సంఘముద్వారా ఆందోళన చేయవలె గాని పబ్లికు ఆందోళన చేయ వీలు లేదు. మనమెన్నియిక్కట్లకు లోనగుచున్నను పబ్లికు కలుగజేసుకొనరు. అనేక యిబ్బందులు మనకు కలుగుచున్నవి. మే నెల బాపతు చెక్కులింతవరకు రాలేదు. పనీ-యార్డర్లద్వారా అందవలసిన పల్లెటి గ్రామ పాఠశాలలకు ఎప్పుడందునో చెప్పలేము. అయినను యీ సమావేశము కట్టును గూర్చియే గాన ప్రార్థనజరుపుచూ సభను ముగించిరి. (స్వ. వి.)

సుభాషచంద్రబోసుగారిని అరెస్టుచేసినందుకు హరటాలు

జాన్సీ, జూలై 6:—

కలకత్తాలో అధికారులు సుభాషచంద్రబోసుగారిని అరెస్టుచేసినందుకు తమ అసమ్మతిని తెలిపేందుకు ఈ వార్త జాన్సీనగరంలో హిందువులు ముస్లింలు మొదలైన ప్రజలందరూ కూడా హరతాళమును జరిపారు (అ. ప్రె)

కాంగ్రెసు వలంటీరుల సమావేశం

జాన్సీ, జూలై 6:—

ఢిల్లీ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘంవారి యేర్పాటు ప్రకారం యీ వార్త జాన్సీలో కాంగ్రెసు వలంటీరుల పూరేగింపు జరిగింది. అటుతరువాత ఆర్. వి. ధులేకరుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. "దేశములో ప్రజలు శాంతంగా వుండాలిగాని ఖంగారుపడకూడదు. ప్రజలందరూ కాంగ్రెసు వలంటీరులుగా చేరవలెను" అనే తీర్మానం ఆమోదించబడెను. (అ. ప్రె.)

శ్రీమతి ప్రతీవాదేవిగారికి నోటీసు

కలకత్తా, జూలై 6:—

బెంగాలు పాతరాష్ట్రీయ కాంగ్రెసు సంఘానికి ఉపాధ్యక్షురాలుగా వున్న శ్రీమతి విమలా ప్రతీవాదేవిగారున్నూ, కార్మిక నాయకుడు పశ్చేంద్రచౌదరీగారున్నూ రెండు నెలలవరకూ హుగ్లీలో మిల్లుల ప్రాంతాలకు రాగూడదని వారికి కలకత్తాలో నోటీసులో అందజేశారు. (అ. ప్రె.)

కోవూరు తాలూకా కాంగ్రెసుసంఘం

1940 వ సంవత్సరం జూలైనెల 1 వ తేదీన పై సంఘకార్యవర్గ సమావేశం సరు సంఘాధ్యక్షులు పి. కోదండరామరెడ్డిగారి అధ్యక్షతను కొడవలూరులో పి. రామిరెడ్డిగారి మేడమీద జరుపబడినది. కోవూరు తాలూకా కాంగ్రెసు సంఘ కార్యవర్గమును సత్యాగ్రహకమిటీగా మార్చడమైనది.

కాంగ్రెసు సేవా ధురంధరులగు 1 శ్రీ పుల్లెల శ్యామసుందరరావు. 2. శ్రీ శనివారపు సుబ్బారావుగార్ల అకాలమరణమునకు యీసభవారు చింతిల్లుచు వారికుటుంబములకు సానుభూతి తెల్పుచున్నారు.

దేశములో కాంగ్రెసుసేవకులనేకులను, యెట్టి నేరారోపణ విచారణలేక ప్రభుత్వమువారు నిర్బంధించుచుండుట అక్రమమని ప్రభుత్వచర్యలను యీసభవారు నిరసించుచున్నారు - అని తీర్మానములు కావింపబడెను.

* * *

నెల్లూరు జిల్లా వ్యవసాయ కూలీ సంఘాధ్యక్షులగు నెల్లూరు తాలూకా మనుబోలు ఫిర్కా వ్యవసాయ కూలీల మహాసభ మనుబోలులో 9-7-40 నేది మంగళవారం ఉదయం 10 గంటలకు జరుపబడును. శ్రీ బొమ్మశేషు రెడ్డిగారు అధ్యక్షత వహింతురు. (ఒ. వి.)

కర్నూలు

అడవిమృగముల బాధ

జూలై 5:—మార్కాపురంతాలూకాకు చెందిన పెద్దబావి చెంచుగూడెమునకు చెందిన అత్తి పెద్దిరెడు అను నతడు గత వారం ప్రక్కగ్రామమునకు వెళ్లి తిరిగి వచ్చుచుండగా మార్గమధ్యమున ఒక పెద్దపులి అతనిపైబడి తీవ్రగాయములు కలిగించెను. అతని ఆప్తులు అతనిని పెదిర్వ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు తీసుకొనిపోగా అచ్చట చనిపోయెను.

ఈవార ప్రారంభములో మార్కాపురంతాలూకా మరిపాలనివాసి యగు ఒకచెంచు తన పనిమీద వచ్చుచుండగా ఎలుగుగొడ్డు ఒకటి పొదలలో దాగియుండి అతనిపై బడి కరచి శరీరమునకంతయు గాయములు కలిగించెను. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకై మొన్నటిదినం తేబడెను. అతను చాల అపాయస్థితిలో నున్నాడు. యీ అడవిమృగముల బాధనుండి తప్పించుటకు ప్రభుత్వమువారు తగుచేర్పాటులు చేయుదురని ప్రజలు ఆశించుచున్నారు.

కర్నూలు హెడ్ పోస్టాఫీసు

గత 60 సంవత్సరములనుండి కర్నూలు హెడ్ పోస్టాఫీసు పురపాలక సంఘభవనమునకు ప్రక్కనున్న బిల్డింగులో యేర్పరచియున్నారు. దీనిని యిచ్చటనుండి మరియొక స్థలమునకు మార్చవలెనని ఉద్దేశించినట్లు తెలియుచున్నది. యిప్పుడున్న స్థలము రాకపోకలకు అనుకూలముగా నుండుటయేగాక, ప్రభుత్వఆఫీసులకు జిల్లా మున్సీపులోర్టుకు, మున్సిపాలిటీ, జిల్లా కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకులకు సమీపముగా నున్నది. దీనిని యిచ్చటనుండి మార్చిన, ప్రజలపయిబ్బంది కలుగునని భయపడుచున్నారు. యీ విషయమై అధికారులకు తెలుపుకొనవలెనని ప్రజలు అనుకొనుచున్నారు. (స్వ. వి.)

* * *

కర్నూలు జిల్లా టీచర్సు గిల్డు

కర్నూలు, జూలై 7:—కర్నూలు జిల్లా టీచర్సు గిల్డు సమావేశము రాపుడ్ దొరగారి అధ్యక్షత జరిగెను. గిల్డు కార్యదర్శియగు కే. యస్. పసుపతిగారు గత సంవత్సరము నివేదికను చదివినపిదప యీ క్రింది వారు కార్యనిర్వాహకవర్గమునకు యేకగ్రీవముగా యెన్నుకొనబడిరి.

అధ్యక్షుడు:—వి. జే. రాపుడ్ దొరగారు.

ఉపాధ్యక్షులు:—(1) రాజం అయ్యరుగారు (2) పి. రాజు.

కార్యదర్శులు:—(1) కే. యస్. పసుపతి (2) కే. నీలకంఠరావుగార్లు.

జే. ఏ. సీబక్సు, పి. రాజుపతీమణి, రాజమయ్య, దేశపాండ్య, సుబ్బారావు, కే. సుందరేశయ్యగారు కార్యనిర్వాహక సభ్యులుగా యెన్నుకోబడిరి (స్వ. వి.)

మాచెర్ల పారిశ్రామిక పాఠశాలప్రారంభోత్సవము

సరవాల, జూలై 4:—పూర్వము జిల్లాబోర్డువారు ప్రచురించిన ప్రకారం పారిశ్రామిక పాఠశాలకొఱకు చంద్రవంక నదీతీరమున క్రొత్తగా పాకలు నిర్మింపబడినవి. జూలై ఒకటవతేదీ సాయంత్రమునకే శ్రీ కల్లూరి చంద్రమౌళి, మంతెన వెంకటరాజు, రావూరి నరసింహారావు, ఉప్పటూరి పున్నారావు యం. యల్. సి. తెల్లాపుల జాలయ్య, మద్ది సుదర్శనం, కే. నరసింహారావు, యస్. శేషగిరరావు, కె. తమ్మిరెడ్డి, బాలకృష్ణదాసుగార్లు పలువురు ప్రముఖులు లచ్చంరి.

రెండవతేదీ ఉదయం పాఠశాలావరణములో చల్లని తొటియాకు పందిళ్ల సమీపమున, చంద్రవంక చల్లని పిల్లవాయువులు వీచుసమయమున సభాపేక్షకజనము గుమికూడినది. ప్రప్రథమమున శ్రీ కాశీ వఝుల శేషయ్యగారు గాంధీ నామపారాయణ మందరిచేత గావించిరి.

ఈపాఠశాలను చాలా అభివృద్ధికి తేవలయునని నాఆశయము. ప్రతిదీ మనదేశములో తయారైనగాని మనదేశము అభివృద్ధి చెందజాలదు. ఈప్రాంతీయులు దీని అభివృద్ధికై పాటుపడి ఎక్కువగా కృషిచేయవలయునని నాప్రార్థన." అని అధ్యక్షులవారనిరి.

శ్రీ కాశీవఝుల శేషయ్యగారు "ఈపారిశ్రామిక పాఠశాల ఇచ్చట స్థాపించుటకు నిరంతరము కృషిచేసి ఆప్రారంభోత్సవము కండ్లార చూడకుండ స్వర్గధామ మలంకరించిన ఈమాచెర్ల ఫిర్కా-జిల్లాబోర్డు మెంబరు కీ. శే. ఇంజేల ఓబులురెడ్డిగారు మనకు చిరస్మరణీయులు. ఈపాఠశాలను వారిపేర స్థాపించవలయునని నాప్రార్థన" అని నుడివిరి. (స్వ. వి.)

ఈ పరీక్షలవల్ల ఏల పార్కర్ వాక్యుమేటిక్ జీవితకాలం పూచీ యివ్వబడినదో విశదము కాగలదు



ఇనుమును కూడ తినివేసిన ద్రావకంతో నింపినా 24 గంటలసేపు 5 మైళ్ల పొడుగున వ్రాసినవి.



పార్కర్ "ఎలక్ట్రిక్యూషన్" పరీక్షలవల్ల ప్రతి డయాఫ్రం ఫిల్లరు వద్దను 5,000 ఎలెక్ట్రిక్ వోల్టు లుద్భవింపజేయును...



అత్యున్నత సౌధం మీద నుండి క్రింద పడవయ్యేండి. మళ్లీ పైకి చెక్కుచెదరదు. ఇట్టి దారుణ పరీక్షలు ఈ ఆధునిక కలముయొక్క బలము నిరూపించగలవు.



ఆరో క్లిప్ వైన నీల రత్నం గుర్తుగల పార్కర్ కలములు జీవితకాలం పూచీగలవి.

పూర్తిగా టెలివిషన్ నీరా సన్లయి.

పట్టువలె మృదువైన పాయింటు.

Parker VACUMATIC

అన్ని పార్కర్ కలములకు 14 క్యారెట్ సాలిడ్ గోల్డు ఆస్మిరిడియం కప్పుగల పాయింటుండును

"నీలపు రత్నము గుర్తుగల కలములు బలవంతంగా విరగకొట్టిన తప్ప యజమాని జీవితకాలం పనిచేయును. ఒకవేళ చెడిపోయినట్లయిన తపాలాఖర్చు, ఇన్సూరెన్సు మున్నగు ఖర్చులకు తొద్దిపైకము మాత్రము తీసుకొని మరమ్మతు చేసి యివ్వబడును.

బ్లు డైమండు పెన్నులు రు 26/-, 31/6- తదితర రకాలు రు 7/- పైన.
ఫ్యాక్టరీ సేల్సు రిప్రెజంటేటివులు:— డాజ్జి & సీమర్ (ఇండియా లిమిటెడ్. బొంబాయి. కలకత్తా, ఢిల్లీ, కరాచీ, లాహోరు, మద్రాసు.

సెకండరీ విద్యావిధానపు మార్పు

నాల్గవఫారం తరువాత కాలేజీవిద్య, వృత్తివిద్యలు వేరు చేయబడును

ప్రభుత్వోద్యోగాలవయసు కనీస నియమం తగ్గించబడును

మదరాసు ప్రభుత్వంవారి నిర్ణయములు

ఉదకమండలం, జూలై 2:—

సెకండరీ విద్యావిధానం మార్పుమ గూర్చి మదరాసు ప్రభుత్వంవారు యీ దినమ ప్రకటన గావించిరి:—

మన సెకండరీ విద్యావిధానంలో మార్పులు అవసరమని కొన్ని సంవత్సరముల నుండి అందోళన జరుగుచుండెను. అప్పుడప్పుడ కేకసూచనలు చేయబడెను. ప్రస్తుత విధానమునందు యీ దిగువ లోపము లున్నవని సర్వత్ర అంగీకరించబడెను:-

1. సెకండరీ విధానము విశ్వవిద్యాలయముల చదువులకే విద్యార్థులను తయారుచేయుచున్నదే కాని, ఏదేని వృత్తి అనుసరించుటకు ఒకికివచ్చునట్టి విద్య నేర్పుటలేదు.

2. అనేకమంది విద్యార్థులు హైస్కూలు విద్య ముగించగనే, గత్యంతరం లేక ప్రభుత్వోద్యోగములు లేదా యితర సంస్థలందు ఉద్యోగములు సంపాదించు ఉద్దేశముతోనే కాలేజీలందు విద్య నేర్చ చేరుచున్నారు. అట్టివారు విశ్వవిద్యాలయం విద్య నేర్చులకు అర్హులగూడ గారు.

3. అట్టివారు కాలేజీలలో చేరుటవలన ఉన్నతవిద్యా వ్యాప్తికి నిరోధం కలుగుచేయగా ఆ విద్యార్థులుగూడ సుమాస్తాపనులకు మాత్రమే పనికియుందురు. ఆ ఉద్యోగాలు దొంకక వారును వారికుటుంబములును చి శేష వ్యయ భారములకు లోనగుచున్నారు.

విశ్వవిద్యాలయాల సూచన

భారతీయ విశ్వవిద్యాలయముల సభయందు 1934 మార్చిలో యీదిగువ తీర్మానములు గావింపబడెను: "సెకండరీవిద్య పూర్తికాగానే ఎక్కువ మంది విద్యార్థులను ఏవేని పనులలోకిగాని, వృత్తి విద్యలు నేర్చుకొనుటకు పాఠశాలలకు గాని నిజతిపోవులకు అవకాశములు కలిగించినచో నిరుద్యోగసమస్య చాలవరకు పరిష్కరింపబడగలదు. అందువలన విశ్వవిద్యాలయములు కూడ ఉన్నత విద్య యెడ ఎక్కువ అభిలాష గలవారిని చేర్చుకొనుటకు వీలగును.

సెకండరీ విద్యావిధానమునందు యిట్టిమార్పు చేయుట కనుకూలంగా నుండు నట్లు విశ్వవిద్యాలయంలో బ్యాచిలరు డిగ్రీ సంపాదించుటకు 3 సం॥లుండవలెననియు విద్యార్థి మొత్తమైన బడి లో ఉండేకాలం హెచ్చుకుండా అది నాల్గుభాగములుగ (ప్రైమరీ, మిడిలు, హయ్యరు సెకండరీ, విశ్వవిద్యాలయవిభాగములు) విభజింపబడవలెననియు యీ సభవారు అభిప్రాయపడుచున్నారు.

1935 డిశంబరులో కేంద్ర విద్యాసలహా సంఘమువారు గూడ ఇట్టి ప్రయోజనములను సూచించుచునే తీర్మానములు గావించియుండిరి.

ప్రభుత్వంవారి సూచనలు

1937 జనవరిలో స్థానిక ప్రభుత్వంవారు విద్యాసంస్కారవిధాన మొకటి విమర్శార్థం ప్రకటించి యుండిరి. అందు సెకండరీ విద్యగూర్చి యీదిగువనూచనలు చేసియుండిరి:—

1. ఇపుడున్న మిడిలుస్కూలు తరగతులు మూడేండ్లు, హైస్కూలు తరగతులు మూడేండ్లకు బదులుగా (ఎ) నాల్గవ ఫారముతో అంతమయ్యే పోస్టుప్రైమరీకోర్సు నాలుగేండ్లు (బి) పోస్టు మిడిలు స్కూలు కోర్సు మూడేండ్లు ఉండవలెను.

2. పోస్టు ప్రైమరీ కోర్సు ముగిసిన తరువాత ప్రభుత్వ పరీక్ష యొకటి జరిగి అందు తీర్ణులయిన వారిని (ఎ) విశ్వవిద్యాలయముల కర్హమగు చదువు మూడేండ్లు, లేదా (బి) చిన్న సుమాస్తా పనులకు, యితర వృత్తులకు పనికివచ్చు అనేక రకముల విద్యావిధానములందు చేర్చుకొనబడుదురు.

3. (1) 2. సూచనల ఫలితంగా ఇంటరమీడియటు తరగతి ఎత్తివేయబడి, డిగ్రీచదువు రెండేండ్ల నుండి మూడేండ్లవరకు పెంచబడును.

4. విశ్వవిద్యాలయమున కర్హమగు చదువు అనగా హైస్కూలు చదువు ముగిసిన పిదప విశ్వవిద్యాలయములు తమ కాలేజీలలో చేర్చుకొనుటకు వేరే ప్రవేశపరీక్షచేసికొనవచ్చును.

5. ప్రభుత్వం చిన్న సుమాస్తా పనుల నుద్దేశించినవారు కూడా కాలేజీలలో చేరకుండుటకై ప్రభుత్వోద్యోగముల కనీస వయసు నియమము 18 సం॥లకు దించవలెను.

పైవిధానముం లి సూచనలు చాలమంచివే అంగీకరించబడినవి కాని, పోస్టుప్రైమరీ చదువు ముగిసినపిదప, అనగా నాల్గవఫారం వరకు చదువబడు పిమ్మట ప్రభుత్వపరీక్ష చేయనవసరంలేదని పెక్కండ్రు విమర్శించిరి. ఈ పరీక్ష యొక్క ఉద్దేశము, ఉన్నత విశ్వవిద్యాలయ విద్యకు అర్హులనుగాని అనర్హులనువారి నుండి వేగ చేయుటయే. అనర్హులనువారిని చదువు విశ్వవిద్యాలయార్హత నుండి, వృత్తి విద్యనేర్చు తరగతులలోనికి మరల్చవలచబడెను. వృత్తి విద్యాలు నేర్చుటకు తగిన ఆకర్షణ ప్రోత్సాహము లుండినచో యీ పరీక్ష అవసరమేయుండదు.

ఇంటరుమీడియటు తరగతి ఎత్తివేసి, హైస్కూలు విద్యకు ఒక ఏడాది ఎక్కువచేసి, డిగ్రీవిద్యకు ఒక ఏడు ఎక్కువ చేయుట కొన్ని విశ్వవిద్యాలయములకు నచ్చలేదు. 1938 నవంబరులో విద్యాశాఖ డైరెక్టరుగారు వేరొక విధానము తయారు చేయబోరబడిరి.

వేరొక సూచన

డైరెక్టరు గ్రంథ సూచనలు రాకముందే 1939 సెప్టెంబరులో అప్పటి విద్యామంత్రిగారు ఒక సభ చేసిరి ఆ సభలో "సెకండరీ విద్యావిధాన 1 నుండి 4 ఫారంవారు అందరికి ఒకటిగ నుండి, నాల్గవఫారం తరువాత విశ్వవిద్యాలయములలో చేయవలసిన 5, 6 ఫారములు సమానవనియు, ద్యోగాలకు వృత్తి పోటీలనివారు వేరు చదువులకు వెళ్లవచ్చునియు, అనాటి కాలపరిమితి ఆయావృత్తుల లక్షణములు అనుసరించి నిర్ణయింపబడవలెననియు, తీర్మానించబడెను.

ఈ సూచనలు 1937 సూచనలలో ముఖ్యసూత్రములకు అనుగుణముగ నున్నవి. విశ్వవిద్యాలయముల చదువు, వృత్తి విద్యల చదువులు ముందుగనే వేరుచేయబడవలెనని అంగీకరించబడెను.

విద్యాశాఖ డైరెక్టరుగారు యీ తీర్మానాలను విమర్శించుచు ప్రభుత్వోద్యోగాలలో దిగువ సుమాస్తాలకు చేర్చుకొనే వయసు నిర్ణయం తగ్గించుట చాల అవసరమని దలిపిరి.

ప్రభుత్వోద్యోగాల వయసు నియమం

ప్రభుత్వోద్యోగాలకు విద్యావిధానం మార్పునకు యిపుడు దగ్గర సంబంధం అవసరమేర్పడుచున్నది. ప్రస్తుతం [illegible] కులు ప్రభుత్వ సుమాస్తా [illegible] చేయుటకు ఎక్కువ అవకాశ [illegible] కాలేజీలలో డిగ్రీలు సంపాదించుటకు ప్రాకులాడుచున్నారు ఉద్యోగవయసు నియమం 25 సం॥లుగ నుండునంతకాలం, యీలోగా విశ్వవిద్యాలయములందు ఏదో ఒక డిగ్రీ సంపాదించుటకే యువకులు ప్రయత్నించెదరు. అందుచే ఉన్నతవిద్యకు అర్హులై సుమాస్తా పనులనే కోరువారు పెక్కండ్రు చేతిలో కాలేజీలు నిండుచున్నవి. పట్టిన పర్యవసానము [illegible] ఉద్యోగాలకై పోటీచేయుచున్నందున యిట్టి ఉద్యోగములకు డిగ్రీ కంటెవలసిన ప్రాముఖ్యము కలిగిన కాలేజీలలో విద్యార్థిసంఖ్యకు తగ్గ రీతి అనర్హత్వ [illegible] నిరుద్యోగుల సంఖ్యయు [illegible] కాపున ఏదో [illegible] మార్గ మాలోచింపవలెను. డిగ్రీ ఉన్నంతమాత్రమున యువకుడు ప్రభుత్వోద్యోగమునకు గాని, యితర ప్రైవేటు ఉద్యోగానకుగాని యోగ్యుడగుట అర్హుడగుటలేదని గుర్తించవలెను. ప్రస్తుత పాఠశాలలందు విద్యావిధానం లోపకేల చేర్పాటుచేసినచో యువకులను అర్హులగు సుమాస్తాలుగ తయారుచేయవచ్చును. ఇట్టి ఉద్యోగాలకు వయసు నియమము తగ్గించుటకు వీలుగలదు. ఇపుడు స్కూలు ఫైనలు పరీక్ష ప్యాసగుటకు 18 సం॥లుండవలెను. లోపరు డివిజను గుమాస్తాపనులకు వయసు నియమం 18 నుండి 20 మించకుండా ఉంచినచో, ఉన్నతోద్యోగాలకు అందుకు తగినంత ఎక్కువగానుంచినచో, ఎవ్వరికి యిబ్బందియుండదు. తమ బిడ్డలను ప్రభుత్వోద్యోగాలకు మాత్రమే తయారుచేసుకొనదలచిన తండ్రులకు విశ్వవిద్యాలయం ఖర్చులు తప్పిపోవును. మందలకొలది యువకులకు ఆశాభంగము, వృథావ్యయప్రయాసలు తొలగును.

ప్రభుత్వోద్యోగాలకు వయసు నియమము తగ్గించుటకు రెండు ఆక్షేపణలు సూచింపబడినవి. (1) యువకులు యావజ్జీవము లు సుమాస్తాలుగనే గుండవలసియుండును. కాపున బాగా పనిచేయుటకు ఉత్సాహముండదనియు, (2) కొన్ని పోస్టులలో ఉన్నతోద్యోగాలకును సుమాస్తాలనుండియే ఎంచుకొనుట గాపున, సుమాస్తాలకు తగిన విద్యా అర్హతలుండవలెననియు.

వీటికి సమాధానమేమనగా, యిప్పుడైనను దిగువ సుమాస్తాలుగ [illegible] పనిచేయు తీరు [illegible] ఆశ్రయించుచున్నారు సమర్థులగు [illegible] పెద్ద ఉద్యోగాలకు ప్రమోషను చేయుటకు సంబంధనలు ఏర్పరుచుచున్నారు. ఇక రెండవ ఆక్షేపణగూర్చి రిక్రూట్మెంటు శాఖయందు సుమాస్తాలనుండి డిప్యూటీ శాఖాధికారులను నియమించుచున్నారు. సెక్రటేరియటునందుగూడ కొన్ని ఉన్నతోద్యోగాలు సుమాస్తాలకు యిస్తున్నారు. కనుక ఉన్నతోద్యోగాలకు డిగ్రీ ఉన్నవారికి, అవసరమునకు పరీక్షచేసి నియమించవచ్చును.

ప్రభుత్వంవారి నిర్ణయం

అన్నిపక్షములవారి అభిప్రాయములు పరిశీలించి, సమర్థులగు నట్టివారి బాగా చదువు [illegible] ప్రభుత్వంవారు చివరకు యీదిగువ నిర్ణయం [illegible]:—

1. సెకండరీ స్కూలు [illegible] విద్యావిధానం 4 ఫారములుగిసిన పిమ్మట [illegible] విభజింపబడును ఒకటి [illegible] ఫారములకు తగిన చదువు, రెండవది వృత్తి విద్యలకు తగిన చదువు [illegible] వృత్తి విద్యలకు తగినచదువులు [illegible] వృత్తివిద్య కొన్ని మూడేండ్లుగ [illegible]

2. ప్రస్తుతం 4వ ఫారము అయిన తరువాత ఎవరు విశ్వవిద్యాలయములకు అర్హులో, ఎవరు కారో నిర్ణయించే పరీక్షయుండదు. విద్యార్థులు [illegible] 1941 సం॥ నకు పూర్వం అయులుజరగునట్లు

బాంకులకు సంబంధించిన శాసనము

వాణిజ్య మహామండలివారి అసంతృప్తి

ప్రస్తుతము ఆక్షేపను ఆపియుంచవలెను

ఢిల్లీ, జులై 6:—

ఫెడరేషను ఆఫ్ ఇండియన్ ఛేంబర్సు ఆఫ్ కామెర్సు అండ్ ఇండస్ట్రీస్ వారు బ్యాంకుల శాసనము విషయమై భారత ప్రభుత్వమువారికి ఒక లేఖ వ్రాయుచు ఈ క్రింది విషయములు తెలుపుచున్నారు:—

బ్యాంకులలో ద్రవ్యమును దాచుకొను డిపాజిటర్ల క్షేమమునకును, భారతదేశములో బాంకుల అభివృద్ధి కలుగజేయుటకును రిజర్వుబ్యాంకువారు గావించిన సలహాల ననుసరించు బ్యాంకు ఆక్టు చేయు విషయము మేము విచారించితిమి. సెంట్రల్ బ్యాంకింగు ఇన్క్వయరీ కమిటీవారు గావించిన సలహాలలో ముఖ్యమైనవానిని అమలుచేయుటకు సమయము వచ్చినదని మా యభిప్రాయము. ముఖ్యముగా దేశీయ బ్యాంకులకును, విదేశీయ బ్యాంకులకును వుండవలసిన సంబంధముల విషయమై గారింపబడిన సలహాలను ప్రాచీన భారతదేశ పద్ధతుల ననుసరించి బ్యాంకింగు వ్యవహారములను చేయువారికిని రిజర్వు బ్యాంకుకును వుండవలసిన సంబంధముల ననుసరించి గావింపబడిన సలహాలను అనుసరించుట అత్యవసరము. ఈ దృష్టితో నూతనచట్టము సంకల్పింపబడుచున్న బ్యాంకు బిలు చాల సంకటస్థితిలోనిది. పై రెండు ముఖ్య విషయములను పరిష్కరింపని యెట్టి బిల్లు యివ్వనవర్తకులకు చాల అసంతృప్తి కరముగా నుండును. మరియు ఈ విషయసమయమున బ్యాంకు ఆక్టు గావించుటకు తగినదిగాదు. కనుక యుద్ధము అనువరకు ఈ ఆక్టు ఆపియుంచవలెను. ఇట్లగుట వలన రిజర్వు బ్యాంకువారు దేశవాళీ బాంకర్లతో సరచయము యేర్పాటులు చేసికొనగలదనిగాను. ఇట్టి యేర్పాటులు వెంటనే జరుగవలసియున్నవి."

(అ. ప్రె)

సమాంతరాలయే వృత్తివిద్యలలో చేరుటకు ప్రభుత్వోద్యోగములే ఆకర్షణముగ నుండను అట్టి ప్రోత్సాహమునూడ తొలగింపబడును. అట్లు ఎక్కువమంది వృత్తివిద్యలలో చేరకుండా ఈ చేయ, సమ్మతించు అర్హతా పరీక్ష ఏర్పాటు చేయుచున్నట్లు ఆలోచింపబడును.

శ్రీ. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలేదా ప్రభుత్వ సర్టిఫికేటు వృత్తి విద్యాశిక్షణమున గు చేరే నాళ్లకు యుండును. విశ్వవిద్యాలయార్హత చదువు చదవలేనివారికి ప్రభుత్వ పరీక్షయుండదు వారు విశ్వవిద్యాలయములు తిరిగి ఏర్పాటుచేయదలచిన మెట్రిక్యులేషను పరీక్షనుగాని విశ్వవిద్యాలయములందు చేరవలసియుండును. మెట్రిక్యులేషనుపరీక్షకు కూర్చోవలచినవారు చదువుపూర్తి చేసినట్లు హెడుమాస్టరువద్ద సర్టిఫికేటు పొందియుండురు.

సారగోడాలో సిక్కు-ముస్లిం కలహము

నలుగురు సిక్కులకు గాయములు

లాహోరు, జూలై 7:—

సారగోడాలో ఒక ముస్లీమును సిక్కులు కత్తితో పొడిచిరన్న వదంతి వల్ల ముస్లీము లుద్రేకపూరితులై 2 వేల మంది సిక్కులు ప్రార్థనలు చేయుచున్న గుర్ద్వారా దగ్గరకు వచ్చిరి. పోలీసువారు వెంటనే చర్యటవలన ఇరువర్గముల వారికి కొట్లాట జరుగలేదు. పట్టణములో అక్కడక్కడ జరిగిన సంఘర్షణ మాలంగా 4 సిక్కులకు ఒక ముస్లింకు గాయములు తగిలెను. ఈ 4 సిక్కులలో 3 రైల్వే స్టేషనులో ముస్లీములు తలపడగా గాయపడిరి. నిశీథసంచార నిషేధపు టుత్తర్వు 5 గురు కన్న ఎక్కువ మంది సమిగూడరాదు. ఆయుధములు ధరించి తిరుగరాదు అని 144 సెక్షను ప్రకారం చేసిన ఉత్తర్వు అమలుకు వచ్చెను. (అ. ప్రె.)

డివిజనల్ అకౌంటెంట్ల అర్హతలు

కలకత్తా, జూలై 7:—

కలకత్తా బొంబాయి డిక్కా ఆగ్రా విశ్వవిద్యాలయముల బి. కాం. పరీక్షలో అకౌంటెన్సీ స్పెషల్ సబ్జెక్టుగా మొదటితరగతిలోగాని రెండవతరగతిలోగాని ఉత్తీర్ణులై, ఆడిటింగు స్పెషల్ సబ్జెక్టుగా కలకత్తా విశ్వవిద్యాలయమువారి కామర్సు ఎం. ఏ పరీక్ష మొదటి తరగతిలోగాని రెండవతరగతిలోగాని ఉత్తీర్ణులగుచో, వేరే యితరపరీక్షలో నెగ్గవలసిన అవసరములేకుండ డివిజనలు అకౌంటెంట్లుగా నియమింపబడుట కర్హులని ఆడిటర్ జనరలు గారు నిర్ణయించిరి. (అ. ప్రె)

దేశస్వాతంత్ర్యము

హిందువులకు ముస్లిములకు భేదములు లేవు

శ్రీ ప్రకాశ్‌గారి అభిప్రాయము

మీరట్, జూలై 7:—

ఈ దేశములో విభిన్న పార్టీలకు, వర్గములకు మధ్యనున్న విభేదములను పెద్దదేశము పైభరించి తీవ్రముగా ఖండించును, దేశస్వాతంత్ర్యము విషయములో హిందువులకు ముస్లిములకు ఎట్టి భేదాభిప్రాయములు లేవని శ్రీ ప్రకాశ్‌గారు కాంగ్రెసువాలంటీర్లకు సమావేశములో నుపన్యసించిరి. కాంగ్రెసువాలంటీరు దళముల ఆవశ్యకతను వివరించిరి. (అ. ప్రె)

రాజకీయ ఖైదీలు

ఫార్వర్డ్బ్లాకు అధ్యక్షుని విజ్ఞప్తి

కలకత్తా, జూలై 7:—

రాజకీయ ఖయిదీలకు జైలులో ప్రత్యేక సౌకర్యములు కల్పించుటయు, ఎట్టి ఇబ్బంది కలుగకుండ చూచుటయు ప్రతినాగరిక ప్రభుత్వముయొక్క ధర్మమని రాజకీయ ఖయిదీలదినము సందర్భమున జరిగిన బహిరంగసభలో అఖిల భారత ఫార్వర్డ్బ్లాకు అధ్యక్షులగు శార్దూల సింగుకానిస్కీగారు ఉపన్యసించిరి. (అ. ప్రె.)

హాల్వెల్ సత్యాగ్రహుల అరెస్టు

కలకత్తా, జూలై 7:—

నేటిమధ్యాహ్నము అరెస్టయిన హాల్వెల్ సత్యాగ్రహులలో 50 ఏళ్లవయస్సుగల కాంగ్రెసువాదులగు ముకుంద ప్రసాదు ఛౌజీగారొకరు. (అ. ప్రె.)

హిందీ "సాహిత్యరత్న" పరీక్ష

బెజవాడ, జూలై 2:—1939 వ సంవత్సరం. డిసంబరునెలలో జరిగిన 'ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారక సమ్మేళనము' వారి తీర్మానము ననుసరించి, ప్రయాగ "హిందీసాహిత్య సమ్మేళనము" (హిందీ విశ్వవిద్యాలయము)వారు ఆంధ్ర విశ్వవిద్యాలయమువారి 'హిందీ భాషాప్రవీణ', మద్రాసు విశ్వవిద్యాలయమువారి హిందీ విద్వాన్ పరీక్షలను తమ యొక్క 'మధ్యమ' (విశారద) పరీక్షతో సమముగా పరిగణించి, పై పరీక్షలయందు తీర్ణులైనవారిని వారి 'సత్తమ' (సాహిత్యరత్న) పరీక్షయందు కూర్చుండుట కనుమతినొసంగిరని తెలుపుట కెంతియు సంతసించుచున్నారము" అని ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శి పీసపాటి వేంకటసుబ్బారావుగారు వ్రాయుచున్నారు.

హుజూరు పంచాయతిబోర్డు

జూలై 5:—పంచాయతీ ఆఫీసర్ శ్రీ ఏ. రామచంద్రన్ బి. ఏ. బి యల్. గారు నిన్నటి దినం హుజూరు పంచాయతిబోర్డు ఎన్నికలు జరిపించినారు. యీదినం పుయాన 8 గంటలకు యెన్నికలయొక్క ఫలితములు చెప్పిరి. (1) శ్రీ దేశాయి వెంకటకృష్ణయ్యపెట్టి (2) శ్రీ అప్పావుపిళ్లె (3) శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి (4) కృష్ణప్ప (5) శ్రీ యం. యస్. [illegible] (6) రంగస్వామిపిళ్లె (7) శ్రీ టి. సంగిరాజు (8) మునియల్లగాన్ (అసెంబ్లీమెంబరు) (9) మూపలీము రిజర్వుసీటుకు జనాబు [illegible] పీర్లు మందిన్ని మెంబర్లుగా ఎన్నుకోబడిరి.



శ్రీమతి రాజరత్నం
(యామినీపూర్ణ తిలక)

"హెచ్. ఎం. వి." రికార్డుల్లో "సంగీత బిల్హణీయము" 8 రికార్డులు సెట్టు నెం. 293

రికార్డులందలి సహజమాధుర్యమును ప్రతిఫలింపగలిగినవి "హిస్ మాస్టర్స్ వాయ్స్" గ్రామఫోనులే! ఈ "హెచ్. ఎం. వి" పోర్టబిల్ మాడల్ నెం 102 (నలుపు) వెల రు. 105/-

మద్రాసు ఆల్ ఇండియా రేడియో కార్యక్రమమునకు సంగ్రహము.

HIS MASTER'S VOICE

"హెచ్. ఎం. వి." వ్యాపారు లందరియొద్ద రికార్డులు దొరుకును.

హిస్ మాస్టర్స్ వాయ్స్

7000 అందుబాటులోనున్న

పండుమన్ను ఎక్స్‌ట్రా జోలదు పీబరీ కాఫీ మొదట పేంచినది నాది

బి. బి. సి. బి. సి

పరమాన్ న్యూమాక్స్ కంపెనీవారి ఉత్పత్తులను శీలించండి

గజదొంగ పట్టువడుట

శ్రీకాకుళం, జూలై 8:—రంగూన్, మద్రాసు, కలకత్తాలలో గజదొంగ అని పేరు గన్న శ్రీకాకుళం వాస్తవ్యుడు నన్నామియా సాహెబుయను దొంగ యీ మధ్య శ్రీకాకుళం పోలీసువారిచే పట్టుపడి శ్రీకాకుళం సబ్ జెయిలునుండి పట్టపగలు 8 గంటలప్పుడు గోడదుమికి పరారైయోయెను. పిమ్మట అతని భార్యను పోలీసువారు రిమాండులో పెట్టివారు. కాపలాయుండే పోలీసువారు యిద్దరిని పై అసామీ పారిపోవుటకు అశ్రద్ధయే కారణమని పనిచేసి తొలగించిరి.

తిరిగి నన్నామియాసాహెబు కలకత్తా పోయి ట్రంకురోడుమీదుగా మారువేషముతో ఇచ్ఛాపురంవరకు నడిచి అచ్చట రైలు ఎక్కి కలకత్తా పోయి నెలదినములుండి మహూరు 80 రూపాయలు కర్రసామానులు అద్దెకు తీసికొని శ్రీకాకుళం వచ్చుటకు తిలారుస్టేషను లోదిగెను యితని వెంట యితని యొరిగిన శ్రీకాకుళవాసి ఇర్దపురంనుండి వెంటనే వచ్చుచూ తీలారులో దిగుటదూనెను. వెంటనే పోలీసవారికి తెలియగానే మొన్నటిరాత్రి ఒక బస్సులో పోలీసు సూపరింటెండెంటు సర్కిలు, సబ్ యినస్పెక్టర్లు కానిస్టేబిల్సు రాడీలువెళ్లి తిలారు శ్రీకాకుళం రోడ్డులో శ్రీకాకుళమునకు 8 మైళ్ల దూరములో సింగుపురం అడ్డురోడ్డువద్ద జట్కాపై తనసామానులతోను, నేపాలీతోను 87 రూపాయిలుతో మొలచుట్టు, పటకాలలో కొన్నిరూపాయలతో దొరికిపోయెను. పోలీసువారు అరస్టుచేసిరి. కేసు నడుచుచున్నది.

* * *

అనుదాలవలస శ్రీ నాగేశ్వరరావు గ్రంథాలయ అధ్యక్షులు గంగి సత్యనారాయణగారు వ్యక్తపరచు గ్రంథాల యావరణలో సభజరిగెను.

ఆసభలో సత్తావెల్లి నారాయణగారు కీ॥శే॥ పుల్లెల శ్యామసుందరరావుగారి సుగుణములను, దేశముకొరకు వారుచేసిన త్యాగమును తమ మనస్సులలో చేసిన సేవను గూర్చి యుపన్యసించి సానుభూతి తీర్మానముగావించి వారిపటంబు ముసకుపంపిరి. (స్వ. చి.)

గంటల పంచాంగం

శ్రీ విక్రమ సం॥ ఆషాఢ శుద్ధ చవితి
జూలై 9 మంగళవారము

సం॥ న ప 10-21 సు ప 1-22 వర్జ్యం రా 8-51 మి 10-21 కు.

పంచమి జూలై 10 బుధవారము

సం॥ పం 8 3 పూ ప 11-52 వ్యం సా 6-34 మి 8-4 కు.

ఆంధ్రపత్రిక
1940-వ సం॥ జూలై నెల 8-- తేది
సోమవారము

'మన్రో' సిద్ధాంతము

ప్రస్తుత సంగ్రామములో పరాజిత దేశముల అధినివేశముల భవిష్యత్తును గురించి సంయుక్త రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని దెలుపుచు, రూజువెల్టు అధ్యక్షుని కార్యదర్శియగు ఎర్లీగారు గావించిన ప్రకటన అంతర్జాతీయ రాజకీయములయందు చాల ముఖ్యమగు సిద్ధాంతముల ప్రతిపాదించుచున్నది. పరాజిత దేశములకు పశ్చిమార్ధ గోళమున గల ప్రాంతములు, ఇకమీద, మాంజేటరీ రాష్ట్రములుగ నుండవలెనా, లేక, తాత్కాలికముగ నెవరైన వానికి సంరక్షకత్వమువహించి తిరిగి వీలైనపుడు వాని స్వంతదారులకు అప్పగించుటయా యను విషయమును, అమెరికా ఖండమునందలి వివిధ రాష్ట్రములు సమావేశమై నిర్ణయింపవలెనే గాని, విజయవంతమైన దేశము నిర్ణయింపరాదని ఎర్లీగారు దెలియజేసిరి. ఇట్లనుటలో తాము చిరకాలాగతమగు మన్రో సిద్ధాంతమును అమలు జరుపుచుంటిమేగాని క్రొత్త సిద్ధాంతముల దెచ్చి పెట్టుట లేదనిరి. ఐరోపా ఖండమును ఆసియా ఖండమును కూడ ఇదే సిద్ధాంతము నవలంబింపదగుననియు సూచించిరి. ఐరోపా ఖండమునందలి ప్రాంతముల భవిష్యత్తును ఆ ఖండమునందలి వివిధ జాతుల వారును, ఆసియా ఖండమునందలి ప్రాంతములగురించి ఆ ఖండమునందలి వివిధ జాతులవారును సమావేశమై నిర్ణయించుకొనవలెనని తెలుపుచు, వాటికికూడ 'మన్రో' సిద్ధాంతమును వ్యాపింపజేయుట కంగీకరించిరి.

సంయుక్త రాష్ట్రములు, పశ్చిమార్ధ గోళమునకు సంబంధించినంతవరకు పై విధమగు సిద్ధాంతమును ప్రకటించుటకిది క్రొత్తగాదు. అమెరికా ఖండ ప్రాంతముల వ్యవహారములలో, ఇతరులు జోక్యము గల్గించుకొనరాదనియు, ఆ ప్రాంతముల కరుదెంచి ఇతరులు యుద్ధముల సాగింపరాదనియు, ఆక్రమింపరాదనియు 1820 సంవత్సరమున మన్రో అధ్యక్షుడొక సిద్ధాంతమును ప్రతిపాదించెను. అందుకు విరుద్ధముగ నితరులు జోక్యము గల్గించుకొన జూచునో సంయుక్త రాష్ట్రప్రభుత్వము బలము నుపయోగించి నివారించునని ప్రకటించెను. అప్పటినుండియు సంయుక్త రాష్ట్రముల ప్రభుత్వముపై 'మన్రో' సిద్ధాంతమును అమలుజరుపుచు, అమెరికా ఖండమును విజిగీషుగల ఐరోపా ప్రభుత్వముల బారినుండి కాపాడుకొనుచువచ్చుచున్నది. ఆ సిద్ధాంతము ననుసరించియే ఇటీవల సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము రు- జర్మనీచే ఆక్రమింపబడిన ఫ్రాన్సు, బెల్జియం, హాలండులకు పశ్చిమార్ధ గోళమున గల వలస రాష్ట్రములను వానినుండి ఇతరులు గైకొనుటకు వీలులేదని- జర్మనీకి దెలియజేసెను. కాని సంయుక్తరాష్ట్రప్రభుత్వమువారి వాదమును జర్మని అంగీకరించుటలేదు. అమెరికాఖండమునందలి రాష్ట్రములు ఇతరఖండముల వ్యవహారములలో జోక్యము కలిగించుకొనకుండ నున్నంతకాలమే, అమెరికా యెడల మన్రోసిద్ధాంతము గౌరవింపబడునని యు, ఆ రాష్ట్రములు ఇతర ఖండముల వ్యవహారములలో జోక్యము గల్గించుకొనుటతో నా సిద్ధాంతమును మన్నింపదగు పరిస్థితులు తొలగిపోయినవనియు జర్మనులు దెలియజేసిరి. ఇట్లనుటలో జర్మను ప్రభుత్వము—బహుశా, సంయుక్త రాష్ట్రములు గత మహాసంగ్రామమున జర్మనీపై యుద్ధమున జేరుటను, నేడు కెనడా నూడ జర్మనీపై యుద్ధమును ప్రకటించి సాగించుచుంటను ఉద్దేశించి యుండవచ్చును. ఈ విషయమై ఉభయ ప్రభుత్వములకును ఏ కీ భావము కుదురక పోవుట జూడ, మన్రో సిద్ధాంతమును ఉల్లంఘించుటకు జర్మనీ కృతనిశ్చయమై యున్నటుల స్పష్టమగును.

మన్రోసిద్ధాంతమును గురించి సంయుక్తరాష్ట్రప్రభుత్వముల అభిప్రాయ మెటులున్నను, ఎర్లీగారు గావించిన సూచనలు, శాశ్వతమగు ప్రపంచశాంతి చేకూర్చగలవని చెప్పుటకు వీలు లేదు. ప్రస్తుతయుద్ధములో నోడిపోవు ప్రభుత్వముల క్రిందనున్న పరిపాలిత రాష్ట్రములగురించియే వీరు నుడివిరిగాని, మిగిలిన పరాధీనజాతులగురించి వీరు తలపెట్టలేదు. పోనీ, ఈ పరిపాలిత రాష్ట్రములగురించియైనా, వానిభవిష్యత్తును, ఆయాఖండములయందలి జాతులు నిర్ణయింపవలెననిరేగాని, వానికి స్వయంనిర్ణయాధికారమొసగు విషయమును దలపెట్టలేదు. వానిని "మాంజేటరీ"లుగనో తిరిగి అసలు యజమానులకు అప్పగించు తలంపుతో ఎవరి సంరక్షకత్వముక్రిందనో యుంచదగు నని రేగాని స్వపరిపాలితముగ నొనర్పవలెనను సూచన గనుపింపదు. ఇట్టి స్థితిలో జర్మనులు సంయుక్తరాష్ట్రప్రభుత్వముల సూచనలను — కాము ఖడ్గబలముచే సాధించిన ఫలమును యుక్తివాదముచే పంగొట్టు ప్రయత్నముగ భావించుటకుగూడ అవకాశము గలదు. సంయుక్త రాష్ట్రముల సూచన బలవంతములగు నామ్రాజ్య దేశములకు లాభకరమగునేగాని, జాతీయస్వాతంత్ర్యమునకు పోరాడుచున్న జాతులకు సహాయకము గాజాలదు. ఎర్లీగారు ప్రకటనవలన — ఆసియా ఖండమున జపాను ఆశించుచున్న ఆధిపత్యమే సిద్ధించును. ప్రపంచమున కొన్ని జాతులు పశుబలముచే ఇతర జాతులపై ఆధిపత్యము వహించి యుండునంతకాలము ప్రపంచమున శాంతియుండదు. సంగ్రామములు సాగుచునే యుండును ఈ విషయమును గమనించి, సంయుక్త రాష్ట్ర ప్రభుత్వము — త్రుంపవట్టిన పాత 'మన్రో' సిద్ధాంతమునుపట్టుకొని ప్రాకులాడక, "ప్రతిజాతికి స్వయంనిర్ణయాధికారము—ప్రతిజాతి యొక్క స్వాతంత్ర్యమునకు సమష్టి రక్షణ" సిద్ధాంతముల నవలంబించి, ప్రపంచమున శాంతిస్థాపనకు సుస్థిరమగు పునాదుల నిర్మించుటకు ప్రయత్నించెదరు గాక!

కాంగ్రెసు నిశ్చయము

కాంగ్రెసు వర్కింగుకమిటీ ఢిల్లీలో అయిదు రోజులు చర్చలు జరిపి అదివరలో 1930 సం॥ లో లాహోరునందు చేసిన సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమునే ధ్రువపరచెను. భారత సంపూర్ణ స్వాతంత్ర్య వాంఛితమును వెంటనే నెఱవేరు చేయవలెననికోరెను. స్వతంత్రభారతదేశమే రక్షణ మార్గములసహాయము జేయగలదనియు నుడువుచేసెను. తదనుకూలముగ కేంద్రమునందు తాత్కాలికముగనైనను జాతీయ ప్రభుత్వ నిర్మాణమును జేయవలెననియు, రాష్ట్రములందును తదనుకూల ప్రభుత్వము లేర్పడవలెననియు గోరిరి.

ఈ పథముగ కాంగ్రెసు వర్కింగు కమిటీ ఒక కార్యసాధన మార్గమును జూపెను. జాతీయప్రభుత్వనిర్మాణమును నూతనాంశముగ్గ దెల్పెను. సంపూర్ణ స్వాతంత్ర్యము నంగీకరించిన యెడల యితర స్వతంత్ర దేశములతో బాటు స్వేచ్ఛగ నీ యుద్ధసమయమున పటుతర మార్గముల ఆత్మరక్షణ జేసుకొనవచ్చునని తలంచెను. అందుచేత వర్కింగు కమిటీ కోరిన వాంఛితములను బ్రిటను సఫలము చేసిన యెడల దేశరక్షణకు జేయు నిర్మాణ ప్రయత్నములందు సంపూర్ణ సహకారము జేయునటుల వ్యక్తము జేసినది.

దేశరక్షణము విషయమై యీ దేశమున నాందోళనపడుచున్న యితర పక్షములవారు సైతము కాంగ్రెసు తీర్మానోద్దేశముతో నేకీభవించెదరనియేతలంచెదము. సర్ సికిందరు హాయతుఖానుగారు మొన్న పత్రికాప్రతినిధుతోనంభాషించుచు జాతీయప్రభుత్వ నిర్మాణమునందు కేంద్రమున వివిధపక్షముల ప్రతినిధులుండవలెననే అభిప్రాయమునే తెల్పిరి ఒక వేళ కార్యనిర్వాహక వర్గమును విస్తరింపజేసినను అనధికార సభ్యుల ప్రాబల్యమును గలుగజేయుచు ఆర్థిక రక్షణాంశముల వీరికిచ్చిన జాలునని. అందుచేత వారైనను కేవలము కార్యనిర్వాహకవర్గ విస్తరణముతో దృప్తిజెందరని తెలుచున్నది. జాతీయ ప్రభుత్వ నిర్మాణవిషయమున కాంగ్రెసు దెల్పిన అభిప్రాయమునే వారు చాలవరకు అనుసరించుచున్నారు. అయితే వారు గాని యితర పక్షముల వారు గాని ముందుగా భారత స్వాతంత్ర్యప్రకటన చేసి తదనుకూలముగ కేంద్రమునందును రాష్ట్రములలోను జాతీయప్రభుత్వ నిర్మాణమును యేర్పరుపవలెనను మరతు నంతట్టు దలతో వీక్షింపకపోవచ్చును. అదియను జాతీయ ప్రభుత్వ నిర్మాణమున న్నిపక్షములును నుండుటకు వెంటప్రభుత్వం వారి ఉద్యోగిని పంపించవలసిందిగా కోరినా ప్రభుత్వవారు వల్లకాదన్నారు. ఇప్పుడీగాయబొగాని కేమంటారో! వీరిద్దరు గూడా సెంట్రలు అసెంబ్లీసభ్యులు గాబట్టి ఆక్షేపణ యేమిన్నీ ఉండనక్కరలేదు. అయినా భారతదేశ రక్షణాలకి దౌర్జన్యపద్ధతు లవలంబిస్తానన్న కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానం యేమున్నా అడ్డం వస్తుందేమో!

* * *

సర్వకాలం దౌర్జన్యాన్నే మిత్ర పనిచేస్తున్న దేశాలుగూడా రాయబారాలతో సంధి మంతనాలతో యున్నిన్ని చిక్కుసమస్యలన్నా పరిష్కరించుకోవచ్చునని నమ్మినప్పుడు అహింస సాధారణముగా ఆలంబించే కాంగ్రెసు యిప్పుడు తత్ప్రతికూలమార్గాల బోతుదని సందేహించక్కరలేదు అసలు ఆ కొండజాతులవారి పరిస్థితి యేమిటో తెలుసుకోటమే యీ రాయబారుల పని. అక్కడ మతసమస్యగాని, రాజకీయసమస్యగాని యేమిలేదు. దారిద్ర్యమే వారి చర్యలకు కారణం. ఏదైనా సమస్యమిటో తెలుసుకోటానికి వీరికి సర్వవిధాలా అవకాశాలను ప్రభుత్వంవారు కలుగజేస్తే ఉభయత్రా మంచిది.

* * * *

ముస్లింలీగు, జిన్నాధోరణి యేమైనంగాని బెంగాలు ప్రధాని ఫజలులుకాదు, పంజాబు ప్రధాని సర్ సికిందరుహాయతుఖాను యీ సమయంలో స్వతంత్రంగా పనిచేయుటం చాలా గొప్ప విషయం. నిన్న సర్ సికిందరుహాయతుఖాను వర్కింగుకమిటీ జరిగే సమయంలో వచ్చి 10 నిమిషాలున్నారట. ఫలితమేమైనా కాంగ్రెసు ముస్లిం లీగు కలిసి పనిచేయాలని ఆకాంక్ష కనబడుతున్నది హిందూ ముస్లిం సమస్యను పరిష్కరించుకోవాలె నన్నభావం బాగా యేర్పడ్డది. ఇది మన దేశం, మనమంతా భారతీయులు మనకొనేవారికి అటువంటిభావాలు కలగటంలో ఆశ్చర్యంలేదు. రాష్ట్రాలను పాలించే అధికారులై ఒకప్పుడు ముస్లింలీగుతో యేకమైనవారు యిప్పుడు ముందువచ్చి కార్యసాధనమార్గం ఆలోచించడం బాగుంది కాంగ్రెసుతో పూర్తిగా యేకీభవిస్తే మరీ బాగుంటుంది. అప్పుడే జాతీయత సంపూర్ణంగా వ్యక్తమవుతుంది.

చైనా యుద్ధము

చైనా-జపాను సంగ్రామము ప్రారంభమై నిన్నటికి మూడు సంవత్సరములైంది. ఉభయ పక్షములును ఇంకను విజయవాంఛను ఏమాత్రమును వదలక దారుణముగ పోరాడుచున్నవి. లక్షలకొలది చైనీయులును, జపానీయులును రణరంగము ప్రతిదినము మరణించుచున్నారు. ఈ సంగ్రామము ఎన్నడు ముగియునో ప్రాచ్య దేశములకు దపుడు శాంతి నెలకొనునో ఇదమిత్థము బొడగట్టుటలేదు. జపాను అలసిపోవుచున్నదనియు జపాను సైన్యములు చైనాభూమినుండి పూర్తిగవెళ్లి పోవువరకు చైనీయులు ఖడ్గమును క్రిందపెట్టరని చైనాజాతీయ ప్రభుత్వనాయకుడగు చాంగ్ కైషేకు సంగ్రామ జాతీయ వార్షికోత్సవ సందర్భమున ప్రపంచమున కంపిన విజయసందేశము చైనీయుల దృఢనిశ్చయమిప్పటికి ఏమాత్రమును చలింపలేదను విషయమును స్పష్టపరచుచున్నది.

నిన్నటితోముగిసిన మూడవ వత్సరమున జపాను సైన్యములు చైనాయందు యెక్కువ భూభాగము నాక్రమింపజాలక పోయినను, తాము అక్రమించియున్న స్థానమును సుస్థిరముగ్గ కొనుటకు ప్రయత్నించెను దేశమునందలి సైనికసంపత్తి నుపయోగించి ఆర్థికస్థితిని అభివృద్ధి పరచుకొనుటకు పెద్ద పారిశ్రామికసంస్థల నెలకొల్పిరి. హాంగ్‌చంగ్ చైగారి ఆధిపత్యమున జపాను ఆక్రమిత ప్రాంతమున, నొక కేంద్ర ప్రభుత్వమును నెలకొల్పి చైనీయులలో చీలికను కల్పించి, కొందరి బాకర్షించుటకు ప్రయత్నించిరి. కాని ఈప్రయత్నము లేమాత్రమును ఫలప్రదములు కాలేదు. చైనీయులు దరుగుప్పు పెద్దపోరాటములకు దిగలేదు. కాని, ఆక్రమిత ప్రాంతములో ప్రవేశించి ఆకస్మికముగ జపానుసైన్యములపై బడి చెల్లాచెదరు గావించుచు వచ్చిరి. అక్కడక్కడ జరిగిన పెద్దపోరాటములలోగూడ అధిక జపానష్టముతో ఒకమారు వారు, మరియొకమారు చీనీయు విజయమాదుచు వచ్చిరేగాని అధికతమగు నూతన ఆయుధసంపత్తిగల జపానుసైన్యములకు నిలువలేక విజయముల బడయజాలకపోయెను.

జపానుపా రీవత్సరమున చాంగ్ కైషేక్ సేనానిపై పెద్దవిజయములు సాధింపజాలక పోయినను, చెప్పుకట్టణముల నన్నిటిని ఆక్రమించి సముద్రమార్గమున చైనాసైన్యములకు ఆయుధముల సప్లయిలు అందకుండచేయుటకు ప్రయత్నించిరి ఇందుచే చైనీయులు ఆయుధములసప్లయికొరకు నాయుధ్యదిక్కుగా రష్యామండియను, పశ్చిమ పరిహద్దునుండ బర్మాతో నూతనముగ నిర్మింపబడిన రోడ్డుమీదుగను, ఇండో-చైనా మీదుగ రైలుమార్గమునను మాత్రమే పూర్తిగ ఆధారపడవలసి వచ్చెను. ఇటీవల ఐరోపా మహాసంగ్రామ సంఘటనల వలన ఫ్రాంసు-జపాను బెదరి పులకు లొంగి ఇండో-చైనా మార్గమును బిగించివేసెను. బర్మామార్గమునుగూడ ఆటలనే మూసివేయవలెనని బ్రిటను జపాను బెదరించుచున్నది ఈ ప్రయత్నములు ఫలవంతము లగుచో చైనా సైన్యములు ఇక ఒక్క రష్యాపై పూర్తిగ నాధారపడవలసియుండును జపాను బెదరింపులకు లొంగవలదని బ్రిటనుకును సంయుక్తరాష్ట్రప్రభుత్వమునకును చాంగ్ కేషాని నిన్న గానించిన విజ్ఞప్తి ఉపేక్షింపబడునని భావించుటకు వీలులేదు. ఆసియాఖండమున జపాను దురాక్రమణల నరికట్టుటకు చైనాకు ఆయుధముల సప్లయిని పాగించుటకంటె అనుకూలమగు పద్ధతి యుండెను. ఈమూడువత్సరములలోను చాంగ్ కేషాని లక్షలకొలది సుశిక్షితమగు సైన్యముల సిద్ధమొర్చియు చెను. ఇపుడు ఆయుధముల సప్లయి నాపుచో ఆసైన్యము లేమియు జేయజాలవు. చైనా స్వాతంత్ర్యమును, బ్రిటను, అమెరికాదేశములు చేకులాని కూలద్రోసినవగును.

వ్యాఖ్యలు—విమర్శలు

పరిహద్దు సమస్యను కాంగ్రెసు శాంతమార్గాలతో పరిష్కరించుకోవలెనని సంకల్పించుకొన్నది. ఆ కొండజాతులవారితో ఉన్న తగాదా లేవో సమరసంగా మంచిమాటలతో తేల్చుకుంటే ప్రక్కనున్నవారితో మిత్రభావంతో ఉండవచ్చునని అభిప్రాయము కలిగింది అనుకో కాంగ్రెసు వర్కింగుకమిటీ వదిలిపెట్టిపోయి అక్కడి పరిస్థితులను తెలుసుకోటానికి బూలాభాయి దేశాయి గారిని, అసఫాలీగారిని రాయబారంగా పంపాలని తీర్మానించింది.

* * *

పరిహద్దురాష్ట్రకాంగ్రెసుసంఘం ఒకరాయబారాన్ని పంపిద్దామనుకుంటే వెంటప్రభుత్వం వారి ఉద్యోగిని పంపించవలసిందిగా కోరినా ప్రభుత్వవారు వల్లకాదన్నారు. ఇప్పుడీగాయబొగాని కేమంటారో! వీరిద్దరు గూడా సెంట్రలు అసెంబ్లీసభ్యులు గాబట్టి ఆక్షేపణ యేమిన్నీ ఉండనక్కరలేదు. అయినా భారతదేశ రక్షణాలకి దౌర్జన్యపద్ధతు లవలంబిస్తానన్న కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానం యేమున్నా అడ్డం వస్తుందేమో!

* * *

సర్వకాలం దౌర్జన్యాన్నే మిత్ర పనిచేస్తున్న దేశాలుగూడా రాయబారాలతో సంధి మంతనాలతో యున్నిన్ని చిక్కుసమస్యలన్నా పరిష్కరించుకోవచ్చునని నమ్మినప్పుడు అహింస సాధారణముగా ఆలంబించే కాంగ్రెసు యిప్పుడు తత్ప్రతికూలమార్గాల బోతుదని సందేహించక్కరలేదు అసలు ఆ కొండజాతులవారి పరిస్థితి యేమిటో తెలుసుకోటమే యీ రాయబారుల పని. అక్కడ మతసమస్యగాని, రాజకీయసమస్యగాని యేమిలేదు. దారిద్ర్యమే వారి చర్యలకు కారణం. ఏదైనా సమస్యమిటో తెలుసుకోటానికి వీరికి సర్వవిధాలా అవకాశాలను ప్రభుత్వంవారు కలుగజేస్తే ఉభయత్రా మంచిది.

* * * *

ముస్లింలీగు, జిన్నాధోరణి యేమైనంగాని బెంగాలు ప్రధాని ఫజలులుకాదు, పంజాబు ప్రధాని సర్ సికిందరుహాయతుఖాను యీ సమయంలో స్వతంత్రంగా పనిచేయుటం చాలా గొప్ప విషయం. నిన్న సర్ సికిందరుహాయతుఖాను వర్కింగుకమిటీ జరిగే సమయంలో వచ్చి 10 నిమిషాలున్నారట. ఫలితమేమైనా కాంగ్రెసు ముస్లిం లీగు కలిసి పనిచేయాలని ఆకాంక్ష కనబడుతున్నది హిందూ ముస్లిం సమస్యను పరిష్కరించుకోవాలె నన్నభావం బాగా యేర్పడ్డది. ఇది మన దేశం, మనమంతా భారతీయులు మనకొనేవారికి అటువంటిభావాలు కలగటంలో ఆశ్చర్యంలేదు. రాష్ట్రాలను పాలించే అధికారులై ఒకప్పుడు ముస్లింలీగుతో యేకమైనవారు యిప్పుడు ముందువచ్చి కార్యసాధనమార్గం ఆలోచించడం బాగుంది కాంగ్రెసుతో పూర్తిగా యేకీభవిస్తే మరీ బాగుంటుంది. అప్పుడే జాతీయత సంపూర్ణంగా వ్యక్తమవుతుంది.

ఖాక్సారుల శాసనోల్లంఘన చర్యలు

జిన్నా నలహాప్రకారము
27 వ తేదీవరకు ఆపుట

కలకత్తా, జూలై 7:—

ఖాక్సారుల తిరుగుబాటు తాము పంజాబు ప్రభుత్వముతో రాయబారములు జరుపుటకు వీలు కలిగించు నిమిత్తము కాశనోల్లంఘనను ఆపవలసిందని జిన్నాగారిచ్చిన సలహాప్రకారము ఖాక్సా ఉద్యమమునకు ప్రస్తుతము నాయకులను మహ్మద్ ఇస్మాయిల్‌గారు కాపాడోల్లంఘన చర్యలు 27 వ తేదివరకు ఆపివేయవలసినదని తమవారికి ఉత్తరువు చేసిరి. ఈ సంగతి జిన్నాగారికి తంతిరూపకముగా తెలియబరిచిరి. (ఆ. ప్రె)

బెర్లిన్‌లో మూనె ఉగ్రాణం తగులబెట్టుట

జర్మను సరఫరానావలను టార్పెడో చేయుట

బ్రిటిషు జలాంతర్గాము విమానముల చర్యలు

(రూటరు)

లండను, జూలై 7:—

జర్మనీకి నార్వేకు సముద్రంమీద జరుగుచున్న రాకపోకలలో అల్లరిచేయుచూ, నష్టములు కల్గించుచూ మన విమానములు పనిచేస్తున్నవి. ఆయుధములతో కూడిన ట్రాలరు, విమానముల రక్షణక్రింద సరఫరానావలకొన్నాయిని ఒకదానిని జలాంతర్గామి స్మాపరు మూడు రెండు నావలకు టార్పెడో దెబ్బలు తగిలించి, కొన్నాయిలోను తక్కిన నావలు చెదరిపోయి, ఒక జలస్థానములో ఆశ్రయము పొందడానికి వీలుకాకుండా పరుగెత్తిపోయినాయి.

తిన్నాత స్మాపరు రక్షితమైన మరొక పెద్ద కొన్నాయిని మూడు నావలను టార్పెడోలలో జయప్రదంగా కట్టివేసి.—అని అడ్మిరాల్టీ ప్రకటన తెలుపుచున్నది.

బెర్లిన్‌లోని మూనె ఉగ్రాణమును తగులబెట్టుట

అడ్మిరాల్టీ ప్రకటన ఒకటి ఇట్లు తెలుపుచున్నది:—

"ఇవాళ వేకువన నాకాదళమునకు చెందిన విమానములు జర్మనీయందు బెర్లిన్‌లోని జర్మను మూనె ఉగ్రాణములకు చాలా నష్టము కలిగినది. మూనెటాంకులు, మూనెనావపై క్రిందికి దిగి విమానములు బాంబులను వేసినవి. భూమినుండి ఫిరంగులు గట్టిగా పనిచేస్తున్నప్పటికిన్నీ, బాంబులు తగిలేవరకు వేయబడినవి. మన విమానములు వనకు మరలినప్పటికి, మూనెటాంకులు మండుచుండినవి. మండుచుండిన మూనెనుండి దిట్టంగా నల్లపొగ వ్యాపించినందున ఆ భాగమంతా మాటుపడియుండినది. మన విమానములన్నీ భద్రంగా తిరిగి వచ్చినవి."

47 మంది మరణించుట

మెక్సికోసిటీ, జూలై 8:—

అధ్యక్షుని ఎన్నికలో జరిగిన హత్యక్షుభలను ఆ ఖరుకు లెక్కింపగా, మొత్తానికి ప్లబికు పండంతటా చేర్చి 47 మంది మరణించినారని తేలినది. నగర ముఖ్యభాగములో మరఫిరంగుల ప్రయోగంవల్ల 6 మంది మరణించి, 17 మంది గాయపడినతర్వాత అధ్యక్షుడు కౌడ్లెనాసే స్వయంగావెళ్లి మరి పోరాటము జరుగకుండ ఆపినాడు. పారిపోవుచుండిన గుంపులలో ఆతడు నెట్టుకొనిపోయి కత్తునాయకులను చేరి, వారిని జాతిపరచెను.

స్టాకుహాంలో పెద్ద అగ్నిప్రమాదము

మందుగుండ్లున్నచోట జరిగినదట

లండను, జూలై 7:—

స్టాకుహాంలో బారకాసు జిల్లా అనబడి, పెద్ద మందుగుండు సామగ్రి గుట్టలు ఉండే ప్రదేశములో పెద్ద అగ్నిప్రమాదము జరిగినదని స్వీడ్సు రేడియో తెలుపుచున్నది.

షాంబర్ హత్యచేయబడుట

సిరియను నాయకుని దుర్మరణము

డమాస్కసు, జూలై 7:—

సిరియను నాయకుడు షాంబర్ హత్యచేయబడినాడు. ఆతని దుర్మరణము ప్రజలకు చాలా బాధ కలిగించినది. (రూటరు)

జూన్ మాసములో విమానోత్పత్తి

గతసాలుకు రెండింతలుగ నుండుట

(రూటరు)

లండను, జూలై 8:—

గత సంవత్సరం జూనులోకన్న ఈసాలు జూన్‌మాసములో విమానోత్పత్తి రెండింతలకంటె ఎక్కువగానున్నదని బ్రిటిషు ప్రభువుగారొక ప్రకటన చేసారు

ఇంజనులనుకూడ రెండింతలకంటె ఎక్కువ తయారుచేసాము. అందువల్ల నిలవసరకు హెచ్చినది. అమెరికానుండి ఇక్కడికి వచ్చేవిమానములు మనదళమును చాలావరకు బలపరచుచున్నవి. ఇప్పుడున్న రీతిగనే సముద్రములు మనకు నిరాటంకముగా నున్నచో, అమెరికానౌకలు తెచ్చుసరుకు మనకు ఇంకా నిజముగా విలువగా నుండును.

యుద్ధనౌకలు తయారుచేయవలసినదని ఉత్తరువులిచ్చిన విమానములనిమిత్త 100 కోట్ల డాలర్లకు మించియున్నవి. 5 కోట్ల డాలర్లకు పైగా విమానములను భాగములను మనము కెనడాలో కొంటిమి అక్కడకొన్నిరకాలు ఎక్కువగా దొరికినవి "ఇవన్నీ యథార్థమైన ఫలితములు సంగతులు లెక్కలుపుస్తకాలు కూడ మంత్రి తెలుపుతాయి. మన ఉత్పత్తితో తృప్తిజెందడానికి నుండు ఇంకా చాలా చేయవలసియున్నది" అని ప్రభువు బ్రూపుప్రభువుగారు తెలుపుచున్నారు.

ఫ్రెంచి కాలనీలు

అంగబలము అర్థబలము

హాస్యోక్తి

ఫ్రాన్సు యుద్ధం చేయడం మానివేసింది. కాని ఫ్రాన్సుయొక్క కాలనీల మాట ఏమిటి? ఫ్రెంచి కాలనీలలోని ప్రజలు తాము జర్మనులను ఎదిరించి ఇంకను పోరాడుచుండునుగదే ఫ్రెంచి ప్రెసిడెంటు అగు లీబ్రూను గారికి తంతివార్తలను పంపుచున్నారు. ఫ్రెంచి కాలనీలను జర్మనులు వశపరచుకొనుటకు గాని, ఇటాలియనులు వశపరచుకొనుటకు గాని ఫ్రాన్సు ప్రభుత్వం సమ్మతించినంత మాత్రాన ప్రయోజనంలేదు. ఆ ఫ్రెంచికాలనీలుకూడా సమ్మతించవలెను. ఆ కాలనీలు జర్మనీకి ఇటలీకి వశము కాకుండా ఎదిరంపమన్న బ్రిటిషువారి బలమునకూడా ఇటలీయును జర్మనీయును గ్రహించవలెను.

ఫ్రెంచి కాలనీల వైశాల్యం విస్తీర్ణం 42,65,188 చదరపుమైళ్లు. అమెరికా సంయుక్తరాష్ట్రముల వైశాల్యంకంటెను ఇది ఎక్కువ. ఫ్రాన్సుప్రభుత్వంవారు ఫ్రెంచి కాలనీలలో వ్యవహారమంత్రి పలహోల్తో ఆ కాలనీలను పరిపాలించునున్నారు. ప్రతి ఫ్రెంచి కాలనీయున్ను ఫ్రాన్సులోని పార్లమెంటుయొక్క ఎగువసభకు దిగువసభకు ఒక్కొక్క ప్రతినిధిని ఎన్నుకొని పంపవలెను.

ఫ్రెంచి సామ్రాజ్యం ప్రపంచములోని సామ్రాజ్యములలో కెల్ల రెండవది. ఫ్రెంచి సామ్రాజ్యం పేరు చెప్పగానే ఫ్రెంచివారికి ఆఫ్రికాలోగల రాజ్యమే ముఖ్యంగా స్ఫురణకు వచ్చును.

వర్సెల్సు సంధిపత్రము ప్రకారంగా ఫ్రాన్సుకు జెర్మనీ మాండేటరీ రాజ్యాలు గాక, ఫ్రెంచివారికిగల రాజ్యాల విస్తీర్ణం పైన చెప్పబడినది. ఆఫ్రికాలోని మొరాక్కో ఫ్రెంచివారి సంరక్షిత రాజ్యంగా ఉంది. ఇది 2 లక్షల చదరపు మైళ్లు గలదు.

ఇదికూడ పై నెరకి విస్తీర్ణం చేర్చలేదు. ఫ్రాన్సుకుగల కాలనీలలో సుప్రాతికవంతు వైశాల్యభాగం పుష్ట మండలంలో ఉన్నది.

ఆఫ్రికాలోని సహారా ఎడారి చాలావరకు అంతా ఫ్రెంచివారిదే. ఇది పరుగుమాను ప్రయోజనంలేనిది అనే దురూహ పోయింది. యీ ఎడారిలో పాతాళ గంగ లభ్రంచేచోట్లు కలవు. వీటిని త్రవ్వించవచ్చునని ఫ్రెంచి యింజనీర్లు ప్లానులు వేసిరి ఇచటి ప్రజలు చాలా యుద్ధ ప్రియులనియు ఫ్రెంచివారు వీరిని హింసించి బెదరించి, లోబరచుకొనుచున్నారనియు సినిమా ఫిల్ములలో చూపబడుచున్న కల్పిత విషయములను బట్టి అనుకొనుచున్నారు.

రోమను సామ్రాజ్యంలో చేరిన ప్రజలు పరిపాలింపబడినటుగానే ఫ్రెంచి సామ్రాజ్యంలో చేరిన ప్రజలుకూడా పరిపాలించబడుచున్నారు.

పెద్దగోడ్లు వగైరా పౌకర్యములు ఫ్రెంచి ఇంజనీర్లచే నిర్మింపబడెను. ఫ్రెంచి కాలనీలలోని 6,30,00,000 ప్రజలు ఫ్రెంచివారి ప్రభుత్వం క్రింద సుఖస్తున్నారు. మొరాక్కోలో 60 లక్షలమంది ఫ్రెంచి రక్షణలో ఉన్నారు.

సహారా ఎడారిలోనికి 2,250 మైళ్లమార్గం ఒక రైలుమార్గం వేయుటకు ఒక స్కీము తయారు చేయబడెను. ఒంటెల రవాణాదారులకు జంక్షనుగా ఉన్న ఒక ప్రదేశంవరకు ఆ రైలుమార్గం పోగలదు. ఇందువల్ల, ఫ్రాన్సు నుండి 5 రోజులలో ఉత్తర ఆఫ్రికా పశ్చిమభాగానికి పోవచ్చును. ఈ రైలుమార్గంమీదుగా వున్నిసూంసం, ప్రత్తి, సుగంధద్రవ్యాలు రవాణా కొనగలవు

ఆల్జీరియా గోధుమ పంట గల ప్రాంతం. ఇచటి పాతాళగంగబావులను చాలా తీయించియున్నారు. చాలాప్రాంతములు సాగు అయినది. ఫ్రెంచి డాక్టర్లుకూడా ఆయా ప్రాంతాలలోని వ్యాధులను రూపుమాపుచున్నారు.

ఫ్రెంచివారివలన మనకాస్కరు అనుదీవినుండి చర్మములు, బంగారు, బియ్యం, సన్నబియ్యం కాఫీ రవాణా అగుచున్నది.

ఫ్రెంచి ఇండో-చైనా నుండి రబ్బరు, బియ్యం కొయ్యధాన్యాలు, పూరవేసిన చేపలు, చమురులు, కలప కోళ్లు, లోహాలు ఎగుమతి యగుచున్నవి.

ఫ్రెంచినేగాని యను జనరలు గారివాగారు సెనెగాలులోను మడగాస్కరులోను చాలా సమర్థంగా సమర్థతతో పరిపాలించి మంచి పేరుపొందారు. ఆయన సమకాలికులను లాటీగారు మొరాక్కో ప్రజలచే ప్రియమానులుగా గౌరవింపబడుచున్నారు.

ఫ్రాన్సు తన కాలనీలను పరిపాలించుటలో సర్వమానవ సమత్వ సౌభ్రాతృత్వ స్వాతంత్ర్య సూత్రములను శ్రద్ధగా పరిగణించెను.

ఇరానులో వయోజనులకు నిర్బంధవిద్య

లక్ష 50 వేలమంది చదువుచుండుట

టెహెరాన్, జూలై 7:—

ఇరానులో ప్రతి సంవత్సరం నిర్బంధ వయోజన విద్యాపద్ధతి ప్రకారము 10 వేల ముదలు 15 వేలవరకు విద్యార్థులు ప్రాథమిక పరీక్షలలో ఉత్తీర్ణులగుచున్నారు. ఇప్పుడు దేశమంతటా 34 రాత్రి పాఠశాలలున్నవి అందులో 1,44,991 మంది విద్యార్థులు చదువుచున్నారు. నిర్బంధ వయోజన విద్యకు రాత్రి పాఠశాలలు 1935 లో ప్రారంభింపబడినవి. (రూటరు)

ఇంగ్లాండులో విమానయుద్ధం

రెండు, మూడు శత్రు విమానములు కూల్చబడుట

జర్మను బాంబర్లు కొన్ని ఇతరచోట్ల నష్టమగుట

(రూటరు)

లండను, జూలై 8:—

నిన్న సాయంత్రం ఇంగ్లాండు ఆగ్నేయకోస్తా మీదుగ బ్రిటిషుపోరాట విమానములును, జర్మను పోరాట విమానములును యుద్ధము జరిగినది. "సుక్కలిఫోట్లాట" బలే అనేక విమానములు అనేకమారులు జరిగిన పోరాటములు మాత్రమే సాల్గన్నవి కనీసం రెండు శత్రువిమానములైన మండుతూ కూలిపోయినవి. ఒకటి సముద్రములో పడినది. భూభాగముపైన కూడా విమానయుద్ధము జరిగినది. ఒక విమానమునకు మరఫిరంగి గుండ్లు వర్షమువలెగిలి పండుతూ ఒకపొలములో పడులను కోస్తాపండే చూస్తుండినవారు చెప్పినారు. జర్మను బాంబర్లను, వాటిరక్షణగా నుండిన మెస్సర్‌స్మిట్ పోరాట విమానములను స్పిట్‌ఫైరులు డీకొన్నప్పుడు యుద్ధము జరిగినది. అది జరుగుచుండినప్పుడు బ్రిటిషు, జర్మను పోరాటవిమానములు చిన్న కొండలమీదుగా తక్కువ ఎత్తున ఎగురుచుండినవి.

రూటరు విలేఖరి వర్ణన

వందలాది ఇతర ప్రేక్షకులతోపాటు యుద్ధమునంతా చూచిన రూటరు విలేఖరి, కోస్తాపైగుండులు గుండులుగా అనేక విమానములు వచ్చుటను తాను చూచితినని తెలుపుచున్నాడు. ఆ దాడివిమానములు బాంబులను వేసినవి. వాటి వేలుడువల్ల నేల వణికిపోయినది. బరువు ఫిరంగులు పడిపడిగా అగ్నిపర్వము కురిపించినవి. ఒకటేవరసన మెరుపులాగు వెలుతురు కనిపించినది. కొద్ది విరామములో, మరఫిరంగుల శబ్దము వినబడినది. ఒకక్షణము తర్వాత పెద్దవెలుతురు ఆకాశంనుండి సముద్రంలో పడినట్లు కనిపించినది. మరియొకటి నిమిషములతర్వాత, మరొక పెద్దవెలుతురు కనిపించి, అదేవిధంగ మాయమైనట్లుండెను. బ్రిటిషు పోరాటవిమానములు యుద్ధం జరిగినచోటికి పోవుచుండగా కనపడినవి. బాంబులు పడినతర్వాత కొన్నివిమానములు భూమిపైపుకు మళ్ళి, ప్రేక్షకులకు పైనవే తిరుగుతూ, దిగుతూ, వెళ్లినవి. విమానములు అతివేగముగ ప్రదక్షిణముగా తిరిగి, దేశములోపలికి వెళ్లిపోయినవి. మధ్యధ్యన విమానములు ఒకదానిపై నొకటి మరఫిరంగులు ప్రేల్చుచూ యుద్ధము సాగించినవి ఒక జర్మనుపోరాట విమానము తూర్పువైపుకు వెళ్లిపోయింది. దానిపైన చాలా యెత్తుననుండిన మరొకవిమానము రాయివలె అనేకవేలఅడుగులు కూలినట్లు కనిపించినది. మరఫిరంగులశబ్దము వినిపించినది. ఒకక్షణము జర్మనువిమానము మండిపోతూ ఆకాశమునుండి పడినట్లుండెను. తర్వాత చాలాసేపువరకు బ్రిటిషువిమానములు ఆకాశమంతా వెదుకుతూ ఉండినవి. ఆఖరువిమానము కనబడకపోయేలోపుగ చీకటిపడినది.

శత్రుబాంబరు ఒకటి కూల్చబడుట

లండను, జూలై 7:—

ఇవాళ వేకువ దక్షిణకోస్తాప్రాంతమున శత్రుబాంబరు ఒకటి కూల్చబడినదని విమానమంత్రి వర్గమువారు ప్రకటించుచున్నారు.

మరొక బాంబరును కూల్చుట

"ఇవాళ తూర్పు ఆగ్నేయకోస్తాలో ఒక పట్టణముపైన ఒకవరస బాంబులు పడినప్పుడు కొంత జనసమ్మర్దము కలిగినది. ఆరు బాంబులు పడినవి. ఎక్కువ ఆస్తిటా సమీపమునున్న మైదానములో పడినవి. సైబుతి ప్రాంతకోస్తాను సమీపించిన మూడు శత్రువిమానములను బ్రిటిషు విమానములు తిరిమివేసినవి. స్కాట్లండు ఆగ్నేయ భాగమున ఇవాళ వేకువఒక పొలములో నాలుగు బాంబులుపడి రెండు ఇండ్ల కిటికీలు బ్రద్దలైనవి.

ఛానెలు కోస్తాపైదాడి

మధ్యాహ్నము ఛానెలుకోస్తాదగ్గర మరికొంత సంచలన ముండినది కాని విమానదాడి రక్షక ఏర్పాట్లు చురుకుగా పనిచేసినవి. ముఖ్యమైన దాడి ఏ విమానమరగలేదు, పశ్చిమ దేశంలో బాంబులుపడి కొన్ని యిండ్లు నాశనమైపోయినవి. కొద్దిమంది హతులయిరి. కొద్దిమందికి గాయములయినవి. విమాన ధ్వంసక ఫిరంగులు సాయంత్రం ఒక శత్రుపోరాట విమానమును కూల్చివేసినవి.

డార్నియర్ బాంబర్లు రెండు కూల్చబడుట

ఇవాళ ఛానెల్‌లో రెండు డార్నియరుబాంబర్లను హరికేను పోరాట విమానములు కూల్చినవని విమానమంత్రివర్గమువారు తెలుపుచున్నారు. మరొక డార్నియరు అఖరున కనబడినప్పుడు కష్టాలలో నుండినది. అది మూలస్థానము చేరకుండేయుండవచ్చును.

ఛానెలు మీద పోరాటము

ఈవాళ దక్షిణ కోస్తాలో కూల్చబడిన శత్రు బాంబర్లు కాక ఇంగ్లీషు ఛానెలుమీదుగా బ్రిటిషు పోరాటవిమానములకును అయిదు మెస్సర్‌స్మిట్సు విమానములకును జరిగిన తక్కజట్టీలో రెండు మెస్సర్‌స్మిట్సులు బహుశా కూల్చబడియుండవచ్చును. ఒకదాని యింజనులో నుండి పొగవచ్చుచూ అది సముద్రము వైపుకు పొర్లుచుండెను. మరొకదానికి వెనకభాగమున పొగవస్తూ, అది పోరాటమునుండి పోయినది. దాని ఎత్తు వేగంగా తగ్గుచుండెను. తర్వాత శత్రువిమానజట్టు వెనకకు తిరిగి పోవుటపోయెను. ఈ శత్రువిమానము ఉమ్మడికాలమునకు ముందు తర్వాత అనేకచోట్ల కోస్తాను దాటివచ్చి, తిరిగి వాయుమార్గం దాడి ప్రారంభించినవి. కాని, ప్రత్యేకఫలితం మేమీ ఉన్నట్లు లేదు.

నిన్న సాయంత్రం ఇంగ్లాండు ఆగ్నేయభాగమున ఇంతకు పూర్వమే తెలిపినట్లు మరణించిన ఇద్దరు, గాయపడిన కొందరుగాక, నిన్నటి దాడిలో మరికొందరు మరణించిరని తెలుస్తున్నది.

మూడు శత్రుపోరాటవిమానములు కూల్చబడుట

లండను, జూలై 8:—

నిన్న సాయంత్రం ఆగ్నేయకోస్తాప్రాంతమున బ్రిటిషు పోరాటవిమానములు మూడు శత్రుపోరాట విమానములను కూల్చినవనిన్నీ, మరవిమానమొకటి నష్టమైందనిన్నీ విమానమంత్రివర్గంవారు ప్రకటించుచున్నారు.

హాంప్షైరులోను, వైట్‌ద్వీపములలోను అన్నిబీచీలలోకి సూర్యాస్తమయము మొదలు సూర్యోదయమువరకు ఎవ్వరు గాహూడదని నిషేధింపబడినది. అది మూలస్థానము చేరకుండేయుండవచ్చును.

అమెరికా డిస్ట్రాయరు మునుగుచుండుట

జర్మను జలాంతర్గామి దెబ్బలుతీసినదట

వార్తనిజమును సందేహించుట

(రూటరు)

న్యూయార్కు, జూలై 7:—

తనపై జర్మను జలాంతర్గామి దెబ్బతీసినదని యూనైటెడు స్టేట్సు డిస్ట్రాయరు "బారీ" తెలుపుచున్నది. "జర్మను జలాంతర్గామి కొట్టిన దెబ్బవల్ల నెమ్మదిగా మునుగుచున్నాను" అదు సుభాగంలో, నీళ్లుమారాయి. మూడు ఘంటలనేపు నిలబడియున్నాను." అని ఆ డిస్ట్రాయరు తెలిపినది. ఈ సంగతి స్పానిషు కోస్తాకు 400 మైళ్లమీద మున జరిగినది.

కష్టస్థితిలో లేదట

వాషింగ్టను, జూలై 7:—

డిస్ట్రాయరు "బారీ" తో తాము మాట్లాడుచున్నట్లును, ఆ నావ కష్టస్థితిలో లేదనిన్నీ నౌకాదళశాఖవారు తెలుపుచున్నారు. తాము వినినవార్త నిజమైనదో కాదో అని మెకేరేసియోలో ఈవరికే సంశయపడుచున్నారు.

అధికారవార్త లేదు

"బారీ"ని టార్పెడో చేయుటనుగురించి స్టేటు డిపార్టుమెంటుకు అధికారిక్యా సమాచారము రాలేదు. మొదటి వార్తను మెకే రేడియో అందుకొన్నది.

బ్రిటనునుండి 1700 మంది అమెరికనులు వెళ్లిపోవుట

లండను, జూలై 8:—

గ్రేటు బ్రిటనునుండి స్వదేశానికి వెళ్లుచున్న 1700 మంది అమెరికను పౌరుల నెక్కించుకొనియున్నదట స్టేట్సు ప్రయాణ నావ నిన్న సాయంత్రం గాల్వేనుండి న్యూయార్కుకు బయలుదేరినది.

ఫ్రెంచికోస్తాకు బ్రిటిష్ యుద్ధనావలు రాకూడదు

ఫ్రెంచి ప్రభుత్వపు ఉత్తరువులు

విచీ, జూలై 7:—

ఫ్రెంచికోస్తాకు 20 మైళ్ల దూరములోనికి బ్రిటిష్ యుద్ధనావలును బ్రిటిషు విమానములును రాకూడదనియు వస్తే వాని ఎదిరించి పోరాటము సాగింపబడుననియు ఫ్రాన్సులోని మార్షలు పెటెను ప్రభుత్వము ప్రకటించెను.

(రూటరు)

ఫ్రెంచి ఫ్రాంకు నాణెము మారకంరేటు

డాలరుతో మారకపురేటు నిర్ణయం

లండను, జూలై 7:—

ఫ్రాన్సులోని ఫ్రాంకునాణెమునకు మారకపురేటు ఇంగ్లాండులోని జపాను వాణెముతో ముడిపెట్టబడియుండదనియు, డాలరుతో సంబంధము కలిగియుండునియు జర్మనురేడియోలో ప్రకటింపబడెను. (రూటరు)

2 ఇటలీ యుద్ధనావల నష్టం

3 ఇటలీ విమానాలు పడగొట్టబడెను

లిబియాలో బ్రిటిష్ వశమైన ఇటాలియను ఫిరంగిమోటార్లు

(రూటరు)

కైయిరో, జూలై 7:—

ఈజిప్టులోని ఎడారి ప్రాంతమునకు రూటరు ప్రతినిధి వచ్చి చూచెను. ఇటలీ సేనలు తొలూకు ఆయుధ సామగ్రి కొంత బ్రిటిష్‌వారు పట్టుకొని యుండిరి. ఈ ఆయుధ సామగ్రిని రూటరు ప్రత్యక్షస్వయంగా చూచెను. విమాన విధ్వంసక ఫిరంగులు 60 కంటె హెచ్చుగా కలవు. ఫిరంగి మోటారుగలపై కొట్టివేడి ఫిరంగులు ఇవి శ్రేష్ఠమైన పట్టుకోబడెను. 40 లక్షల వరకు లక్షు ఉపయోగ పడే తుపాకి తోటాలు యుద్ధభూమిలో ఏర్పాటు చేయదగినవి పెలిశోనయంత్రసామగ్రి చాలా ఫిరంగి మోటార్లు కూడా బ్రిటిషువారి వశమయ్యెను. ఇవి లిబియాలో మెర్సామాట్రూహులకు 210 మైళ్లు పడమరగా ఒకచోట పట్టుకోబడెను.

కైయిరో, జూలై 7:—

పడమటివైపు ఎడారిలో బ్రిటిష్ పహరా సేనలు ఇటలీసేనలుండుప్రాంతంలో బార్డియాకు నుకాపుజ్జోకు నుమధ్యముండుకుచోచ్చుకొనిపోగల్లెను. కస్సాలాస్థి జూలై 4 తేదీని ఇటాలియనుల తొలూకు 4 చిన్న ఫిరంగిమోటార్లు 2 విమానాలు, 300 మంది సోల్జర్లు పట్టుకోబడిరి.

కైయిరో, జూలై 7:—

బ్రిటిష్‌విమానాలు టోబ్రూకుకేవుమీదకు జూలై 5 తేదీని దండెత్తివెళ్లెను. రెండు లేక మూడు పెద్దనావలమీద బాంబులుపడెను. ఒక యుద్ధనావయైనను ఒక డెస్ట్రాయరు లేదా ఒక జలాంతర్గామియైనను ముంచివేయబడియుండును. ప్రక్కనున్న విమానాశ్రయంమీద కూడా బ్రిటిష్‌విమానాలు బాంబులువేసి తిరిగి వచ్చెను.

జూలై 6 తేదీని బార్డియాకేవులో బ్రిటిష్ విమానాలు బాంబులనువేసి రెండు చిన్ననావలను ముంచివేసెను క్రిందకు వేయబడిన బాంబులలో నూటికి 40 వంతు ఇటాలైనికమకాములపై బడెను.

తూర్పు ఆఫ్రికాలోని లూలాలోని ఇటలీ విమానాశ్రయంమీద బాంబులు వేయబడెను. రెండు కిరసనాయిలుడిపోలమీద బాంబులు పడెను. అవి తగులబడెను.

పిపిరీలోని కటానియామీద బాంబులు వేయబడెను. విమానాలంబములు రెండు తగులబడెను. మంటలు 20 మైళ్లవరకు కన్పించెను. విమానాశ్రయంలోని భవనములమీదను, కర్మాగారములమీదనుకూడా బాంబులు పడెను.

మాల్టామీదకు ఇటాలియనువిమానాలు వచ్చి నిన్న బాంబులను వేసెను. కాని స్వల్పనష్టం కలిగెను. ఒక్కవిమానం పడగొట్టబడెను. 4 గురు పౌరులకు కొలదిగా గాయములయ్యెను.

జలాంతర్గామిని ముంచుట

కైయిరో, జూలై 7:—

ఒక బ్రిటిష్ జలవిమానం ఒక ఇటాలియను జలాంతర్గామిని సముద్రంలో చూచి దానిమీద బాంబులువేసి ధ్వంసంచేసెను. ఆ జలాంతర్గామి బ్రద్దలై తిలక్రిందు లయ్యెను. దానిలోని ఇటాలియను నావికులు నీటిలో చెల్లాచెదరైరి. ముగ్గురు లెఫ్టినెంటులను ఆ బ్రిటిషు జలవిమానం ఎక్కించుకొనెను.

మరొక ఇటాలియను జలాంతర్గామి కన్పించెను. దానిమీద వేయుటకు బాంబులు లేకపోయెను. అందువల్ల ఆ విమానం తన మరఫిరంగిని దానిపై బాదుచేసికొట్టెను. రెండవసారి కొట్టిన పిమ్మట ఆ జలాంతర్గామి ధ్వంసమై మునిగిపోయెను.

ఇటలీ విమానాల నష్టం

మాల్టా, జూలై 8:—

గత ఆదివారంనాడు 8 ఇటాలియను విమానాలు పడగొట్టబడెను. గత శనివారంరాత్రి 4 ఇటలీ విమానాలు మాల్టాదీవిమీదకు వచ్చి విమానాశ్రయంమీద బాంబులను వేయగా వానిలో 2 పడగొట్టబడెను. ఆనాడు జరిగిన విమానదాడివల్ల ఒక్కసోల్జరు గాయపడెను. 4 గురుపౌరులు గాయపడిరి.

5 ఇటాలియను విమానాలు ఉదయం 9-45 గంటలకువచ్చి చాలా బాంబులను వేసెను. సైనికమకాముపై అవి పడలేదు. ఇద్దరు సోల్జర్లు మరణించిరి, 6 గురు గాయపడిరి. 9 మంది పౌరులు మరణించిరి. ఒకడు గాయపడెను మరణించినవారిలో స్త్రీలును బిడ్డలును కలరు. చాలా యిండ్లు నాశనమయ్యెను. ఒక ఇటాలియను విమానం సముద్రంలో పడగొట్టబడెను.

(రూటరు)

ఫ్రెంచిపత్రికలకు ఆంక్ష

పంచిపెట్టినవారికి మరణదండన

విచీ, జూలై 8:—

ఫ్రాన్సులో జర్మనులచే ఆక్రమింపబడిన ప్రాంతములో ఎవరైనను ఆ ప్రాంతమునకు వెలుపలనున్న ప్రాంతములలో అచ్చుపడిన వార్తాపత్రికలను పంచిపెట్టినయెడల అట్టివారికి మరణదండన విధింపబడునని ప్రచురణశాఖాధికారి ప్రకటించెను. (రూటరు)

వేగాండు సేనాని సమరవ్యూహము

బ్రిటిష్‌సేనలకు ఫ్రెంచిసేనలకు పొత్తుకలియలేదు

సందర్భకారణముల వివరణము

(రూటరు)

లండను, జూలై 7:—

గత మేమాసాంతమున జనరలు వేగాండు సేనాని ఫ్రాన్సులో నిర్ణయించిన సమర వ్యూహమునకు బ్రిటిష్‌సేనలు అనుకూలముగా కలిసి పనిచేయలేదని వ్యాఖ్యానము చేయబడెను. అందుకు బ్రిటిష్ సైనికోద్యోగియను నొక ప్రముఖుడు యీక్రింది సమాధానము నొసంగెను.

మే 22 తేదీన యైప్రెసువద్ద సేనాధిపతుల మీటింగు జరిగెను. లియోపోల్డు రాజుగారును బెల్జియం రాజు, బ్రిటిష్‌సేనాని గోర్టుప్రభువున్ను ఫ్రెంచిసేనలకు అధిపతిగానున్న జనరలు బిలోట్టియు మున్నగు వారు కలిసిరి. వేగాండు సేనాని నిర్ణయించిన ప్రొత్తవ్యూహమును జనరలు బిలోట్టిగారు ఆ సభలో యిట్లు వివరించి చెప్పిరి. దక్షిణమున రాయి ప్రాంతములో ఫ్రెంచి సైన్యము దండయాత్ర సాగించవలెననియు, ఉత్తర దళనుండి బ్రిటిష్ సేనలున్ను ఫ్రెంచి సేనలున్ను కలిసి దూవాయి ప్రాంతములోను, వాలెన్సీన్సు ప్రాంతంలోను పోరాటమును సాగించవలెననియు, వేగాండు సేనాని యుద్ధపథకమును తయారుచేసెను. కాని ఆనాటిరాత్రియే జనరలు బిలోట్టిగారు మోటారుకారు ప్రమాదంవల్ల మరణించిరి. అందువల్ల బ్రిటిష్ సేనలకు ఫ్రెంచి సేనలకు పరస్పర సహకార సాహచర్యములను సమకూర్చెడి ఆఫీసరు మరణించెను.

మేనెల 19 తేదీని బ్రిటిష్ సేనలు లెన్సులోను బెతూనులోను, దూవాయిలోను, ఆరాసువద్దను ఖాళీలు చేసియుండెను. ఆ బ్రిటిషు సేనలకు తుపాకులు మరఫిరంగులు కొన్నియుండెనుగాని పెద్ద ఫిరంగులు లేవు. అయినప్పటికి యుద్ధరంగంలోనికి నడిపించబడెను. కుడిచేతివైపుగానున్న ఫ్రెంచి సేనలు నానా దీభత్సస్థితిలో నున్నవి. ఈ సేనలు తిరిగి ఏకంగా చేరుకోవలెనని ప్రయత్నించుచుండెను.

దక్షిణమునన్నున్న ఫ్రెంచిసేనకు ఉత్తరమున ఉన్న ఫ్రెంచిసేనకు 30 మైళ్లయెడము ఉండెను. ఆల్బర్టువద్దను బాపాముపద్దను కొన్నిసేనలు మకాముగా నున్నది.

మేనెల 20 తేదీని రెండు బ్రిటిషుడివిజనులు ఆరాసునుండి జర్మనుసేనలపై బడవలెనని నిర్ణయింపబడెను. స్కార్పువనదిమీదుగా బ్రిటిషు సేనలు పోవలసియుండెను. ఈ బ్రిటిషుసేనలకు ఎడమచేతివైపుగా నున్న ఫ్రెంచిసేనలు యుద్ధానికి సిద్ధంగా లేకపోయినను బ్రిటిషుసేనలుయుద్ధం సాగించవలెననియే గోర్టుప్రభువు నిర్ణయించెను.

బ్రిటిషుసేనలకు ఫ్రెంచిసేనలకు మధ్యనున్న ప్రదేశంలోనికి జర్మనుసేనలు రెండురోజులలో చొచ్చుకొని వచ్చిరి బ్రిటిషుసేనలు జర్మను సేనలు ముట్టడించెను. ఇది గ్రహించి ఆఖరు క్షణంలో బ్రిటిషుసేనలు దూవాయివైపుకు తప్పించుకొని వెళ్లిపోయెను. వేగాండుగారి ప్లాను ప్రకారము వ్యూహము పూర్తికావలసిన రోజున బ్రిటిష్‌వారిది ఒక ఆశ్వికదళము మాత్రమే మిగిలియుండెను. బ్రిటిష్ సేనలకు తుపాకి గుండ్లు కూడా సమృద్ధిగా లేవు. ఒక్కొక్క తుపాకికి 160 గుండ్లు చొప్పున కంటె హెచ్చు లేవు విమానాలనుండి ఆకాశ గోడుగుల ద్వారా మందుగుండు సామానును సప్లయి చేయవలెనని ప్రయత్నింపబడెను. కాని ఆ ప్రయత్నం కొనసాగలేదు. బ్రిటిష్ సేనలకు ఆహార పదార్థముల సప్లయి కూడా లేకుండెను.

మే 24 తేదీ నాటికి బెల్జియంలోని బెల్జియం సేనలు లొంగిపోవుచున్నదను వార్తలువచ్చెను. రెండు బ్రిటిష్ డివిజనుల సేన అందువల్ల అచటకు పోవలసి వచ్చెను. మరునాటి యుదయము జనరలు బ్లాంకార్డుగారు తమ సేనతో సహా గత్యంతరం లేక వెనుకకు మరలిపోవుటకు ఏర్పాట్లు పూర్తిచేయుచుండెను.

వేగాండు సేనాని కేవలప్లాను కాగితం మీద వ్రాసి చూస్తే బాగానే ఉంటుకాని, యీ ప్లాను చాల ఆలస్యంగా తయారు చేయబడింది. ఆ ప్లానుప్రకారం యుద్ధం సాగించినప్పటికి, ఆ ప్రాంతంలోనికి జర్మనుసేనలు చాలవరకు దెచ్చి ఆక్రమించెను. అప్పటికే బ్రిటిషు సేనల యెడమచేతి వైపుభాగము వల్లిపోయెను. మిగిలియున్న బ్రిటిషుసేనకు మందుగుండు సామానులు లేవు.

దక్షిణమునుండి ఫ్రెంచిసేనలు జర్మనుల మీదకు దండెత్తిపోవలెనను ప్లాను అమలు జరుగలేదు. మే 26 తేదీ నాటికైనను వేగాండు ప్లాను ప్రకారము గోర్టుప్రభువు చేయవలసిన కార్యక్రమమును నెరవేర్చియుండినయెడల కాంబ్రాయువగకైనను బ్రిటిషుసేనలు చేరియుండి కొంతవరకు జయించియుండేవి. అప్పటికినిమైప్రసునుండి ఉత్తరమున బ్రిటిషుసేనలున్న ప్రదేశానికి మధ్య యింకను చాలా అంతరము ఉండేది. అప్పటికిని ఫ్రెంచిసేనలతో బ్రిటిషు సేనలు కాంబ్రాయివద్ద కలిసికోగలిగి యుండేవి కావు. యెందువల్లనగా ఫ్రెంచిసేనలు దక్షిణమునుండి కాంబ్రాయివరకు రాలేదు. అందువల్ల బ్రిటిషు సేనలు అసహాయస్థితిలో ఉండి 5 వ డివిజను 50 వ డివిజనున్ను గోల్పోయి యుండేవి.

మైప్రెసువద్ద జర్మనులు ఎదుట నిలువబడిపోరాడిరి. యీపోరాటములో బ్రిటిషుసేనలే పోరాడి ఫ్రెంచి సేనలను రక్షించెను. దక్షిణమునుండి ఫ్రెంచిసేనలు జర్మనులపై బడుననువార్త వచ్చునేమోయని ఉత్తరమున నున్న బ్రిటిషు సేనలు యెదురుచూచెను కాని, అట్టి వార్తలు రాలేదు. అందుచేత బ్రిటిషుసేన అరికట్టబడినచుట్టు ముట్టడింపబడిన సేనమై అసహాయస్థితిలో నుండెను.

ముఖ్యశత్రుస్థానములపై బాంబులు

బ్రిటిషు విమానచర్యలు

అయిదు బాంబర్లు నష్టమగుట

(రూటరు)

లండను, జూలై 7:—

వాతావరణస్థితి ప్రతికూలంగాఉన్నా, బ్రిటిషు బాంబర్లు తమ కార్యములను గత 24 గంటలలో సాగించినవని విమానమంత్రివర్గమువారి ప్రకటన తెలుపుచున్నది.

నిన్న, వాల్‌విస్టి విమానావతరణస్థానముపైనను, ఎఫ్రూసు, అపానుబర్గులోని విమానాశ్రయములపైనను, జ్వాలిలోని పడవలపైనను, వాట్వికోలోని కొలతలపైనను బాంబులు వేయబడినవి. మన విమానమొకటి కనబడుటలేదు.

రాత్రి బ్రెమెను, కోలలోని నౌకానిర్మాణస్థానములు, ఎడమవ్యోలోని ఆయుధడిపోలపైన దబ్బతీయబడినది. చిచ్చు(బాంబులు) పెద్దప్రేటుడు బాంబులు బ్రన్సబుల్లెల్‌వద్ద వేయబడినవి. వాల్డెనీ, హోర్న్సులోని నీటి విమానస్థానములపైన కూడ దెబ్బతీయబడినది. ఈ రాత్రి చర్యల నుండి మన విమానములు రెండు తిరిగిరాలేదు. కోస్తావర్గమునకు చెందిన విమానములు నడిపిన వ్యవహారములలో రక్షణపనులు చేస్తుండిన మన విమానాలు రెటిని శత్రుపోరాట విమానములు కూల్చినవి. వాటి సిబ్బందిలో అయిదుమందిని ఒక బ్రిటిషు యుద్ధనావ రక్షించినది.

మెక్సికో అధ్యక్షు ఎన్నికలు

42 మందికివెగా కొట్లాటలో చనిపోవుట

విప్లవపక్ష అభ్యర్థి గెలుచునట

(రూటరు)

మెక్సికోసిటీ, జూలై 8:—

అధ్యక్షుని ఎన్నికలో జరిగిన కొట్లాటలందు పదమంది మరణించిరి. 32 మందికి గాయములైనవి.

మొత్తం 42 మంది మరణించుట

నిన్న అధ్యక్షుని ఎన్నికలో మెక్సికోనగరములో జరిగిన కొట్లాటలలో ముప్పదిమంది చనిపోయినారని నమ్మకముగా తెలుస్తున్నది. పైరాష్ట్రాలలో 42 మందికిపైగా మరణించారట. ఇద్దరు అమెరికనులు హతులైరి. దేశమందంతా గాయపడినవారిసంఖ్య 75 అని కొద్ది అంచనా. నగరమంతా తీవ్రకట్లోలములో నున్నది. ప్రతి వీధికొసను సైనికులుగాని పోలీసులుగాని కాపలా ఉన్నారు తమ అభ్యర్థి కొమాచోనేవాని, 29 రాష్ట్రములలో 22 రాష్ట్రములందు గెలిచెనని విప్లవపక్ష ప్రధానకార్యాలయమువారు చెప్పుకొనుచున్నారు.

ఫ్రెంచివారి అసత్య ప్రచారము

నాజీల చేతులలోని కీలుబొమ్మలు

న్యూయార్కు, జూలై 7:—

అమెరికాలోని హెరాల్డు ట్రిబ్యూను పత్రిక యిట్లు వ్రాసెను:—

ఫ్రెంచి ప్రముఖులవద్దనుండి వచ్చిన వార్తలను యథాతథంగా నమ్మరాదు. ఫ్రెంచి ప్రధాని యగు నూర్వలు పెటెను కూడా నేడు జర్మనుల చేతి కీలుబొమ్మగా నున్నాడు. జర్మనులు ఏదేశమును జయించినప్పటికిని మున్ముందుగా అచటి వార్తలను అరికట్టెదరు. చక్యము వెల్లడికాకుండ అణగద్రొక్కి హతి మొదలగుట వారి ప్రధాన కర్తవ్యమై యున్నది. వాక్స్వాతంత్ర్యము కూడా చంపివేయుదురు. కనక అమెరికనులు యీ విషయమును మరువకుందురు గాక!

(రూటరు)

"స్ట్రాస్‌బోర్గు ఫ్రాన్సు రేవు చేరెను

జర్మను ప్రకటన

లండను, జూలై 7:—

"స్ట్రాసు బోర్గు" అను ఫ్రెంచి యుద్ధనావ ఓరానునుండి యీలాసు రేవుకు చేరెనని జర్మను రేడియోలో ప్రకటింపబడెను. ఈఫ్రెంచి యుద్ధనావతో కొన్ని టార్పెడో బోట్లున్ను, కొన్ని చిన్ననావలున్ను కూడా వచ్చెను.

ఇటలీ రేడియోద్వారా కూడా యీవార్త వల్లడింపబడెను. జలాంతర్గాములకూడా టూలాలకు చేరెననికూడ ఇటలీ రేడియోలో చెప్పబడెను. (రూటరు)

హిట్లరు కెయినో సంభాషణలు

ఇంగ్లండు దండయాత్ర చర్చింపబడుట

బర్లిండు ప్రథమాంకముగా నుండునట

(రూటరు)

బెర్లిన్, జూలై 4:—

కొంటు కెయినో ఉదయము బర్లిను వచ్చెను. తరువాత కొంతసేపటికి హిట్లరుగారు ఆయనను ఆహ్వానించెను. వెంటనే వారు చర్చలకు కడంగిరి. వీరికి వాన్ రిబ్బన్‌ట్రాపు, సెక్రటరీ ఆఫ్ స్టేటు పీజ్నర్, బర్లినునందలి ఇటలీరాయబారి డీ సీయర్ ఆల్ఫ్రీ, రోమునందలి జర్మనురాయబారి వాన్ మాకెనసెనుగారలు తోడ్పడుచుండిరి. సభ రెండుగంటలపేపు జరిగెను.

సభవిషయమై ఊహాలు

బాసిల్, జూలై 7:—

నేడు బర్లినులో జరిగిన కెయినో-హిట్లరు సమావేశమునందు ఇంగ్లాండుపై దండయాత్ర చేయువిషయము విచారింపబడెనని బాస్లర్ నాక్రిటిక్ పత్రిక రోము విలేఖరి తెలుపుచున్నాడు. ఇంగ్లాండుపై దండయాత్ర చేయునప్పుడు బర్లిండు ప్రథమాంకముగానుండుట ఏమాజను గనుక ఈ విషయము సభలో చర్చింపబడెనని విలేఖరి వ్రాయుచున్నాడు.

ఇదిగాక యీసమయందు ఐరోపారాజ్యముల మధ్య నుండదగిన సంబంధముల విషయమై గూడ విచారణ జరిగెనని అతడు వ్రాయుచున్నాడు. ఈ క్రింది విషయములు చర్చింపబడెనని యితడు వ్రాసెను. (1) ఇంగ్లాండుపై దండయాత్ర సాగించు మార్గములు 2 ఫ్రెంచివారు లొంగుటవలన కలుగు ఫలితములు 3. రష్యావారు పశ్చిమము వచ్చుటచేత బాల్కన్ నులలోని స్థితిగతులలో మార్పు 4. ఇదేముందు ఐరోపా సమస్యలను పరిష్కరింపవలసిన పద్ధతులు. (రూటరు)

(బర్లిను వార్త)

జూరిక్, జులయి 7:—

ఇచ్చట పత్రిక యొక్క బర్లిను విలేఖరి యూరోపు ఆగ్నేయ భాగము నందలి స్థితిగతులు కెయినో హిట్లరు సభలో చర్చింపబడియుండవచ్చునని చెప్పుచున్నాడు. పెలెస్ ప్రభుత్వము వారి సూతన వైఖరిని గూర్చి చర్చించుటకు కెయినోగారు వచ్చియుండిరనియు, సమస్యలన్నిటిని శాంతియుతముగా పరిష్కరించుకొనుట జర్మనీ, ఇటలీ దేశముల ఆశయమై యుండుటచే వానిని విచారించుటకు ఆయన వచ్చియుండుననియు విలేఖరి వ్రాయుచున్నాడు.

కెయినో పశ్చిమరంగమునకు వెళ్లుట

రోము, జూలై 7:—

పశ్చిమమున జర్మనీవారిచే నాక్రమింపబడిన ప్రదేశములను చూచుటకు కెయినోగారు సాయంత్రము రైలులో వెళ్లెనని అఫీషియల్ ఇటాలియన్ ఏజన్సీవార్త తెలుపుచున్నది. ఇదివరకు పశ్చిమరంగముగా నుండిన ప్రదేశములో ముఖ్యప్రదేశములను ఆయన చూచును. బహుశః రెండు రోజులు పట్టును. రీచ్ విదేశాంగకార్యాలయము నందలి ఛీఫ్ ఆఫ్ ప్రోటాకోలు అను అధికారియు, చాలమంది ఉన్నతస్థానాధికారులును కెయినోగారితో వెళ్లిరి. (రూటరు)

ఇటలీ సేనాధిపతి మరణం

బ్రిటిషు సేనాని పరామర్శ

ప్రశంసాపూర్వకమైన ఉత్తరమును అందజేయుట

కైయిరో, జూలై 7:—

ఇటలీసైనికదళ సేనాధిపతియగు మార్షల్ బాల్బోగారు మరణించియుండిరి గనక, వారికి స్వయంగా మిత్రులైనట్టి బ్రిటిష్, సైన్యాధ్యక్షుడు దళమునకు సేనానిగానున్న సర్ ఆర్చిబాల్డు వేవెలుగారు తమ సంతాపమును తెలియజేయుచు ఒక పరామర్శలేఖను ఇటలీసేనలకు నాయకు చేసియున్నచోట పడునట్లుగా ఒక బ్రిటిష్ విమానముచేత పడవేయించిరి. (రూటరు)

"డంకర్కు" నావపైచర్యలు

బ్రిటిషు విమానాలు నష్టము కాలేదు

లండను, జూలై 8:—

ఓరానులో "డంకర్కు" అను ఫ్రెంచి యుద్ధక్రాయిజరుపై నాకాదళవిమానములు జరిపిన చర్యలలో 2 విమానాలు రాలేదని ముందు ప్రకటన తెలుపబడినది. ఇప్పుడు యింకా వచ్చిన వార్తల బట్టిమన విమానాలేవీ అసంపూర్ణగవల్ల నష్టము కాలేదు. అని అడ్మిరాల్టీవారు ప్రకటించుచున్నారు.

జనరలు గాలిగారి వాలంటీరు పటాలం

లండను, జూలై 7:—

ఫ్రెంచివారెవరైనను జనరలు గాలీగారి వాలంటీరుదళములో చేరదలంచిన యెడల, చేరవచ్చునని ప్రకటింపబడెను. ఒలింపీగూవద్ద రిక్రూటింగు ఆఫీసులు తెరువబడెను. (రూటరు)

నూతన విద్యా విధాన విమర్శ

సత్యమూర్తిగారి నిరసనము

ప్రభుత్వోద్యోగులకు పట్టభద్రులే మేలు

పాఠశాలలను కర్మాగారాలుగా మార్చరాదు

మదరాసు, జులయి 8:—

ఎస్. సత్యమూర్తి ఎం. ఎల్. ఎ. గారు, యీ దినము ప్రకటన గావించిరి:—

మదరాసు ప్రభుత్వంవారు సెకండరీవిద్యా విధానం మార్చుటకు యిపుడు మంచిసమయం గా ఎంచుట ఆశ్చర్యకరముగ నున్నది. ఈవిషయం నిర్ణయించుటకు యిప్పుడు తొందరేమిటి. రాష్ట్రంలో ప్రజాభిప్రాయమును బాగాఎరింగిన బాధ్యతికల ప్రజాప్రభుత్వం తిరిగి ఏర్పాటు చేయబడు వరకు యీ విషయం నిలిపియుంచిన బాగుండెడిది.

ఇట్టిరాజకీయసూచనేమణ అటుండెగ యీమార్పు నకు విద్యావిషయమును అక్షేపణలుగూడ నాకు కలవు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షములవారును యీనిర్ణయమును ఎదిరించి అమలు జరుగకుండ శ్రద్ధవహింపవలెనని, కోరుచున్నాను.

వృత్తివిద్యలందు ఎంత ఎక్కువమంది చదువుకొంటే అంతగా ఎందరి అందరు గుమాస్తాలు, వృత్తివిద్యలకును విశ్వవిద్యాలయాలు చదువుటకు అవస్యోన్నతి లేకపోలేదు. మన హైస్కూలులు అన్ని కమ్మరులను, ఆసరులను, వడ్రంగులను తయారుచేయు కర్మాగారములుగ మారిపోయినచో సాహిత్యవిద్య మనుకబడును. అందువలన మన రాష్ట్రమునకు దేశమునకుగూడ నష్టమగును.

విశ్వవిద్యాలయములు మెట్రిక్యులేషన్ పరీక్ష తిరిగి జరుపుటకు నిశ్చయించుట నిజమే. కాని అట్లు నిర్ణయించినంతమాత్రమున మెట్రిక్యులేషన్ పరీక్ష ప్రభుత్వోద్యోగులకు అర్హతకాకూడదు.

ఎస్. ఎస్. ఎల్. సి. వృత్తివిద్యలే ఉద్యోగములకు అర్హమయినదని ప్రభుత్వంవారు మనకు పోటుపొడుస్తారని విశ్వవిద్యాలయములు అనుకోలేదు. దురుద్దేశాలాపాదించుట నాకిష్టము కాదు. కాని కాలేజీలలో విద్యార్థుల సంఖ్య హెచ్చించి, విశ్వవిద్యాలయముల ప్రాముఖ్యతి చెడగొట్టి రాష్ట్రంలో విద్యాప్రమాణము తగ్గించదలచినచో ప్రభుత్వమువారు యింతకన్న వేరుమార్గము అనుసరించియుండరు. విశ్వవిద్యాలయములు, కాలేజీలు, ప్రజాసేవకులగు స్త్రీపురుషులందిరును, యీ హీనపు నిర్ణయమును ఎదిరించవలెను.

గుమాస్తాగిరీ

చన్నమేలుచేసి నా కృతజ్ఞత తెలుపవలెను. ప్రభుత్వ ప్రకటనలో, అప్పరు డివిజను గుమాస్తాలు కొన్నింటికి పోటీపరీక్షద్వారా పట్టభద్రులను ఎంచెదరనియు, మిగిలినవి లోయర్ డివిజను గుమాస్తాలకు ఒసంగబడునవియు తెలిపిరి. ప్రభుత్వోద్యోగాలకు ఎక్కువ విద్యార్హత అక్కరలేదని ముఖ్యోద్దేశంగా కనబడుచున్నది. ఈ ఉద్దేశమును నేనంగీకరింపను. మనదేశంలో ప్రభుత్వోద్యోగాలు ఉండవలసినంత సమర్థతతో నిర్వహింపబడలేదు. నేను నమ్ముచున్నాను. ఆనాధరంపై యీ మాట చెప్పుచున్నాను. ప్రభుత్వగుమాస్తాలలో మ్యాట్రిక్యులేషన్ కన్న పట్టభద్రులు ఎక్కువ సమర్థులని నేను దలచుచున్నాను. విషయ మెరింగినవా రందరు వానితో ఏకీభవింతురు. కొన్ని మినహాయింపులున్న ఉండవచ్చును

13 ఏండ్లకే జీవితవిధానం ఎట్లు నిర్ణయించుట

నాలుగుఫారములలో నే విశ్వవిద్యాలయ విద్య, వృత్తివిద్యలని పేరుచేయు లేమిటి. నాల్గవఫారం పిల్లలకు 13 సం॥లుండును. అంత చిన్న వయసులో ఆ వృత్తికి వారి అభిరుచులనుబట్టి ఏవృత్తికి పనికిరాగలరో సామాన్యపు తండ్రులు గాని, ఉపాధ్యాయులుగాని నిర్ణయింప గల్గుదురా? ఇక ప్రభుత్వంవారు కొక పెదరింపుచేస్తున్నారు వృత్తివిద్యలలో తగినంతమంది చేరకున్నచో విశ్వవిద్యాలయాలకు విద్యకు పనికివచ్చువారిని నిర్ణయించుటకొక పరీక్షపెట్టెదమను చున్నారు. వృత్తివిద్యలు ప్రభుత్వోద్యోగులకు కర్హమని ప్రోత్సాహపరుచుదురేమో. ఇందులో నే చిక్కున్నది. మన పిల్లలకి మనయాశకులు యువకులు ఎంతఎక్కువగ కాలేజీలలో చేరి ఉన్నవిద్యబడసిన అంతే మేలు.

ప్రభుత్వోద్యోగాలు పొందుటకు ఎక్కువ అవకాశములుండునను తలంపుతోనే పెక్కండ్రు కాలేజీలలో చేరుచున్నారని ప్రభుత్వమువారు భావించుచున్నారు. అందులో అర్థమేమి. పట్టభద్రులను నియమించుటవలన ప్రభుత్వ పక్షమున కెనకపడినవా? వారిని వారింపులకు గట్టిపరీక్షను కమిషను పరీక్ష ప్రతిబంధక మింకటి ఉండనేయుండి.

కాలేజీలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువై పోవుచున్నదని ప్రభుత్వమువారిలో విచారింపవలెను. కాలేజీలను కట్టనీయకుండా నిశ్చయవిద్యాలయం వారు ప్రద్దేశింపవచ్చును. మదరాసు విశ్వవిద్యాలయం అట్లుచేసినచో నేను చెప్పగలను.

నిరుద్యోగుల సంఖ్య

నిరుద్యోగుల సంఖ్య తగ్గలేదని ప్రభుత్వంవారు పేర్కొనవాదము, అబద్ధమైనను సమర్థించుటకు సూచించిరి. నిరుద్యోగులసంఖ్య తగ్గించుటకు ప్రభుత్వమువారు ప్రజాభిప్రాయం బలంతో వారికుద్యోగాలు కల్పించే ఏర్పాటు ఏదో చేయాలి. విద్యాధికులకు పనులు దొరికే అవకాశాలు నాగరికదేశాలితరములలో కంటే, యీదేశంలో తక్కువగ నున్నవని అందరంగీకరింపగలరు. ముఖ్యసమస్య నెదుర్కొనుటకు బరులు పట్టుభద్రుల సంఖ్యను తగ్గించి, విద్యాభాగ్యములను తగ్గింపదలచిరి. ప్రభుత్వోద్యోగాలకు పైరేటు పనులకును పట్టమున్నంత మాత్రమున చాలదని ప్రభుత్వము వారనుచున్నారు. ఆశ్చర్యముగ నున్నది. ఎవరో కొందరుతప్ప డిగ్రీ లేనివారికన్న డిగ్రీఉన్నవారు సర్వదా మేలు.

ప్రభుత్వ దినుప గుమాస్తాపనులకు వయసు నియమము 18-20 వరకు తగ్గించుట దీనివలన చాలకుటుంబాలకు విశ్వవిద్యాలయం చదివించే భారం తొలగిపోవును. వందలకొలది యువకులకు నిరాశ పృధాన్యయము తొలగిపోవునని సానుభూతి జూపుచున్నారు. ప్రభుత్వంవారి ఉద్దేశం నిజంగా కాలేజీలకు విద్యార్థులు పోకుండ చూచుటేనా? ఈ ఉద్దేశాన్ని అందరు లక్ష్యములు ఎవ్వరూను పెట్టరు.

కావున ప్రభుత్వంవారు యీపని నిలుపుచేసి శిఫార్సులు అమలుజరుపరని ఆశించు చున్నాను. ప్రభుత్వోద్యోగాలలో చేర్చుకొను నియమమును 1944 లోగా అమలు జరగనటు పంచిదే. యీలోగా ఎన్నడు కదలనటువంటి కూడువదిలో తీరుగూడ కదలిపోవును. అభివృద్ధి నిరోధకమను సూచనలు అమలుజరుగవు. అమలు జరుగకుండ ప్రజను శ్రద్ధవహించవలెను.

మద్రాసు రేడియో

(10-7-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. శ్రీ ఎస్. ఆర్. కృష్ణమూర్తి అయ్యరు (మురళి) 8-0 గం. తెలుగువార్తలు. 8-10 గం. తమిళ వార్తలు. 8-20 గం. గ్రామఫోను రికార్డులు 8-40 గం. నేటిప్రాతఃకాలప్రసంగం. 8-45 గం వాద్యసంగీతం. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు

2 వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ ఎస్. రామమూర్తి అయ్యరు (వీణ) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ ఆర్. నారాయణస్వామి (గాత్రం) 2-0 హైస్కూలు విద్యార్థులకై ప్రత్యేకప్రసారం. 2½ గం. ముగింపు.

3 వ ప్రసారము. సాయం: 4-0 గం. బడి పిల్లల విద్యావినియోగ ప్రసారము. 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం వాద్యసంగీతం. 5-10 గం. తెలుగులోవార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీ ఎస్. రామమూర్తి అయ్యరు త్రివేది (వీణ) 6-0 గం. ఆంగ్లవార్తలు. 6-5 గం. ఏ. ఎ. ఆర్టిస్టు (క్లారినెట్) 6 15 గం. పునరాగమనం తెలుగునాటకం. 6-30 గం. శ్రీ ఆర్. నారాయణస్వామి (గాత్రం) 7-0 గం. శాసనసభ్యులకు శాస్త్రీయం. 7-15 గం. వాద్యసంగీతం. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. శ్రీమతి కె. సరస్వతీబాయి. 8-30 గం. బి. బి. సి. రిలే. 8-45 గం. శ్రీ ఎస్. ఆర్. కృష్ణమూర్తి అయ్యర్ (మురళి) 9-15 గం ప్రాంతిక వార్తలు. 9-20 గం. ఆంగ్లవార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యూరోపియను సంగీతం. 10-15 గం. సింపెల్లా. 10-30 గం. ముగింపు.

మదరాసు 2: 1 వ ప్రసారము. 41.27 మీ. 7-30 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లో వలె.

2 వ ప్రసారము. 31.35 మీటర్లు. మధ్యాహ్నం: 1-0 గం. నుండి 2-30 గం. వరకు మదరాసు 1 లో వలె.

3 వ ప్రసారము. 60-98 మీటర్లు. సాయం 4-0 గం. నుండి 9-30 గం. జానకీపరిణయము- పరిది లక్ష్మీనరసమ్మగారు. 10-30 గం. ముగింపు.

శాసనసభ్యుల మాక్కులు

సిద్ధాగారి బిల్లు

లంచము పుచ్చుకొన్న సభ్యులకు శైదు

కరాచి, జూలై 9:—

సిలిలు ప్రాసీడింగ్సు ప్రకారము అసెంబ్లీ సభ్యులను అరెస్టుచేయరాదు నిర్బంధమునంగుంచరాదనియు, ఆ సెంబ్లీ సమావేశమునకు ముందు రెండువారములు, పిదప రెండువారము అసెంబ్లీ సభ్యులు స్వయముగా రెవిన్యూకోర్టులో గాని, సివిలు కోర్టులో గాని హాజరు కావలెననిగాని, జూరర్లుగా అసెస్సర్లుగా పనిచేయవలెననిగాని ఉత్తర్వు చేయరాదనియు, ఏదైన కేసు తేబడినను, విచారణదినములలో తప్ప మిగతదినములలో అసెంబ్లీ సమావేశమునకు హాజరగుటకు వీలుగా, జామీను ఇవ్వవలెనని వారి జీతములను జప్తుచేయరాదని, అసెంబ్లీలో ప్రశ్న అడుగుటకుగాని, ప్రతిపాదన తెచ్చుటగాని లంచము పుచ్చుకొను సభ్యులకు రక్షణ కల్గు నట్లు చట్టము జరిమానా విధించవచ్చునని యు శాసించు బిల్లును సిద్ధాగారు పింగు అసెంబ్లీలో ప్రవేశపెట్టదలచుచున్నారు. (అ. ప్రె.)

బ్రహ్మపుత్ర మేఘ్నానదులు- విచారణ కమిషను

కలకత్తా, జూలై 7:—

బ్రహ్మపుత్ర మేఘ్నానదుల వరదలనుగురించి విచారించుటకు అస్సాం బెంగాలు ప్రభుత్వములు తాత్కాలిక కమిషను ఏర్పాటుచేసెను. బెంగాలు ఇరిగేషను డిపార్టుమెంటు చీఫ్ ఇంజనీరు కమిషనుకు అధ్యక్షులు. (అ. ప్రె.)

ప్రభుత్వమువారు ప్రజాభిప్రాయం బలంతో వారికుద్యోగాలు కల్పించే ఏర్పాటు ఏదో చేయాలి. విద్యాధికులకు పనులు దొరికే అవకాశాలు నాగరిక దేశాలితరములలో కంటే, యీదేశంలో తక్కువగ నున్నవని అందరంగీకరింపగలరు. ముఖ్యసమస్య నెదుర్కొనుటకు బరులు పట్టుభద్రుల సంఖ్యను తగ్గించి, విద్యాభాగ్యములను తగ్గింపదలచిరి. ప్రభుత్వోద్యోగాలకు పైరేటు పనులకును పట్టమున్నంత మాత్రమున చాలదని ప్రభుత్వము వారనుచున్నారు. ఆశ్చర్యముగ నున్నది. ఎవరో కొందరుతప్ప డిగ్రీ లేనివారికన్న డిగ్రీఉన్నవారు సర్వదా మేలు.

ప్రభుత్వ దినుప గుమాస్తాపనులకు వయసు నియమము 18-20 వరకు తగ్గించుట దీనివలన చాలకుటుంబాలకు విశ్వవిద్యాలయం చదివించే భారం తొలగిపోవును. వందలకొలది యువకులకు నిరాశ పృధాన్యయము తొలగిపోవునని సానుభూతి జూపుచున్నారు. ప్రభుత్వంవారి ఉద్దేశం నిజంగా కాలేజీలకు విద్యార్థులు పోకుండ చూచుటేనా? ఈ ఉద్దేశాన్ని అందరు లక్ష్యములు ఎవ్వరూను పెట్టరు.

కావున ప్రభుత్వంవారు యీపని నిలుపుచేసి శిఫార్సులు అమలుజరుపరని ఆశించు చున్నాను. ప్రభుత్వోద్యోగాలలో చేర్చుకొను నియమమును 1944 లోగా అమలు జరగనటు పంచిదే. యీలోగా ఎన్నడు కదలనటువంటి కూడువదిలో తీరుగూడ కదలిపోవును. అభివృద్ధి నిరోధకమను సూచనలు అమలుజరుగవు. అమలు జరుగకుండ ప్రజను శ్రద్ధవహించవలెను.

డి. రామకృష్ణయ్య ఎం. ఎ. గారు

'హేతువాదములో తప్పుల విచారణ' అను న్యాసము వ్రాసినందులకు ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు శ్రీ దోవిభొట్ల రామకృష్ణయ్య ఎం. ఏ. బి. యిటి గారికి డాక్టరు బిరుదము నొసంగిరి.

స్త్రీ హింస

పోలీసు ఆఫీసరులకు శిక్ష

కడపజిల్లా జడ్జిగారి తీర్పు

కడప, జూలై 7:—

"మనుషు రానటువంటిన్ని, జ్ఞానము లేనటువంటిన్ని, అబలలైన స్త్రీలను చాల తీవ్రముగా కొట్టిన ఉద్యోగమును, అధికారమును దుర్వినియోగపఱచియున్నాడు" అను భావములను వెలిబుచ్చుచూ నిన్నటిదినను కడప సెషన్సు జడ్జిగారైన శ్రీ ఆర్. బాలసుబ్రహ్మణ్యం అయ్యరు గారు కడపజిల్లా రాయచోటి పోలీసు స్టేషనుకు సంబంధించిన 1 వ నుద్దాయి అయిన మిస్టర్ టయిటస్‌ను ఇండియన్ పీనల్ కోడ్లు కె 330 (శిరమును అంగీకరింప జేయవలయునను తలంపుతో కొట్టుట) కె 348 (అక్రమముగా నిర్బంధమునందుంచుట) అను సెక్షనులక్రింద నేరస్థుడుగా తీర్మానించిరి. ప్రాసిక్యూటర్ పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు సెషన్సు జడ్జిగారైన శ్రీ ఆర్. బాలసుబ్రహ్మణ్యం అయ్యరుగారు రాయచోటి సబ్ ఇన్‌స్పెక్టరుగారైన శ్రీ మిస్టర్ టయిటస్‌ను ఇం. పీ. కో. 376 (స్త్రీని చెఱపట్టుట) అను శిరము క్రింద దోషిగా తీర్మానించిరి. 2 వ నుద్దాయి అయిన షీప్‌హాసను అను వకీలుకి అను మానమువల్ల కలుగు లాభనొప్పుగుచూ విడుదల చేసిరి

నుద్దాయిలు ఈకేసులో గత సెప్టెంబరు 8 వ తేదీ రాత్రి 15 సం॥ ఈదుగల సాలె సుబ్బమ్మను మొట్టమొదట పోలీసు స్టేషనులో అక్రమముగా నిర్బంధించి తర్వాత రాత్రి 1 వ నుద్దాయి మిస్టరు టయిటస్ ఇంటికి గొనిపోయి అచ్చట చెఱపట్టిరని చార్జీ పెట్టబడెను.

ఈ కేసులోని ఈ భాగమునకు సంబంధించిన సంపూర్ణ వివరములన్నియు ఇదివరకే ఆంధ్ర పత్రిక"లో ప్రకటింపబడెను.)

22 మంది సాక్షులను ప్రాసిక్యూషన్ పక్షమున విచారించిన తర్వాత ఆ సెషన్లు 2 నుద్దాయిలు నిర్దోషి అని అభిప్రాయ మొసగిరి. కాని జడ్జిగారు మాత్రము 1 నుద్దాయి దోషి యని తీర్మానించి 5 సం॥ కఠిన శిక్షయును, రు 100/- జరిమానాయును విధించిరి. 2 నుద్దాయికి అనుమానం వల్ల కలిగేలాభము పొసగి విడుదల చేసిరి.

1 వ నుద్దాయి చెల్లించే రూ 200 జరిమానాలో రూ 100 సాలెసుబ్బమ్మకు ఇవ్వవలెనని ఉత్తరువు చేసిరి.

మొదటి కేసులో శ్రీయుతులు కె. కృష్ణమాచార్లు, యం. డి. రంగస్వామి, కె. సీతారామయ్యగారున్నూ, 2 వ కేసులో శ్రీ కె. కృష్ణమాచార్లుగారు మాత్రమున్నూ నుద్దాయిల పక్షమునాడించిరి.

పబ్లిక్ ప్రాసిక్యూటరుగారైన మిస్టర్ హబిబుల్లాసాహెబ్‌గారు 2 కేసులలో ప్రాసిక్యూషన్ జరిపిరి. (స్వ. వి.).

నేరస్తులను మార్చు చట్టం

మద్రాసు, జూలై 6:—

మదరాసు ప్రాంతమును ఆఫ్ అఫెండర్స్ చట్టం 1939 సం॥ యెక్కు అమలు జరిగింది తెల్పుచు ప్రభుత్వంవారు యీ దినపత్రికలకు ప్రకటనగా వించిరి. ఈ చట్టంలో ప్రథమనేరం చేసిన వారిని శిక్షించకుండా కొంతకాలం మంచి తిరిగి ఫీడు లో ఉంచుటకు తగినయేర్పాటులు గలవు.

ఈచట్టము మదరాసు నగరమునందు జిల్లారి, గోదావరి, కృష్ణా, మధుర, ఉత్తర అర్కాటు జిల్లాలలో 1939 సాలంతా అమలునందుండెను. 1939 మే నుండి నెలబారు, విశాఖపట్నం జిల్లాలలో అమలునందుండెను. చెన్నరాష్ట్రపు విడుదల పైదీల సహాయ సంఘం యీ చట్టమును అమలు జరుపుచుండెను. దీనిపై ప్రాంతమును ఆఫీసరులు ఐదుగురు అదివరకు నియమింపబడియుండిరి. మదరాసు, నెలబారు, విశాఖజిల్లాలకు మరి 3 యీసం॥ నియమింపబడిరి. ఈ 8 గురు జిల్లా ఉద్యోగులకు తోడుగ 57 గురు గౌరవోద్యోగులు (అందు 6 గురు స్త్రీలు) ఉండిరి. వారికి గౌరవ వేతనం రూ 20లు ఒసంగబడుచుండెను. చట్టం ప్రకారం కోర్టులు నలుగురు గౌరవ ఉద్యోగులను నియమించినవి.

మొత్తం చట్టం క్రింద యీయేడు 978 విచారింపబడిరి. నిరుడు 819 గురుండిరి. వీరిలో 179 మంది శిక్షస్తులు నుండలింపుతో విడదిపెట్టబడిరి. 495 గురు మంచినడవడిరుజువై నాకవిడుదలచేయబడిరి. 305 గురు ప్రొబేషను ఉద్యోగులకాపలా క్రింద నుంచబడిరి. 22 తిరిగి నేరముచేసిరి.

ప్రబేషను ఉద్యోగు తమ క్రింద నుంచబడిన ప్రథమ నేరస్తులను తిరుచు చూచుచుండిరి. వారును వీరివద్దకు వచ్చుచుండిరి. మంచి తనిఖీయం దే ఉంచబడిరి.

రైల్వేటన్నెలు కూలిపోవుట

మదరాసు, జూలై 6:—

హుబ్లినుండి ఎం. ఎస్. ఎం. రైల్వే డి. టి. ఎస్. యిట్లు తంతివార్తనంపెను:—

లోండా మార్మగోవా రైలుమార్గమునందు పోలాలిమ-కోలెము స్టేషనులమధ్య 42-10-11 మైలువద్ద టన్నెలు (గుహమార్గం) కూలిపోయినందున రైళ్లు సరాసరి పోవడంలేదు. ప్రస్తుతం సగకు ప్రయాణికుల రవాణా - కోలెం మార్మగోవాలమధ్యనే జరుగుచున్నది. విచారణ జరుగుచున్నది.

నేటిపత్రిధర

బొంబాయి, జూలై 8.

బొంబాయి ప్రత్తి మార్కెటులలో నేట మధ్యాహ్నము 1-8 గంటకు ప్రత్తిధర లీక్రింది విధముగా నున్నవి:—

బ్రోచ్	జూలై-ఆగస్టు 1940	161-0-0
,,	న్యూ ఏప్రిల్-మే (1941)	184-0-0
ఉప్రా	జూలై	144-0-0
,,	డిసం-జనవరి	160-0-0
బెంగాలం	జూలై	120-0-0
,,	డిసం-జనవరి	132-0-0

(అ. ప్రె.)

రుమేనియా

నివేశాంగ విధానము

ప్రధాని జుగుర్తు బ్రాడ్‌కాస్టు

బుకారెస్టు, జూలై 7:—

గ్రాత్తి ప్రధాని జి. గుర్తుగారు బ్రాడ్‌కాస్టు ఉపన్యాసములో నిట్లు చెప్పిరి:—

జర్మనీ, ఇటలీ వారికి అనుకూలముగా రుమేనియా నివేశాంగవిధానమును నిర్ణయించుపద్ధతి పూర్తయినది ఈపాలసీలవలన రుమేనియా ప్రాతిపాంప్రదాయములకు మనము మరలుచున్నాము. ఈ సాంప్రదాయములు కొంతకాలము క్రిందట భగ్నపరుపబడినవి. కాని యిప్పుడు స్థితిగతులుమారుటచేత తిరిగి ప్రాతసాంప్రదాయములకు మరలుటపరమగు చున్నది. జర్మనీ, ఇటలీలలో మిత్రత్వము కలిగియుండుట యనగా, దేశమునందలి రాజ్యాంగ వ్యవస్థ సంపూర్ణముగా మారుటయని యర్థము. ఇకమీదట రుమేనియాతీర్మానము జాతీయాశయములచే పంచలింపబడినదగును. నూతన ప్రభుత్వమువారి నెదుర్కొనుచున్న యిబ్బందులు కొన్ని కలవు. మొదట ప్రభుత్వమువారు వాని నెదుర్కొనవలెను. ఈయిబ్బందులు ప్రభుత్వమువారిచే కల్పింపబడినవిగావు. మహాసంగ్రామానంతరము మనము జయించిన దానిని కట్టుదిట్టములలో నుంచుకొన జాలకపోయితిమి. భవిష్యత్తు శాంతియుతముగా నుండుటకు వీలగు పునాదులనుకూడ మనము వేయజాలక పోయితిమి. నేడు మార్గము స్పష్టముగా కనబడుచున్నది." (యూటర్)

* * *

అంగ్లేయుల యెడల ద్వేషము

బెల్‌గ్రేడు, జులయి 7:—

రుమేనియానుండి బ్రిటిష్‌వర్తకులను వెడలగొట్టుటకు అనుకూలముగా రుమేనియాలో స్థితిగతులు మారుచున్నట్లున్నవి. రుమేనియా నూనె వనులు వీనిలో ప్రధానమైనవి. జర్మనీకి ప్రతినెల నిర్ణీతమగు 130 వేల టన్నులనూనె బట్వాడా యగుచున్నను ఇంగ్లండుకుమాత్రము నూనె ఎగుమతులు ఆగిపోయినవి. రుమేనియా అధికారులు క్రొత్తగైర్లు వేయుచుండుటవలన యికముందు జర్మనీకి ఎక్కువనూనె సరఫరాయగును నిన్న 45 మంది బ్రిటిషువారు స్త్రీలు, పురుషులు, ముఖ్యులు రెస్టనిరదలివెళ్లిరి. వెంటనే వెళ్లవలసినదని అధికారులు ఉత్తరువులు గావించుటచేత 22 మంది వెళ్లవలసివచ్చెను. రుమేనియాయందలి దుర్భర స్థితిగతులను భరింపలేక తక్కిన వారు వెళ్లిరి.

జర్మనీ వారికి కష్టము

రుమేనియా ప్రభుత్వము జర్మనీ ఇటలీలకు అనుకూలమగు పద్ధతిని ప్రకటించి, జర్మనీవారికి అంత యిష్టముగా నంతత్వరగా పర్యలు కైకొనుచున్నది. రుమేనియా పాలిసీవలన సోవియటుకు యేమి కష్టముగా నుండునో అని రుమేనియాలోని జర్మనీవారు భయపడుచున్నారు. రుమేనియా ప్రభుత్వము సంపూర్ణముగా నాజీ పద్ధతిని నుసరించుటకు వారు అసంతృప్తిగూడ తెలుపుచున్నారు. రుమేనియా రాజకీయములలో సోవియటు వైఖరి అంతస్పష్టముగా తెలియుట లేదు. ఇది యిట్లుండ రుమేనియా పత్రికలు బ్రిటిష్‌వారిపై ద్వేషము వెడలగ్రక్కుచున్నవి. (యూటరు)

ఐర్లెండు స్థితి

అల్‌స్టరు గవర్నరు చర్చిలుతో మాట్లాడుట

లండన్, జూలై 7:—

లార్డు క్రెయిగావన్‌గారు నేడు లండనువచ్చి "చర్చిల్‌గారితోను, యితర మంత్రులతోను సంప్రతింపరములను చర్చలను గావించిరి. ఈ సంభాషణలవలన ప్రస్తుత విషమసమయములో ఐర్లెండు స్థితిపై ప్రజలదృష్టి మరల్పబడినది. అల్‌స్టరు ఆర్థికశాఖ మంత్రి అండ్రూస్‌గారు బెల్‌ఫాస్టులో సమన్వయించుచు ఉత్తర ఐర్లెండు విభాగమును మానివేసి, డివాలరాగారి మతులపై ఎయిరులో చేరుచో ఐర్లెండు అంగ్లదేశ పక్షమున యుద్ధము చేయుచున్న రాజ్యమగుటకు బదులు తటస్థరాజ్యమగునని చెప్పెను. ప్రస్తుత స్థితిగతులలో నది దురూహ్యమని అయన నెప్పెను. (యూటరు.)

ఆస్ట్రేలియా భవిష్యత్తు

న్యూయార్కు టైమ్సువ్యాఖ్య

న్యూయార్కు, జూలై 7:—

ఆస్ట్రేలియా భవిష్యత్తునుగూర్చి చర్చించును న్యూయార్కు టైమ్సుపత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

"బ్రిటిష్‌వారి సమ్రాజ్యాధిపత్యము నాశమగుట యన్నంతవరకు ఆసియాలో ఆధిపత్యము నకై జపాను ప్రయత్నించుచున్నంతవరకు ఇప్పటి పరిస్థితి అమెరికావారు విచారింపవలసి యుండదు. బహుశః ఆస్ట్రేలియావిషయమై గొప్ప నిర్ణయములు గూడ చేయవలసి యుండదు. డచ్చి ఈస్టిండీసు, ఫిలిప్పైన్సులకంటె గూడ స్వతంత్ర ప్రజాప్రతినిధిరాజ్యములగు ఆస్ట్రేలియా న్యూజిలెండుల స్థితి యికముందు మనకు చాల ముఖ్యముగా నుండును. ప్రాగ్ప్రపంచమునం దేమి జరిగినను సరే ఆస్ట్రేలియా, న్యూజిలెండు దేశములు ప్రజాప్రభుత్వ పద్ధతులను ఉజ్జ్వలముగా నుంచుటకు తోడ్పడగలవు. నేను వానిస్థితినిగూర్చి మనము దీర్ఘముగా విచారింపవలసియుండును." (యూటరు)

స్థానికవార్తలు

మద్రాసు మేయరు

చెన్నపురి, జూలై 8:—

ఎస్. సత్యమూర్తిగారు నేటి వుదయం తిరుచునాపల్లికండి వచ్చిరి.

క్రైస్తవప్రచారము:—

మద్రాసు ఆర్యసమాజమువారు ముస్లిం క్రైస్తవ మతములపుచ్చు వారినితిరిగి హిందూ మతములోకి రప్పించుట తగినకర్యక్రమాండ జరిపిరి.

రైలుక్రింద పడుట

చెన్నపురి, జూలై 8:—

తిరువళ్ళూరు రైలుస్టేషనుదగ్గర లైనుదాటబోయిన ఒకమనిషి కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ క్రింద పడి ప్రమాదవశమున మరణించెను.

కలకత్తా మెయిల్

మద్రాసు, జూలై 8:—

కలకత్తా మెయిలు 5 గంటలు ఆలస్యంగా వస్తుంది. ఒరిస్సా ప్రాంతాల్లో వర్షాలే దీనికి కారణం. రేపువచ్చే మెయిలు 8 గంటలు ఆలస్యముగ వచ్చును.

వివాహము

మద్రాసు, జూలై 7:—

ఎస్రిగ్రాఫికల్ డిపార్టుమెంటు (మద్రాసు) అసిస్టెంటు వి. వెంకటసుబ్బయ్యగారి కూతురు చి॥ సౌ॥ శ్యామలను శ్రీ ఎస్. నాగేశ్వరన్ గారి కిచ్చి మాంబళములో నేటి వుదయం వివాహము జరిగెను. వధూవరులు పెద్దలు బహుమతు స్వీకరించిరి.

శ్రీ ఆర్. శ్రీనివాసన్‌గారి రేడియో ప్రసంగములు

స్వదేశమిత్రన్ ఎడిటరు పి. ఆర్. శ్రీనివాసన్‌గారు మద్రాసు రేడియోనందు ఇంగ్లీషులో యుద్ధపుకోణంలో దయ్యు పాయుపుగా వాడుకొనుట ప్రభుత్వమువారు ప్రజలు బ్యాంకులు ప్రజలు దాపుర్చు అనువిషయములపై ఈ నెల 9, 10, 11 తేదీలలో ఉదయం 8-30 గంటలకు మాట్లాడెదరు.

విద్యార్థుల హంపీ యాత్ర

గుంటూరుజిల్లాబోర్డు అధ్యక్షులు సెకండరీ స్కూళ్ళలో విద్యార్థులకు మహానంది, హంపీ క్షేత్రములకు విహారయాత్ర ఏర్పరచిరి. 6 వ తేదీరాత్రి స్పెషల్ ట్రెయిను గుంటూరు వదలెను. చాలమంది విద్యార్థులకు చోటుచాలక దిగబడి పోవలసివచ్చినది. ఇందులకు పరిపాలకవర్గమువారు విచారము తెలిపిరి. (ఉ. వి.)

కాంగ్రెసు తీర్మానంపై విమర్శలు

బొంబాయి, జూలై 8:—

వర్కింగు కమిటీ తీర్మానంపై యింతవరకు బొంబాయి పత్రికలలో విమర్శలు బయలుదేరలేదు. ఫ్రీ ప్రెసు జర్నలు మాత్రము యీ తీర్మానం ప్రపంచంలో గల ప్రజా ప్రభుత్వము లన్నింటి తరపున మాట్లాడుటకు బ్రిటిషు ప్రభుత్వము యొక్క అర్హతను శంకించుచున్నదని వ్రాసెను. (అ. ప్రె.)

ఖాక్సారుల అరెస్టు

లాహోరు, జూలయి 8:—

నిన్నరాత్రి వీధులలో సందడిచేయుచున్న ఖాక్సారులు ముస్లిరి పోలీసువారు అరెస్టు చేసిరి. నాటురువర్కునవద్ద పాయిన పోలీసులు జరిపిన నిలిపి, టిబ్బిసోలీలుమ్యేమనకు గొంపోయిరి. (అ. ప్రె.)

చీనా-జపాను యుద్ధము

తృతీయ వార్షికోత్సవములు

చుంకింగు, జూలై 7:—

జపానుతో యుద్ధము ప్రారంభమై మూడు సంవత్సరములు పూర్తియైనది. కావున యుద్ధములో మరణించిన వీరుల జ్ఞాపకార్థమై నేడు చీనాయందంతటి సభలు జరుపబడెను. జపాను ఆక్రమణము నెదుర్చుటలోజరి పిలువబడిన ఈ దినము దేశమంతట సెలవుదినముగా పరిగణింపబడినది.

జపానులో ఉత్సవములు

టోకియో, జూలై 7:—

యుద్ధప్రారంభముయొక్క తృతీయ వార్షికోత్సవము జరుపుటకుగాను నేడు మధ్యాహ్నం 12 గంటలకు జపాను దేశమంతట ఒక నిమిషము ప్రజలు నిశ్శబ్దముగానుండిరి. చీనాలో జపాను ఆక్రమించుకొన్న ప్రదేశములు, చీనానుండి జయించిన ఫిరంగులు, తుపాకులు, టాంకులు, యుద్ధనౌకలు మున్నగువానిని తెలుపును ప్రభుత్వమువారు ప్రకటన గావించిరి ఈ ప్రకటనలో ఈ క్రింది విషయములు కలవు:—

1937 జూలై నుండి 1940 జనవరి వరకు మన విమానములు 396 చీనా విమానములను విమాన యుద్ధములలో కూల్చినవి. భూమి మీద 168 విమానములను నాశము చేసినవి. మంచుకో-టోటర్ మంగోలియా సరిహద్దులో జపాను వారి విమానములు 1340 సోవియటు విమానములను కూల్చినవి. 30 విమానములను భూమిమీద నాశము చేసినవి. శత్రువులలో 30 లక్షలమంది జనులను నష్టపడిరి. 85 వేలమంది జపాను ప్రజలు మాత్రము చనిపోయిరి. 57 జపానువారి విమానములు చీనాలో చెడిపోయెను. మంచుకో-టోటర్ మంగోలియా రంగములో 137 జపాను విమానములు నష్టమయ్యెను. (యూటర్)

SITUATION VACANT

అనుభవముగల కాలెస్పాండెంటు - టైపిస్టు - అకౌంటెంటు - సమస్తా కావలెను. ప్రత్తి, వెండి బంగారములు, విత్తనాల వ్యాపారములో అనుభవము గల్గి స్థానికముగా మంచి పలుకుబడి గల కొన్నవారు కూడా కావలెను. మంచి ప్రతిఫలము. దరఖాస్తులు దినువ విలాసమునకు పంపేది. గోల్ బ్రదర్స్, లిమిటెడ్., ఆంధ్ర ఇన్సూరెన్సు బిల్డింగ్, తంబుచెట్టి వీధి, మద్రాసు

మలేరియా, విషజ్వరము, శేష నిస్సారముచేయు తరి తర వ్యాధులకలవ మీకు బాధపడి, స్వస్థతకైనతర్వాత సంపూర్ణారోగ్యము బడిసి, గోల్పోయినబలత్వేమ, ఉత్సాహము సంపాదించుటయేగాక వాటర్‌బరీస్ కాంపౌండు బలప్రవర్ధక టానికుని మీరు జ్ఞప్తియందు నుంచుకొనవలెను.

వాటర్‌బరీస్ కాంపౌండులో లోహము, క్షారము, కూర్చు, విదేహపాలు, బలము, పటుత్వము, సజీవత్వము శక్తుల్కు మూలపదార్థములు గలవు. శరీరమున కంతకు బలు మిచ్చును. జీవితాన్నత్వము బుదుటకు తోడ్పడును.

జేజీ వాటర్‌బరీస్ కాంపౌండు సేవింప ప్రారంభించుడు. భాగ్య ఆరోగ్యము, బొజ్జ మును స్థిరపరుచుకొనుడు. తంబు పైలాలు - కి బౌన్సుల మరియు 16 బౌన్సుల సీసాలు.

వాటర్‌బరీస్ కాంపౌండు

అమెరికాదేశపు ఉత్కృష్టమైన షేవింగ్ స్టిక్

ప్రత్యేకముగా దిగుమతి చేయబడినది

విలియమ్స్ నమ్మకముగా శ్రేష్ఠమైన దనుటకు నిదర్శనము అమెరికాలో ఎటుచూచినా ఇదే అమ్ముడగుచున్నది. దీనిని ఉపయోగించిన గాని ఇది ఎంత శ్రేష్ఠమైన దని ఊహింపజాలగు. ఎక్కువగా లభించు దీని సరుసు ఎట్టి బరువైన గడ్డమునైనను మెత్తబరచును. అనతి కాలములో నే క్షౌరము మగించ గలరు. అటుతరువాత మీముఖము మృదువుగా, హాయిగా నుండును. మీ సుఖమునకే అమెరికానుండి ఈ దేశమునకు తెప్పించబడినది. వెల స్వల్పము.

చలువరాతి డబ్బాతో గాని, లేకుండా గాని దొరకును.

చెన్నపురి ధరలు

మదరాసు, జూలై 8:—

మారకము

బి. సి. రేటు తంతి	పె 17-29/32
బి. సి. రేటు దర్శనము	17-29/32
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16 టు 17-31/32
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/16 టు 17-31/32
లండనుమీద	18-8/32
కొమగోలు రేటు 3 మాసముల దర్శన వాయిదా లండనుమీద	18-1/4
కొమగోలు రేటు 6 మాసముల దర్శన వాయిదా లండనుమీద	

మార్కెటు నిలకడ

అమెరికా డాలర్లు బ్యాంకులు-అమ్మకముదర్శనం	రు 88 3/8 లు 100 డాలరులకు
సింగపూరు డాలర్లు బ్యాంకులు (అమ్మకము) దర్శనము	రు 156- లు 100 డాలరులకు
హాంకాంగ్ (అమ్మకము)	85
జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము	రు 89 యన్ 100
జావా బ్యాంకు (అమ్మకము) దర్శనము	లేక తంతి రు 100 లకు
	పౌను స్టర్లింగులకు
లండన్-న్యూయార్కుకు	లండన్ 4.02 1/2
	4.02 1/2 పౌను స్టర్లింగులకు 403 1/2

వడ్డీ రేటు

రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేటు	3%
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
	3% (8-7-1940) నుండి

ఇండియాప్రభుత్వ ఋణపత్రములు

	రు. అ. పై
3 1/2% ఋణము 1948-52	93-8-0
3% ,, 1966-65	85-12-0
3% ,, 1941	101-4-0
2% ,, 1951-54	93-8-0
2 1/2% జి. పి.	86-8-0
2 1/2% ఋణము 1947-50	93-14-0
4% ,, 1948	108-4-0
4% ,, 1960-70	100-0-0
4 1/2% ,, 1955-60	104-8-0
5% ,, 1940-43	101-8-0
5% ,, 1945-55	107-4-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము 1952	90-8-0
3% ,, 1958	91-8-0
3% ,, 1959	88-8-0

కొచ్చిను ప్రభుత్వము

3 1/2% ఋణము 1956-61	101-4-0
5% ,, 1948-54	104-4-0

తిరువాన్కూరు ప్రభుత్వము

3 1/2% ఋణము 1956	101-4-0

మైసూరు ప్రభుత్వము

3% ఋణము 1956-61	రూ. 96-8-0
4 1/2% ,, 1951-58	100-0-0
3% ,, 1968-63	105-0-0
5% ,, 1955	119-0-0
3 1/2% ,, 1940	100-8-
6 1/2% ,, 1941-51	104-2-

మద్రాసు మార్కెటు రిపోర్టు

స్వదేశీ ఎల్లుమూలు ధరలు (8-7-1940)

	రు. అ. పై
80 నెం॥ మూలు (5 పౌనులకట్ట) మధుర విల్వు	6-14-0
60 నెం॥ మూలు (5 పౌనులకట్ట) మధుర విల్వు	5-4-0
40 (10 పౌనులకట్ట) కోయం బత్తూరు విల్వు	6-8-0
20 నెం॥ మూలు (10 పౌనులకట్ట) మధుర విల్వు	5-4-0

ఇత్తడి రాగి రేకుల ధరలు

ఎల్లో మెటల్ షీట్స్ "డిక్కోహాడ్"	250-0-0
ఎ. పి. సి.	250-0-0
[illegible] (జాయత)	225-0-0

సిమెంటు ధరలు

గిబ్సన్ ("చెయ్యి" బ్రాండు) సీపా 1-కి	15-0-0
,, 94 పౌను బస్తా 1-కి	8-8-0
"నీలగిరి" ఎ. పి. సి. బ్రాండ్ సిమెంటు మూట 112 పౌనులు	1-12-0

పదునుచేసిన తోళ్ల ధరలు

అవుసోలు (8-8 1/2) అప్ కంట్రీ	రు 0-10-0 టు 0-10-3
పదునుచేసిన అవుసోలు అప్ కంట్రీ (7-7 1/2) ,,	రు 0-10-6 టు 0-10-9
,, (5-5 1/2)	రు 0-11-3 టు 0-12-
,, (3-3 1/2)	రు 0-10-9 టు 0-11-3
పదునుచేసిన (5-5 1/2)	రు 0-12-6 టు 0-13-
తేదపోలు (10 పౌ 12)	రు 0-8-3 టు 0-8-9
(రకం)	టు 0-8-9 టు 0-9-
తేదదూడపోలు	రు 1-0-0 టు 1-2-
పుదూడపోలు	రు 0-9-9 టు 0-10-0

కుంటువడిన ఫ్రెంచి యుద్ధ క్రూయిజరు

"డంకర్కు" పై బ్రిటిషు విమాన చర్యలు

(రూటరు)

లండను, జూలై 6:—

అడ్మిరాల్టీ ప్రకటన ఒకటి ఇట్లు తెలుపుచున్నది —

జూలై 3 న ఓరానుపద్ద ఫ్రెంచి యుద్ధనావపై బ్రిటిషు నౌకాదళము తీసుకొన్న చర్యల ఫలితముగ ఫ్రెంచి యుద్ధక్రూయిజరు చెడిపోయి, నేలకు వళ్లవలసివచ్చినది. అది యెంత చెడిపోయినది తెలియలేదు. కాని, అది శత్రుస్వాధీనమైన యెడల అది యుద్ధంలో పాల్గొన వీలులేనట్టి స్థితిలో ఉంచబడుట అవసరమని నిర్ధారింపబడినది.

జూలై 3 న జరిగిన యుద్ధమునకు తర్వాత, ఓరాను లో ఫ్రెంచి నౌకాదళనాయకుడుగానుండిన అడ్మిరల్ గెన్సూలు తన యుద్ధనావలు పోరాడుట లేదనిన్నీ, జనాన్ని వాటినుండి వెళ్లిపోవ ఉత్తరువు లిచ్చుమన్నానని నిన్నీ సిగ్నలు చేసెను. ఫ్రెంచి నావికుడు ఈవిధంగా తెలుపుటవల్ల, "డంకర్కు" మీద ఇంకా చర్యతీసుకొనుటకు ముందు హెచ్చరిక ఇవ్వడం అవసరమనుకోలేదు. బ్రిటిషు నౌకాదళమునకు చెందిన విమానములు ఇవాళ ఉదయం ఆ ఫ్రెంచి యుద్ధక్రూయిజరుపై బాంబులు వేసినవి. ఆ బాంబులు తగిలినవి. మన విమానములు రెండు తిరిగిరాలేదు."

ఫ్రెంచి డిస్ట్రాయరు గురించిన విరుద్ధవార్తలు

బెర్లిను, జూలై 6:

మధ్యధరాసముద్రములో ఫ్రెంచిడిస్ట్రాయరు "ఫ్రాంటూన్యాగు" ను బ్రిటిషు డిస్ట్రాయర్లు ముంచినవని విచీనుండి వార్తవచ్చినదంటూ జర్మనీ అధికారవార్తా సంఘమునకు జెనీవానుండి తెలియజేయబడినది.

క్రీటు ప్రాంతమునపై డిస్ట్రాయరును బ్రిటిషు నావలు ముంచినవను వార్త నిరాధారమైనదని లండనులో తెలుపబడినది.

ఫ్రెంచి నావపై టార్పిడో వేయుట

విచీ, జులయి 6:—

ఫ్రెంచి రక్షణనావ రిగాట్టుడిగన్వీలీపై హెచ్చరిక లేక ఆల్జియర్సుకు చేలుపల గుర్తు తెలియని జలాంతర్గామి ఒకటి టార్పెడో ప్రయోగించినదని హావాసు ఏజెన్సీ తెలుపుచున్నది.

లక్నో రేడియో డైరెక్టరు

లక్నో, జూలై 6:—

ఎ. కె. సేనుగారు, కలకత్తారేడియో అసిస్టెంటుస్టేషను డైరెక్టరగ నుండినవారు లక్నో స్టేషను డైరెక్టరుగా భార్జిపుచ్చుకొనిరి. వీరు 1935 లో రేడియోశాఖ ఉద్యోగమునందు చేరి చాల బాధ్యతగల పను లొనర్చి 1936 లో లండను బి. బి. సి. కి కూడ పంపబడిరి.

వేరుసెనగలు

చెన్నపురి, జూలై 8:—

కోరమాండల్ మెషీన్ శుభ్రం ఆఫీసులిమిట్సు మెషీన్	26-0-0
గ్రామకొనుగోలు వేరుసెనగనూనె. (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి)	
పాండుచ్చేరి అందు కడలూరు కవప, పొద్దుటూరు రెడి	57-0-0 57-8-0
ఎన్నుపూరు రెడి జు.	57-0-0 57-8-0
పెంకొయనూనె కొండి కొచ్చిరకము 500 పౌనులు గలది చెల	
కొలాంబో	63-0-0
నువ్వులనూనె (39 1/2 పౌనులు తూకం గల డబ్బా వరంగల్ రకము)	7-0-0
అముపము (మిల్ డిలివరీ) ఎన్నుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది	88-0-0 89-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జూలై 8:—

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
పా రీస్ "యన్" షుగర్ బస్తా	33-6-9
జావా రెడి	
స్వదేశీ కృష్టల్ పంచదార	33-4-9 36-12-9
సౌండియా ఇండియన్ షుగర్	
పైండు బ్రిటిష్ చక్కెర	34-0-0

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, జూలై 8:—

పవరను 1-కి (టోపుధర)	28-8-0
పవరను 1-కి (విల్లుధర)	28-8-0
మింటుబార్ గోల్డు పులము 1-కి (రెడి)	41-8-0
,, ,, (వా)	41-10-0
గోల్డుబూపా పులము 1-కి	41-0-0
కీలుపండి పులము 100-కి (రెడి)	63-4-0
పండి ,, (వాయి)	62-4-0
వెండిపులము 1-కి	0-1-6

సముద్రప్రయాణము విషయమై నిర్బంధములు

వర్మిటులు పొందుటకై అర్హులైనవారి పట్టి

బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన

లండను, జూలై 6:—

బ్రిటను దేశీయాంగశాఖవారి క్రిందిప్రకటన గావించిరి:— సముద్రప్రయాణ మొనర్చువారి సంఖ్య అధికమగుటచే సముద్రప్రయాణముల విషయమై కొన్ని నిర్బంధముల నేర్పరచుట అవసరమని దేశీయాంగశాఖవారు తీర్మానించుకొనిరి. ఇకమీద సముద్రప్రయాణ మొనర్పతలచినవారు పర్మిటులను పొందవలెను. సామాన్యముగ ఈ దినములలో తరగతులకు చేరినవారికే ప్రయాణపుపర్మిటులు ఇవ్వబడును.

(1) బ్రిటిష్ ప్రభుత్వము డొమినియను ప్రభుత్వములలో ఉద్యోగములు చేయువారు.

(2) ప్రభుత్వమువారి అనుమతి పొంది జాతి ప్రాముఖ్యము గల వ్యవహారములు జరుప ప్రయాణము సలుపువారు.

(3) డొమినియను ప్రభుత్వముల ఆహ్వానముపై డొమినియనులకు ప్రయాణమొనర్చుచున్న బాలురు.

(4) 16 సంవత్సరముల వయస్సుకు లోబడిన బాలురతల్లి లేక నర్సు.

(5) సామ్రాజ్యరాజ్యములలో ప్రభుత్వోద్యోగములందున్నవారి భార్యలు. 16 సంవత్సరముల కులోబడిన బిడ్డలు.

(6) అరవై సంవత్సరములకు పైబడినవారు.

(7) డొమినియనుల నుండి ఇచ్చటికివచ్చి మరల తమ దేశమును పోతలచిన డొమినియను ప్రజలు.

(8) పెద్దవారు లేకుండ ప్రయాణమొనర్చు 16 సంవత్సరములకు లోబడిన బాలురు.

పాస్‌పోర్టులకు పర్మిటులకు దరఖాస్తు పంపువారు నావలో ప్రయాణమునకై స్థలమున్నదని నావలకంపెనీలవద్ద నుండి సర్టిఫికేటును తమ దరఖాస్తులతో పంపవలెను. పౌను మారకములేని దేశములకు పోవువారు బ్రిటను నుండి ధనమును తీసికొని పోకూడదు.

ఇటాలియను దళమును ఆపుట

పశ్చిమ యెడారిలో శత్రువునకు నష్టము

లండను, జులయి 6:—

కాప్రుట్టోబోటలోని సైన్యములను బలపరచడానికి వచ్చుచుండిన ఇటాలియను సైన్యదళమును పశ్చిమ యెడారిలో మన ముందరి శ్రేణిజట్లు అడ్డగించినవి. శత్రువునకు చెందిన ఫిరంగులు, యంత్రకృతి యానములు నాశనమొనర్చబడినవి.

జూలై 4 న ఖస్సాలావద్ద జరిగిన వ్యవహారం గురించిన వివరములు ఇప్పుడు తెలుస్తున్నవి. మన బహిశ్శ్థాన సైనికులు అనుకోనివ్వరీతిగ వెనుకకు మరలిరి. మరఫిరంగులను, టాంకుధ్వంసక ఆయుధములను నేర్పుగా ప్రయోగిస్తూ వెనుకకు నడుచుండినవారిని కాపాడిరి. అనేక తేలికటాంకులతోనవో శత్రువుకు చాలానష్టముకలిగినది. మనవష్టము అల్పము, అని బ్రిటిషు యుద్ధవార్తాప్రకటన ఒకటి తెలుపుచున్నది.

(రూటరు)

టోబ్రూకు రేవులో ఇటలీ యుద్ధనావలు

బ్రిటిషు విమానదాడి

(రూటరు)

లండను, జూలై 6:—

అడ్మిరాల్టీవారు ఇవాళరాత్రి ఇలా తెలిపారు:—

లిబియాలోని టోబ్రూకురేవులో ఆశ్రయమునందుండిన ఇటాలియను యుద్ధనావలపై బ్రిటిషు నౌకాదళమునకు చెందిన విమానములను, బ్రిటిష్ రాజవిమానదళమునకు చెందిన విమానములు అతిజయప్రదమైన చర్యను సాగించినవి. నౌకాదళమునకు చెందిన యితర విమానజట్లు సిసిలీలోని కటేనియా విమానాశ్రయముపై దాడిసాగించినవి. హాంగర్లు, వర్క్‌షాపులు నాశన మొనర్చబడినవి. తగులబెట్టబడినవి.

కడప పురపాలక సంఘము

యుద్ధనిధికి రు 500 లు ఒసంగుట

జూన్ నెల 29 వ తేది జరిగిన కడప పురపాలక సంఘం సమావేశమునందు యుద్ధనిధికిగాను సభవారు మంజూరుచేసినది 50 రూపాయలు కాదు. 500 రూపాయలను కమిషనరుగారు తెలియచేయుచున్నారు. 50 రూపాయలని లోగడ ప్రచురింపబడినది సరికాదు.

పంజాబు ఎసెంబ్లీ

లాహోరు, జులయి 6:—

పంజాబు ఎసెంబ్లీసభను జూలై 15 తారీఖున గవర్నరు సమావేశపరుచుచున్నట్లు ప్రత్యేక గెజెట్టు ప్రకటన తెలుపుచున్నది.

(అ. ప్రె.)

3 గడియారములు 250 ఫాన్సీ వస్తువులు రు 2/- మాత్రమే

నిరాలోకనకలది, 16 నంబరు లింకు 10 బంగారు ఫ్యాంటీ అను పాకెట్ వాచీ కాలేజాతి నికెల్ కేసు చిన్న డెమ్మా కిష్టువాచ్, 200 అడుగుల పోకస్ గల టార్చ్‌లైట్, 14 కారెట్ గోల్డుగిల్టు పాతికల ఫౌంటెన్ పెన్, చిన్న డెమ్మా పి, టైంపీస్, నేష్టి రేజరు, షేవింగ్ బ్రష్, సోపు, గోల్డుగోల్డుగిల్టు గుండీలు నాలుగు, 240 చిన్నా పొడుగుల యొసంగబడును. పోస్టేజి, ప్యాకింగు ఖర్చు రు 0-14-0

LONDON COMMERCIAL COMPANY,
Post Box No. 27 (A. P. D.) Amritsar (India).

చెవుడు

"డెఫ్ కిల్లర్" అను అద్భుతమైన మందు ఇంకా శీఘ్రముగా పనిచేయునట్లుగా అభివృద్ధిపరుపబడినది. చెవుడు, చీముకారుట, దురద, నొప్పి, చెవులో పొత్తి మున్నగు చెవి వ్యాధులన్నిటిని శాశ్వతముగా పదుర్చునట్లుగా ఋజువుచేయబడినది. ఎంతకాలమునుండి ఉన్న, ఎటువంటి చెవుడైనను పోయి, వారు శుభ్రముగా విన గల్గుదురు. జ్వరములో వచ్చినా, మరి ఏ కారణములవల్ల వచ్చినా కూడా "డెఫ్ కిల్లర్" దానిని లెక్కించివేయును. ఎప్పుడూ అపజయ మెరుగని యీమందువల్ల అనేకమంది గుణము నొందిరి. వెల రూ 5/- పోస్టేజి ఆ. 9. రిఫైండు "డెఫ్ కిల్లర్" మాత్రమే అడుగుడు. మీ కెమిస్టువద్ద లేనిచో మాకు వ్రాయండి.

మహాంబ్రు రెమిడీస్ లిమిటెడ్, పోస్టు బాక్సు 954, బొంబాయి.

హాల్వెల్ శిలావిగ్రహ సత్యాగ్రహము

హక్కు, సుభాష్‌బోసును కలసికొనుననుట

అరెస్టులు యింతవరకు 39

కలకత్తా, జూలై 6:—

హాల్వెల్ శిలావిగ్రహ సత్యాగ్రహము జూలై 8 తారీఖున ప్రారంభింపబడెను. అప్పటినుండియు నిప్పటివరకు 39 మంది అరెస్టుచేయబడిరి. నేడు మూడుజట్లు అరెస్టయిరి. మధ్యాహ్నము 2-15 గంటలకు 5 గురు సత్యాగ్రహులతోకూడిన ఒక దళము హాల్వెల్ శిలావిగ్రహము యొదటికి వచ్చెను. వారిలో యిద్దరు స్త్రీలు పుష్పాలొనిన నిగ్రహము వద్దకురాగా 5 గురు అరెస్టుచేయబడిరి. తరువాతి అరగంటకు ఎరియొక 5 గురు వచ్చి అరెస్టయిరి. తరువాతి మరి ముగ్గురు అరెస్టయిరి. నిన్న అరెస్టయిన 10 మంది నేడు ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు కోర్టులో హాజరు పెట్టబడిరి. జూలై 19 తారీఖువరకు మేజస్ట్రేటు వీరిని రిమాండుచేసెను. (అ. ప్రె.)

ప్రధాని బోసును కలిసికొనును

న్యూఢిల్లీ, జూలై 6:—

కలకత్తా తిరిగిరాగానే బెంగాల్ ప్రధాని బాబుసుభాష్‌బోసుగారిని కలిసికొనునని తెలియుచున్నది. సత్యాగ్రహము చేయుటకు బెదరించినను, బరోపీయులు తోడ్పడెదరని గ్రహిస్తున్నారు ప్రకటించినట్లు ప్రకటనలు గావించినను బెంగాల్ ప్రభుత్వమువారు త్వరపడి నిర్ణయములు చేయరాదనియు, ఒక ప్రకటనలో ప్రధాని ఫజ్లుల్ హక్కుగారు చెప్పిరి. బెదరింపులు, బలవంతములు మానివేసి శాంతముగా, నెమ్మదిగా నిర్ణయము గావించుటకు ప్రభుత్వమువారికి అవకాశ మొసంగవలెను. ఇట్టి అవకాశ మొసంగనచో ప్రభుత్వమువారు సమస్యను విచారింపరని ఆయన చెప్పెను. (యు. ప్రె)

శ్రీ॥ శ్రీ॥ విఠల్‌భాయిపటేలు శిలావిగ్రహము

అహమ్మదాబాదు కొనుహాలులో నుంచుటకు నిర్ణయము

అహమ్మదాబాదు, జూలయి 6:—

దాదాభాయ్‌అమీను అను మునిసిపల్ కౌన్సిలరు శ్రీ॥ శ్రీ॥ విఠల్‌భాయ్‌పటేలు గారి శిలావిగ్రహమును మునిసిపాలిటీకి యిచ్చిరి. ఈశిలావిగ్రహమును కొనుహాలు ఆవరణలో నుంచుటకు రాత్రి అహమ్మదాబాదు మునిసిపాలిటీవారు తీర్మానించిరి. (అ. ప్రె.)

అ. భా. విద్యార్థిసభ

జూలై 14 తారీఖున కౌన్సిలు సమావేశము

లక్నో, జూలై 6:—

ప్రస్తుత అంతర్జాతీయ స్థితిగతులను విచారించుటకు జూలై 14 తారీఖున అ. భా. విద్యార్థిసభ కార్యవర్గము లక్నోలో సమావేశమగును. విద్యార్థుల విచ్ఛిన్నదశను నేర్పరుచుటయు, దేశములో అంతేకలహములు లేకుండ జూచుటకు విద్యార్థులకు పైనిక శిక్షణ మొసంగు విషయమును సభలో విచారింపబడును. (అ. ప్రె.)

బొంబాయిలో మద్యపాననిషేధము

ప్రభుత్వమువారు రెండవప్రకటన చేయవలసిన అవశ్యకత

కాంగ్రెసు పార్లమెంటరీ నిర్ణయము

బొంబాయి, జులయి 6:—

మద్యపాననిషేధమునకు సంబంధించిన కాపసఫులవిషయమై హైకోర్టువారు గావించితీర్పువలన నుత్పన్నమైన స్థితిగతులు నేడు బొంబాయి ఎసెంబ్లీకాంగ్రెస్ పార్లమెంటరీపార్టీలో తీర్పుముగా చర్చింపబడెను. ప్రభుత్వమువారు మద్యపాన నిషేధమును కొనసాగించుటకు హృదయపూర్వకముగా కోరుచో మద్యపాననిషేధమును న్యాయసమ్మతముగా జేయుటకు క్రొత్తప్రకటన గావింపవలెనని రెండుగంటలు చర్చ జరిగినతరువాత సభవారు అభిప్రాయపడిరి.

ప్రాహిబిషనుబోర్డునందలి కాంగ్రెస్ సభ్యులను కే. ఎమ్. మున్షీ, డాక్టరు గిల్డరు, ఎమ్. జె. నూరీ గారలు వెంటనే ప్రభుత్వమునకు వ్రాసి ఇందు విషయమై ప్రభుత్వమువా రేమిచేయవలచినో కనుగొనవలెనని నిర్ణయింపబడెను. (అ. ప్రె)

ప్రాహిబిషనుబోర్డుసభ్యులు యిందునిమిత్తమై గవర్నరు కొక ఉత్తరము వ్రాసినట్లుగూడ యునైటెడ్ ప్రెస్సువారికి తెలియుచున్నది. స్థితిగతుల నన్నిటిని పృష్ఠపరుచుచు పార్టీనాయకుడు సమగ్రమగు ప్రకటన గావింపవలెనని నిశ్చయింపబడెను. (యు. ప్రె.)

భారత కాంగ్రెసు కార్యసంఘపు సలహా కోరబడుట

బొంబాయి, జూలై 7:—

హైకోర్టువారి తీర్పువల్ల మద్యపాననిషేధమునకు ఏర్పడిన అటంకము తొలగించి, మద్యపాననిషేధోద్యమమును బొంబాయి గవర్నరుగారు కొనసాగించనచో ఎట్టినిర్ణయ మైకొనవలెనో సలహా యియ్యవలసినదని బొంబాయిప్రాంతీ కాంగ్రెసుకమిటీ భారత కాంగ్రెసు కార్యవర్గమును కోరెను. బొంబాయి గవర్నరుగారి వైఖరిని గురించి తాము చేసిన తీర్మానముయొక్క ప్రతిగూడ పంపెను. (అ. ప్రె.)

కలకత్తారేడియో సరాసరి పోవుట

కలకత్తా, జూలై 6:—

భద్రకు జాబితాలనుగ్రహ్య రైలుమార్గం సరి చేయబడినందున 8 వ తేదినుండి రైళ్ళు సరాసరి పోవునని యు, ప్రయాణీకులకు మామూలు మార్గమున టిక్కెట్లు యివ్వబడునని యు ఈ. ఎస్. రైల్వేఅధికారులు ప్రకటించిరి. కలకత్తాలో 6 వ తేదీన బయలుదేరిన మదరాసు మెయిలు సరాసరి పోవును. గూడ్సురైళ్ళు సరాసరి ఎప్పటినుండి నడిచేది ముందుముందు ప్రకటించబడును. (అ. ప్రె.)

సింధులో ఎండచావులు

కరాచి, జూలై 6:—

ఈ వారములో ఎండవడి జాస్తీగా మన్నందున చావుల సంఖ్య అధికమగుచున్నది. రాష్ట్రపు లోభాగములనుండి వచ్చిన వార్తలబట్టి సుమారు 30 మంది చనిపోయిరని తెలియుచున్నది. ఇవి కాక సుక్కూరు జిల్లాలో 13, జాకోబాబాదులో 6, లర్కానా, నవాబ్ షేహరులను చెరి ఐదుగురు చనిపోయిరి. (అ. ప్రె)

శ్రీ॥ శ్రీ॥ ఇ. సీతారామశాస్త్రిగారు

నెల్లూరు, జూలై 5:— నెల్లూరు సుప్రసిద్ధ పండితులగు శ్రీ ఇనకోలను సీతారామశాస్త్రిగారు స్వగృహమున మరణించిరి. వీరు వ్యాకరణము, వేదాంతము, పురాణములు, కర్మశాస్త్రము, మొదలగు శాస్త్రములం దిరువదిపండితులు. ఎల్లపుడును గ్రంథావలోకనమునుచేయుచుండెడివారు. వీరు ఈనెల తే 1 ది మరణించిరి. (స్వ. వి.)

కాంగ్రెసు స్వాతంత్ర్య నిశ్చయము

ఆంధ్రపత్రిక

1940 సం॥ జూలై 8 తేది సోమవారము

మీవస్తువు మంచిదని ఎలా తెలుస్తుంది?

ఆంధ్రపత్రికలో

అడ్వర్టైజు చేస్తేనే!

కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్ర్య ప్రకటన గోరుట

వెంటనే కేంద్రమున జాతీయ ప్రజాప్రభుత్వమును నిర్మించవలెను

యుద్ధ సహకార మా షరతు మీదనే

కాంగ్రెసు కార్యసంఘంవారి తీర్మానం

ఢిల్లీ, జూలై 7:—

"భారతదేశానికి పూర్ణస్వరాజ్యము యియ్యబడునని నిర్ధారణగా తెలుపుతూ బ్రిటను దొరతనంవారు వెంటనే ఒక ప్రకటన చెయ్యవలెను. ఇందుకు మొదటి ప్రయత్నంగా సెంటరులో తాత్కాలికమైన జాతీయప్రభుత్వమును యేర్పరచవలెను. ఈ జాతీయ ప్రభుత్వము భారతశాసనసభలసభ్యుల సంపూర్ణ విశ్వాసమును బడయగలిగినదిగా వుండవలెను. అన్ని రాష్ట్రాలలోను బాధ్యతాయుతప్రభుత్వాలు యేర్పడవలెను. ఈ రాష్ట్రీయ ప్రభుత్వాలు భారత జాతీయ ప్రభుత్వానికి ప్రతి విషయంలోను సహకారం చేస్తూ వుండవలెను." అనేది యీ వాళ భారత కాంగ్రెసు కార్యసంఘసభలో ఆమోదించబడిన తీర్మానం యొక్క ముఖ్యసారాంశము. (అ. ప్రె)

కాంగ్రెసు కార్యసంఘసభ ముగియుట

ఢిల్లీ, జులయి 7:—

ఈనెల 8 వ తేదీనుంచి యీవాళ సాయంకాలందాకా 5 రోజులు వరుసగా యిక్కడ భారత కాంగ్రెసు కార్యసంఘసభలు జరిగాయి ఈవాళ సాయంకాలం 6 గంటలతో సభలు ముగిశాయి. ఇండియాకు పూర్ణస్వరాజ్యము యియ్యబడునని నిర్ధారణగా తెలుపుతూ బ్రిటను దొరతనంవారు వెంటనే ఒక ప్రకటన చెయ్యవలెను. అనే అభిప్రాయం గల ఒక తీర్మానము కొద్ది వాక్యాలలో వ్రాయబడి ఆమోదించబడెను.

తీర్మానం యేకగ్రీవంగా ఆమోదించబడుట

ఈమధ్య సిమ్లాలో రాజప్రతినిధి గాంధిమహాత్మునకు తెలిపిన సంగతులనుగురించి కార్యసంఘంవారు యీ 5 రోజులలోను 50 గంటలసేపు చర్చించారు. దేశంలో అన్ని రాష్ట్రాలలోను యేర్పడిన పరిస్థితులను గురించిన్నీ అయిరోపాఖండంలో జరుగుతూవున్న యుద్ధంలో ముఖ్యంగా జూనెలలో జరిగిన గొప్ప ఘటనలనుగురించిన్నీ కార్యసంఘంవారు బాగా ఆలోచించారు. ఈలాగు ఆలోచించినమీదటనే ఇండియాకు పూర్ణస్వరాజ్యము యియ్యబడు నని బ్రిటను దొరతనంవారు వెంటనే ప్రకటించవలెనని దొరతనంవారిని కోరడానికి సభవారు నిశ్చయించారు. ఈ తీర్మానం యేకగ్రీవంగా ఆమోదించబడింది.

ఈనెల 25 వ తేదీని మళ్లీ కార్యసంఘసభ జరుగనుండుట

అయిరోపాఖండంలోను యితరఖండాలలోను పరిస్థితులు క్షణక్షణానికి మారిపోతూవున్నందున మళ్లీ యీనెలలోనే కార్యసంఘసభను జరపడానికి సభవారు నిశ్చయించారు. ఈనెల 25 వ తేదీని పూనాలో మళ్లీ భారతకాంగ్రెసు కార్యసంఘసభ జరుగనుండును.

భారతకాంగ్రెసు కార్యసంఘసభను కూడా జరుపుట

ఈనెల 27 వ తేదీన పూనాలో భారతకాంగ్రెసు సంఘసభను జరపడానిని కూడా కార్యసంఘంవారు నిశ్చయించారు. కార్యసంఘంవారిదివరకు అవలంబించిన పద్ధతిని పూనాలో భారతకాంగ్రెసుసంఘంవారు స్థిరపరుస్తారు.

నాయకుల ప్రయాణాలు

గాంధిమహాత్ముడు సపరివారంగా యీవాళ న ఢిల్లీనుంచి వార్ధాకు బయలుదేరారు. నేటుజువాలాలు బజాజుగారు కూడా గాంధిమహాత్మునితోనే వార్ధాకు వెళ్లారు. వీరందరు గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసులో బయలుదేరారు డాక్టరు రాజేంద్రప్రసాదుగారు రేపీళరాత్రి పాట్నాకు బయలుదేరుతారు. వల్లభాయిపటేలు, భూలాభాయిదేశాయి, ఆచార్య కృపాలనీగార్లు రేపుప్రొద్దున్న ఢిల్లీనుంచి బొంబాయి వెళతారు. మౌలానా అబులకలాం ఆజాదు, పండిత జవహర్‌లాలునెహ్రూగార్లిద్దరూ తిప్పతక్కిన వారందరూ కూడా యీవాళరాత్రి కొందరూ, రేపు వుదయం కొందరు ఢిల్లీనుంచి తమతమ పట్టణాలకు వెళ్లిపోతారు. (అ. ప్రె)

స్వరాజ్య తీర్మానం

పూర్తి వివరాలు

ఢిల్లీ, జూలై 7:—

ఈవాళ భారతకాంగ్రెసు కార్యసంఘసభలో భారత స్వరాజ్యమును గురించి యీదిగువను వ్రాయబడిన తీర్మానం యేకగ్రీవంగా ఆమోదించబడెను.

"అయిరోపాఖండంలో జరుగుతూవున్న యుద్ధంలో మిళ్లీలి ప్రమాదకరములైన మార్పులు యిప్పుడు కలిగినందున ఇండియాలో ప్రజలలో వివిధపార్టీలవారికిన్నీ-ప్రజలకున్ను దొరతనంవారికిన్ని వెంటనే సమాధానమును కలుగజేయడానికి అందరూ గట్టి ప్రయత్నం చెయ్యవలెనని ఇండియామంత్రి రాజప్రతినిధి మొదలైన ప్రభుత్వపక్షంవారున్ను భారతరాజకీయ నాయకులున్ను కూడా యిప్పుడు చాలా ప్రకటనలను చేస్తున్నారు. దీనిని గురించి కాంగ్రెసువారు నిశ్చితాభిప్రాయము నిప్పుడు వెల్లడించవలసిన అవశ్యకత కలిగింది. ప్రపంచ పరిస్థితులలో ముఖ్యంగా అయిరోపాఖండ పరిస్థితులలో యిటీవల జరిగిన మార్పులనుబట్టి కార్యసంఘవారిప్పుడు మళ్లీ యీవ్యవహారాల నన్ని సాకల్యంగా సింహావలోకనం చేశారు

భారతదేశ స్వాతంత్ర్య ప్రకటన

భారతదేశానికు సంపూర్ణ స్వాతంత్ర్యమును బ్రిటను దొరతనంవారు వెంటనే అంగీకరించడంవల్లనే యిప్పుడు ఇండియాలోను బ్రిటనులోను కలిగిన పరిస్థితులన్ని సరిచక్కరించబడుతాయిగాని మరేవిధంగాను పరిష్కరించబడవన్న నమ్మకము కార్యసంఘంవారి కిప్పుడు వెనుకటికంటె మరింత స్పష్టంగా కలిగింది. కాబట్టి బ్రిటను దొరతనంవారు వెంటనే యీ రీతిగా నిర్ధారణగా ఒక ప్రకటనను చేయవలెను

భారత జాతీయప్రభుత్వము

దీనిని కొనసాగించడానికి మొదటి ప్రయత్నంగా సెంటరులో యిప్పుడు తాత్కాలికమైన జాతీయప్రభుత్వమును యేర్పరచవలెను. భారత శాసనసభలకు ప్రజలచేత యెన్నుకొనబడిన మూడవవంతి సభ్యుల విశ్వాసమును యీ తాత్కాలిక భారత జాతీయ ప్రభుత్వము పూర్తిగా బడయగలిగినదిగా వుండవలెను.

రాష్ట్రాలలో బాధ్యతాయుత ప్రభుత్వాలు

అన్ని రాష్ట్రాలలోను బాధ్యతాయుత ప్రభుత్వాలు యేర్పడవలెను. ఈ ప్రభుత్వాలన్నీ భారత జాతీయప్రభుత్వమునకు అన్ని విషయాలలోను పూర్తిగా సహకారం చేస్తూవుండవలెను

ఈ ప్రకటన జరగకపోతే తక్కిన పనులేవీ సరిగా జరగవనుట

బ్రిటను దొరతనంవారి రీతిగా వెంటనే నిర్ధారణగా వర ప్రకటనను చేయడమున్న దానితోపాటుగానే సెంటరులో జాతీయప్రభుత్వమును యేర్పరచడమున్ను జరిగితేగాని దేశరక్షణం నిమిత్తం దేశములోని భౌతిక నైతిక సంపదలన్నిటిని కేంద్రీకరింపచేయడానికి జరుగవలసిన ప్రయత్నం సమగ్రంగా జరగదు. భారతీయులకు రాజ్యాధికారాలు స్వాతంత్ర్యం కలిగితే గాని వారు మనఃపూర్వకంగా సహాయం చేసినవారు కాబోదురు. ఈరీతిగా దొరతనం వెంటనే చేసినట్టయితే భారతదేశ రక్షణం నిమిత్తం జరగవలసిన యేర్పాటులన్నీ సమగ్రంగా జరిగేటట్లు భారత కాంగ్రెసువారు సర్వశక్తులను వుపయోగించి పనిచేస్తారు. అనే తీర్మానం యీవాళ భారత కాంగ్రెసు కార్యసంఘసభలో యేకగ్రీవంగా ఆమోదించబడెను (అ. ప్రె.)

సిమ్లా నాయకుల అభిప్రాయాలు

సిమ్లా, జూలై 7:—

"కార్యసంఘంవారి తీర్మానం ధోరణి యీరీతిగానే వుంటుందని మే మందరమూ మొదటినుంచి అనుకుంటూనే వున్నాము. ఈ మధ్య హరిజనపత్రికలో వెలువడిన గాంధిమహాత్ముని వ్యాసాలలోని భావాలను యీ తీర్మానం అనుసరిస్తూనేవుంది. భారతదేశ స్వాతంత్ర్యమును బ్రిటనుదొరతనంవారు నిర్ధారణగా అంగీకరించవలెను. రాజప్రతినిధి కార్యనిర్వాహక సంఘ సభ్యుల సంఖ్యను హెచ్చించినంత మాత్రంవల్ల లాభంలేదు, అని గాంధిమహాత్ముడు వ్రాస్తూనే వున్నాడు. కాంగ్రెసు నాయకులందరూ కూడా యీలాగే చెబుతూవున్నారు. గనుక కార్యసంఘంవారి రిటువంటి తీర్మానం చెయ్యడంలో హాశ్చర్యమేమీ లేదుగాని "దొరతనంవారీలాటి ప్రకటనను చేస్తేగాని యుద్ధకార్యాలను జయప్రదంగా నెరవేర్చడంలో కాంగ్రెసువారు దొరతనంవారికి సహాయం చెయ్యజాలరు." అని కార్యసంఘంవారు తీర్మానించడం మాత్రం చాలా హాశ్చర్యకరంగానే వుంది. దేశంలో అత్యధికమైన పలుకుబడిగల యితర రాజకీయ పార్టీల నాయకులు యిటువంటి మరతులను కోరకుండానే దొరతనంవారికి యుద్ధకార్యాలలో సహాయం చేస్తామని యిటీవరకే వాగ్దానం చేసివున్నారు. గనుక కాంగ్రెసువారి భావాలు యితర పార్టీలవారి భావాలకు పూర్తిగా విరుద్ధంగా వున్నాయి. కాంగ్రెసువారిటువంటి మరతును కోరడం సెంటరులో జాతీయ ప్రభుత్వమును యేర్పరచడానికి కూడా ప్రబలమైన నిరోధకంగానే వుంది. బ్రిటను దేశంలోను యితర అధినివేశనాలలోను అన్ని రాజకీయ పార్టీల వారున్నూ యేవిధమైన మరతులను కోరకుండానే యుద్ధకార్య నిర్వహణంలో మనఃపూర్వకంగా తోడ్పడి పనిచేస్తున్నారు. గనుక ఇండియాలో కూడా అన్ని రాజకీయపార్టీలవారున్నూ యిటువంటి భావం చేతనే పనిచేయవలెను. లేకపోతే యిండియాలో జాతీయ ప్రభుత్వమును యేర్పరచడానికి వీలుండదు. గవర్నరు జనరలకు విశ్వసనీయమైన భారత ప్రభుత్వవర్గానికి దైనందిన ప్రభుత్వ కార్యనిర్వహణంలో అత్యధికమైన పలుకుబడి విధిగా కలుగుతుంది.

కాంగ్రెసువారి అభిప్రాయం యీ తీర్మానం మూలంగా వెల్లడిఅయింది వేరువేరు పార్టీల నాయకులతో రాజప్రతినిధి సంభాషణలు కూడా ముగింపుకు వచ్చాయి. ఈసంభాషణల సారాంశాలను వాటిని గురించి రాజప్రతినిధి అభిప్రాయాలను ఇండియా మంత్రి త్వరలోనే పార్లమెంటువారికి తెలియజేస్తాడు. తానీలాగు చేస్తానని యీమధ్య పార్లమెంటు సభలో ఇండియామంత్రియే చెప్పాడు. "అని సిమ్లా రాజకీయ నాయకులు మా విలేఖరితో చెప్పారు. (అ. ప్రె)

సర్ సికందరు ఫజులులు హకుగార్ల సంభాషణలు

అల్పాహారవిందుకు కాంగ్రెసు నాయకులుకూడ వచ్చుట

ఢిల్లీ, జూలై 7:—

పంజాబు ప్రధానమంత్రి సర్ సికందరు హయత్ ఖానుగారున్నూ బెంగాలు ప్రధాన మంత్రి ఫజలులు హకుగారున్నూ యీవాళ సాయంకాలం లాలా శంకరలాలుగారి యింట్లో జరిగిన అల్పాహారవిందుకు వచ్చారు. ఈ విందుకు సి. రాజగోపాలాచారి, శ్రీమతి సరోజినీదేవి, డాక్టరు పట్టాభి సీతయ్యగారు మహమ్మదు, ఖాను అబ్దులు గఫూరుఖానుగార్లు మొదలైన కాంగ్రెసు నాయకులు కూడా వచ్చారు వీరందరూ కలిసి సాంఘిక సమస్యను గురించి సంభాషించారు.

అటుతరువాత సర్ సికందరు, ఫజలులు హకుగార్లిద్దరూ ఖాన్సాహెబుల ప్రతిఘటనం మొదలైన విషయాలను గురించి ప్రత్యేకంగా మాట్లాడారు.

భారత కాంగ్రెసు కార్యసంఘంవారు స్వరాజ్యమును గురించి చేసిన తీర్మానము ప్రతిని మా విలేఖరి సర్ సికందరుగారికిచ్చి మీ అభిప్రాయమేమని అడిగినదానికి సర్ సికందరుగారి ప్రశ్నకు జవాబు చెప్పలేదు

సర్ సికందరుగారిరాత్రి ఫ్రాంటియరు మెయిలులో ఢిల్లీనుంచి లాహోరుకు బయలుదేరారు. (అ. ప్రె.)

వజీరుస్థాన

కాంగ్రెసు రాయబారం

సమరసభావప్రయత్నం

వర్కింగుకమిటీతీర్మానం

ఢిల్లీ, జూలై 7:—

ఈవాళ యిక్కడ జరిగిన భారత కాంగ్రెసు కార్యసంఘ సభలో వజీరుస్థానమును గురించి కూడా ఒక తీర్మానం ఆమోదించబడింది.

"భూలాభాయి దేశాయి అసఫాలీ గార్లు వజీరుస్థానం వెళ్లి ఇండియా సరిహద్దు ప్రాంతంలో నివసిస్తూ వున్న వజీరులు మొదలైన తెగల నాయకులతో వారు సరిహద్దు రాష్ట్రంలో సలుపుతూ వున్న దోపిడులు మొదలైన వాటిని గురించి సాకల్యంగా చర్చించవలెను."

అని కార్యసంఘంవారు తీర్మానించారు.

"సరిహద్దురాష్ట్రంలో రాష్ట్రీయ కాంగ్రెసు సంఘంవారు కొంతమంది ప్రతినిధులను వజీరుస్థానమునకు పంపడానికి నిశ్చయించారు ఇండియా సరిహద్దులో నివసిస్తూ వున్న తెగలవారు తరుచుగా సరిహద్దురాష్ట్రంలో దారిదోపిడులు బందిపోటులు మొదలైనవాటిని జరుపుతూ వున్నందున యీలాటి దురాగతాలను వారు మానేసేలాగు వారి నాయకులతో రాయబారాలను జరపడానికి తమ ప్రతినిధులను సరిహద్దు రాష్ట్రానికి పంపవలెనని రాష్ట్రీయ కాంగ్రెసు సంఘంవారు నిశ్చయించారు. ఈలాగు చేస్తే సరిహద్దు జాతులవారు సరియైనదారికి వస్తారనిన్నీ సరిహద్దురాష్ట్రాలలోవున్న ప్రజలకున్ను, దోపిడులను చేస్తూవున్న తెగలవారికిన్నీ స్నేహభావం కలుగుతుందని రాష్ట్రీయ కాంగ్రెసువారు గట్టిగా నమ్ముతున్నారని ఖాను అబ్దులు గఫూరుఖానుగారు భారత కాంగ్రెసు కార్యసంఘసభలో చెప్పారు. ఈవిషయంలో రాష్ట్రీయకాంగ్రెసు సంఘంవారితో భారతకాంగ్రెసు కార్యసంఘంవారు పూర్తిగా యేకీభవిస్తున్నారు. కాంగ్రెసు ప్రతినిధులు వజీరుస్థానువెళ్లి అక్కడి ప్రజల ఆర్థిక పరిస్థితులను తెలుసుకొనవలెను. తమకు వీలైనంతవరకు రాష్ట్రీయ కాంగ్రెసువారు సరిహద్దు తెగలవారికి సహాయం చెయ్యవలెను. వారిలాగు బందిపోటులను దారిదోపిడులను చేయడానికిగల కారణమునుకూడా కాంగ్రెసు ప్రతినిధులు తెలుసుకోవలెను" అని రాష్ట్రీయకాంగ్రెసు సంఘంవారు నిశ్చయించారు. ఇందుకు అనుమతి నియ్యవలసిందని అవసరమైతే రాష్ట్రీయ దొరతనంవారు తమ ఆఫీసరులలో వకరిని కూడా కాంగ్రెసు ప్రతినిధులతో వజీరుస్థానుకు పంపవలసినదని రాష్ట్రీయకాంగ్రెసువారు రాష్ట్రీయ ప్రభుత్వంవారికి తెలియజేశారు. దానికి ఇండియా దొరతనంవారి అనుమతి అవసరం కావడంవల్ల రాష్ట్రీయదొరతనంవారు రిండియా దొరతనంవారికి వ్రాశారు. ఇండియా దొరతనంవారు అనుమతి నియ్యడానికి వీల్లేదని తెలియజేశారు. దానికి కారణాలను వారు తెలుపలేదు ఇండియా దొరతనంవారాలాగు నిశ్చయించి అనుమతి నియ్యకపోవడం మిక్కిలి శోచనీయము "ఇండియా సరిహద్దులోవున్న తెగలవారి పట్ల భారత కాంగ్రెసువారికి సంపూర్ణమైన సానుభూతి వుంది. వారితో స్నేహభావమును కలిగి వుండాలనిన్నీ, వారి కష్టాలను పంచుకోవాలనిన్నీ వీలైనంతవరకు వారికి సహాయం చేయవలెననిన్నీ, వారి బిడ్డలకు చదువు చెప్పించవలెననిన్నీ వారికి వైద్యశాలల నేర్పరచవలెననిన్నీ ఆరోగ్యపారిశుధ్యాలనుగురించి వారికి బోధించవలెననిన్నీ కాంగ్రెసువారు మొదటినుంచీ కోరుతూనే వున్నారు. గనక సరిహద్దు తెగలవారి నాయకులు కూడా కాంగ్రెసువారిపట్ల యిటువంటి సద్భావముతోనే కలిగివుంటారని కాంగ్రెసువారు నమ్ముతున్నారు. ఈ తెగలవారిలో కొందరు తరుచుగా సరిహద్దు రాష్ట్రంలో బందిపోటులు, దారిదోపిడులు మొదలైనవాటిని జరుపుతున్నారు. ఆ ప్రాంతంలో దారిద్ర్యం చాలా హెచ్చుగా వుండడంవల్లనే వారీలాటి అక్రమ కార్యాలను చేస్తున్నారు, గాని రాజకీయములైన కారణాలవల్ల చేయడంలేదని కాంగ్రెసువారు నమ్ముతున్నారు. లేదా రాజకీయ ఉద్దేశాలు కలయితరులదుర్బోధనలను విని యీ తెగలవారిలాటి అక్రమ కార్యాలను చేస్తున్నారని కూడా కాంగ్రెసువారు నమ్ముతున్నారు.

భూలాభాయి దేశాయి, జనాబు అసఫాలీ గార్లు భారత కాంగ్రెసు కార్యసంఘంవారి ప్రతినిధులుగా వజీరుస్థానమునకు వెళ్లవలెను. ఈప్రతినిధి వర్గానికి భూలాభాయిగారు నాయకుడుగా వుండవలెను. రాష్ట్రీయకాంగ్రెసు ప్రతినిధులు చేయవలసిన పనిని యీ నాయకు లిద్దరు వజీరుస్థానులో చేయవలెను. వీరిద్దరూ వజీరుస్థానువెళ్లడానికి అన్ని సౌకర్యాలను సమకూరుస్తారని యీ సంఘంవారు నమ్ముతున్నారు. వీరిద్దరూ వెంటనే వజీరుస్థానువెళ్లి అక్కడి నాయకులతో సంభాషించవలెను. వాటి ఫలితమును కార్యసంఘంవారికి తెలియజేయవలెను. సరిహద్దు తెగలవారు తమరాష్ట్రంలో బందిపోటులను జరుపుతూ వుండడానికిగల కారణాలను సరిహద్దు రాష్ట్రం ప్రజలు తెలుసుకోవలెను. వీరు భయపడగూడదు. సరిహద్దు తెగలవారితో స్నేహమును కలుగజేసికోవడానికి క్రమక్రమంగా ప్రయత్నం చేస్తూవుండవలెను" అనే తీర్మానంకూడా యీవాళ భారతకాంగ్రెసు కార్యసంఘసభలో ఆమోదించబడెను. (అ ప్రె.)

వజీరుస్థానుమునుగురించి పఠాలానా అబులు కలాం అజదుగారి ప్రకటన

ఢిల్లీ, జూలై 7:—

"సరిహద్దు రాష్ట్రమునకు చేరువగానున్న ప్రాంతాలలో నివసిస్తూవున్న వజీరులు మొదలైన తెగలవారుమిక్కిలిగిరుచుగా సరిహద్దురాష్ట్రంలో బందిపోటులు మొదలయిన అక్రమాలను జరుపుతూ వుండడంవల్ల ఆరాష్ట్రంలో ప్రజల ప్రాణమాన విత్తాల కేవిధమైన రక్షణలు లేకుండా వున్నాయి. బాధకష్టాలు చాలా అధికమవుతున్నాయి అందువల్ల సరిహద్దురాష్ట్రంలో వున్నవారికిన్నీ యీతెగలవారికిన్నీ విరోధాలు చాలా అధికమవుతున్నాయి. దీనినిగురించి భారత కాంగ్రెసు కార్యసంఘంవారు చాలాకాలం నుంచిన్నీ ఆలోచిస్తూనేవున్నారు. ఈతెగలవారితో స్నేహభావం కలుగజేసికోవలసిందని సరిహద్దురాష్ట్రంలో కాంగ్రెసునాయకులైన ఖాను అబ్దులుగఫూరుఖానుగారు మొదలైనవారిని భారత కాంగ్రెసు కార్యసంఘంవారు కోరారు. వారు తమప్రతినిధులను వజీరుస్థానుకు పంపించడానికి నిశ్చయించారు గాని అందుకు దొరతనంవారు అనుమతి నియ్యలేదు. కాబట్టి కార్యసంఘంవారిప్పుడు మళ్లీ ఢిల్లీలో అబ్దులుగఫూరుఖానుగారితో దీనినిగురించి ఆలోచించారు. కార్యసంఘసభ్యులలో యిద్దరు అనగా భూలాభాయి అసఫాలీగార్లు కాంగ్రెసు ప్రతినిధులుగా వజీరుస్తాను వెళ్లవలెనని కార్యసంఘంవారు తీర్మానించారు. వీరక్కడికి వెళ్లడంవల్ల చాలా మేలు కలుగుతుందని నేను నమ్ముతున్నాను. వీరు అక్కడికి వెళ్లడానికి దొరతనంవారన్నిసౌకర్యాలను కలిగిస్తారని కూడా నేను నమ్ముతున్నాను, ఇండియాకు చుట్టుపట్లవున్న అన్ని దేశాలవారితోను అన్ని తెగలవారితోను స్నేహభావం కలిగివుండడమే కాంగ్రెసువారికి మొదటినుంచి ప్రధానమైన ఆశయంగావుంది. కాంగ్రెసువారికి అవకాశం కలుగగానే వారీవిషయంలో చాలా శ్రద్ధగా పనిచేస్తారు. ఇండియాకు స్వరాజ్యంవస్తే భారతీయులు తమ సరిహద్దులను కాపాడుకోగలగడానికి తగినబలము వారికి కలుగుతుంది కాని యిరుగుపొరుగువారితో స్నేహభావం కలిగివుండడంవల్లనే నిజమైనబలం కలుగుతుంది. వారి కష్టాలను మేము, మా కష్టాలనువారు తెలుసుకోవాలి. ఆ రీతిగా వారిదేశంలోను మాదేశంలోను కూడా ఆర్థికాభివృద్ధి, శాంతి, రక్షణమొదలైనవి కలుగుతాయి" అని భారత కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబులకలాం ఆజదుగారు ప్రకటించారు. (అ. ప్రె)

సత్యమూర్తిగారి అభిప్రాయం

మదరాసు, జూలై 8:—

నిన్న ఢిల్లీలో భారతకాంగ్రెసు కార్యసంఘ సభలో యేకగ్రీవంగా ఆమోదించబడిన భారత స్వరాజ్యతీర్మానం అత్యధికమైన రాజనీతిజ్ఞతను వెల్లడిస్తూ వుండడమేగాక అనుష్ఠానయోగ్యమైనదిగా కూడా వుంది. ఇప్పటు కాలంయొక్క నిలువ చాలా అధికమయింది గనుక దొరతనంవారు ఒక్క నిమిషమైనా ఆలస్యం చెయ్యకుండా కాంగ్రెసువారి సూచనలకు అంగీకరించవలెను. ఈ విషయంలో యేవిధమైన ఆలస్యం చెయ్యకూడదు. విజిషు దొరతనం వారికిన్నీ యీమధ్య దొరతనం వారికిన్నీ జరిగిన ఒడంబడిక లాంటిదే ఇండియా-బ్రిటను దొరతనాలకు కూడా జరగవలెను. భారతశాసనసభలకు యెన్నుకోబడిన సభ్యుల విశ్వాసమును బడయగల భారతజాతీయ ప్రభుత్వమును యేర్పరచవలెనని కార్యసంఘంవారు కోరినమేరకు చాలా సహేతుకమైనది. యిది మితిమీరిన మరతని యెవరూ అనజాలరు. అన్ని రాష్ట్రాలలోను ఎల్లి వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వాలు యేర్పడవలెను ఈ ప్రభుత్వాలన్నీ భారతజాతీయప్రభుత్వానికి పూర్తిగా సహకారం చేస్తూవుండాలి. ఇప్పటు రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యులుగా వున్నవారి కందరికి యూరోపియనులకు భారతీయులకు కూడా విభేదమయిచ్చి పంపివేయవలెను. వారిని యితర పనులలో నియమించవలెను. దొరతనంవారు దీనికి అంగీకరిస్తే కాంగ్రెసువారు సర్వశక్తులను వినియోగించి సహాయం చేస్తారని కార్యసంఘంవారు స్పష్టంగా వ్రాశారు గనుక దొరతనంవారు వుదారభావంతో వెంటనే యీ మరతులకు అంగీకరించవలెను." అని మదరాసు కాంగ్రెసుకమిటీ మెంబరు ఎస్. సత్యమూర్తిగారు ప్రకటించారు. (అ. ప్రె)

పంజాబు అసెంబ్లీ

15 వ తేది రహస్య సమావేశం

లాహోరు జూలై 7:—

పంజాబు అసెంబ్లీ 15 వ తేది సమావేశమవుతుంది ప్రధాని సికందరుగారు సమావేశము రహస్యముగా జరుగవలెనని ప్రతిపాదించారు. (అ. ప్రె)

వర్కింగ్ కమిటీనుండి స॥ హా॥ గాంధి రాజీనామా

అహింసవిషయమున అభిప్రాయ భేదము

న్యూఢిల్లీ, జూలై 8:—

ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖానుగారు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీనుండి రాజీనామానిచ్చెను.

ఉదయము పేపరులకు బయలుదేరుటకు పూర్వము తన రాజీనామా విషయమై ఆయన యిట్లు చెప్పెను:—

భారత స్వాతంత్ర్యపోరాటమునకు మాత్రమే అహింసావిధానమును వర్తింపజేయుచున్నట్లు వర్కింగ్ కమిటీవారి తీర్మానమువలన స్పష్టమగుచున్నది. ఇది యేవిధముగా నెంతవరకు వర్తింపజేయబడవలెనో నేను చెప్పజాలను. భవిష్యత్తే దానిని తెలుపగలదు. ఈ ముఖ్య నాయకవర్కింగ్ కమిటీలో నుండుట కష్టమగుచున్నది. కనుక రాజీనామా నిచ్చుచున్నాను. నాసోదరులగు ఖుదా బిద్మత్ గారలకు నేను బోధించిన అహింస యింతకంటె చాల విశాలమైనది. అది మనజీవితములకు వర్తించును. ఇదివీరికి వలువగలది. అహింసయొక్క ప్రయోజనమును మనము పూర్తిగా గ్రహించుకొన్నగాని సరిహద్దుప్రజలకు అనర్థదాయకముగా పరిణమించిన ఘోర కలహములు అంతరింపవు. ఖుదా బిద్మత్ గారులు అహింసామార్గము నవలంబించిన తరువాత ఈ కలహమును ఆగిపోయెను. అహింస పఠానుల ధైర్యమును పెంపొందింపజేసెను. ఇప్పటివరకు పఠానులకు యితరులకంటె రజోగుణము హెచ్చుగ నుండుటచేత అహింసవలన వారు యితరులకంటె యెక్కువగా లాభపడ గలిగిరి. అహింసవలనగాని మనము మనలను బాగుగా రక్షించుకొనజాలము. ఖుదా బిద్మతు గారులు ఆను పద్మమునకు అర్థము యితరులప్రాణమును తీయకుండ తమ ప్రాణముల నర్పించుట యని యర్థము. ఈ సార్థకనామమునకు ఖుదా బిద్మతుగారులు తగియుందురుగాక!

(యు. ప్రె.)

మహాత్ముని వైఖరి

హిట్లరుకు లొంగుబాటే

స్టేట్సుమెను పత్రిక వ్యాఖ్య

కలకత్తా, జూలై 8:—

మహాత్ముని వైఖరిని తీవ్రముగ విమర్శించుచు స్టేట్సుమెను పత్రిక ఇట్లు వ్రాయుచున్నది:—

ఇంగ్లండు, ఇండియా, హిట్లరు ముస్సోలినీలకు లొంగిపోవలెనని మహాత్ముడు చేయుచున్న బోధ శాసనసభలలో అధికసంఖ్యాకముగా నున్న కాంగ్రెసు పార్టీలకు నచ్చినదా? దేశరక్షణవిషయములో వాటికైనా ఖరికికూడ యిట్టి దేనా? వారిలో యెంతమంది హిట్లరును ఆహ్వానించి లొంగుబాటు చూపుటకు తయారుగానున్నారు?

ఇండియా సంపూర్ణ స్వారిపాలనాధికారమును గుర్తించుచో, కాంగ్రెసుకూడ యితర పార్టీలతో కలిసి యుద్ధప్రయత్నమునకు తోడ్పడునని కాంగ్రెసువారంతవరకు చెప్పుచుండిరి. కాని ఆశ ఇప్పుడడియాసయైనది. ఇంగ్లండు ఇండియాకు స్వాతంత్ర్య మిచ్చితీరవలెనని మహాత్ముడు కోరుట కర్థ మేమి? ఇంగ్లండునగ్గనుండి స్వాతంత్ర్యము సంపాదించి హిట్లరుకు లొంగిపోవుటయా? ఇటువంటి అత్యాశమైన ప్రస్తావన ప్రాయమైన స్వాతంత్ర్యమునేనా కాంగ్రెసు వాంఛించుచున్నది!

మహాత్ముడు ప్రతివారం వ్రాయునున్నవారిలో హేతువాదమున కందున దేదియు ఇటీవల కనపించుటలేదు. ఇకర దేశములవారితో సాటి నిలిపించుకొనుటకును సాంతవిమానములు నౌకాదళము నిర్మించుకొనుటకును భారతీయు లువ్విళ్లూరుచుండగా, హిట్లరుకు పాదాక్రాంతులు కావలెనని సలహాయిచ్చుపార్టీ ప్రజలసానుభూతికి మాత్రమగును." (అ. ప్రె)

కాంగ్రెసుకు లిగుకు సామరస్యము కలిగించుట

ఫజులులు హకుగారి ప్రయత్నం

ఢిల్లీ, జూలయి 7:—

సర్ సికందరుహయతుఖానుగారు బిర్లాభవనానికు వెళ్లి అక్కడినుంచిమళ్లీ లాలాశంకరలాలుగారి యింటికివచ్చిన తరువాత యీవాళ మధ్యాహ్నం ఫజులులుహకుగారు సర్ సికందరుగారితో మాట్లాడారు.

"కాంగ్రెసుకున్ను ముస్లింలీగుకున్ను సమాధానమును కలిగించడానికి నేను శక్తివంచనలేకుండా పనిచేస్తున్నాను. ఈ రెండు పార్టీలవారున్ను కలిసి దేశానికి సేవచేయడానికి తగిన విధానమును సిద్ధపరుస్తున్నారు. ఈవిషయంలో నేను సర్వశక్తులను వినియోగిస్తాను" అని ఫజులులుహకుగారు చెప్పారు. (యు. ప్రె.)

Printed & Published by S. Sambha Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.